ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్ 9లో

సిఆర్‌పిఎఫ్ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో జరపాలి: స్టాలిన్

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 69, పేజీలు : 12 వెల : 6.50




2లో

ఆదివారం కర్ణాటకలోని బాండిపూర్, ముదుమలై టైగర్‌రిజర్వులోని ఎలిఫెంట్ క్యాంపును సందర్శించిన ప్రధాని మోదీ. తాజాగా ఆస్కార్ పురస్కారం పొందిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రంలో నటించిన బొమ్మన్, బెల్లి దంపతులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ కలుసుకున్న దృశ్యం

## టైగర్ రిజర్వులో ప్రధాని

ఎలిఫెంట్ క్యాంపులో ప్రధానిని కలిసిన 'విస్పరర్స్' విజేతలు

# సంక్షేమం, అభివృద్ధి కీలకం

**● కేలండర్ మేరకు పథకాల అమలు ● క్షేత్రస్థాయినుంచి పకడ్బందీగా నిర్వహణ ● వివిధ పథకాల కింద లక్షల కోట్లు పంపిణి: సిఎం జగన్**



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి తమ ప్రభుత్వానికి కీలకమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ముందుగానే సంక్షేమ క్యాలెండరు ప్రకటించిన నెలల్లోనే వేల్ఫేర్ స్కీములు అమలు చేస్తామన్నారు. గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు వీలు అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్ధాయి నుంచి అధికారులు మరింత మెరుగ్గాసహకరించాలని కోరారు..రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు.మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డిబిటి,నాన్ డిబిటి) రూ.2,96,148.09 కోట్లు అన్నారు. నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఈ నెలలో జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఇబిసి నేస్తం,మేనెలలో వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడుత), వైఎస్సాఆర్ కల్యాణమస్తు, షాదీతోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా, జూన్‌లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజనదారులకు లబ్ది అందజేస్తారు. జూలైలో జగనన్న విదేశీ విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్ఎంఇ ప్రోత్సహకాలు, జగనన్న తోడు (మొదటి ≫2

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

## అవకతవకలపై విచారణ జరపండి

## పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రంతో చర్చిస్తా

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణంలో పొరపాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు.గత రెండురోజులుగా సోము వీర్రాజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు.భారతీయ జనతాపార్టీ కీలక నేతలను కలుసుకుని రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపైన.జగన్ ప్రభుత్వ విధానాలపైన వివరిస్తున్నారు.నిన్న ఆయన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంట్లో ఆయనను కలుసుకున్నారు.పార్టీలో కొత్తగా చేరిన మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితో మంతనాలు జరిపారు. ఆదివారం ఆయన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్‌ను కలుసుకున్నారు.రాష్ట్రంలో సిఎం జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.రాష్ట్రం కేంద్రం పథకాలను తన పథకాలుగా స్టిక్కర్‌లు వేసి మరి ప్రచారం చేసుకుంటుందన్నారు.
అర్బన్ ప్రాంతాల్లో గృహానిర్మాణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు.ఇళ్ల నిర్మాణ చాలా నత్తనడకన సాగుతుందన్నారు.పట్టణ ప్రాంతాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 32లక్షల ఇళ్లు కేటాయిస్తే, కేవలం 32వేల ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారన్నారు. మిగిలిన ఇళ్లు ఎందుకు కట్టడం లేదు. సంబంధిత నిధులు ఏమైయ్యాయి అనే విషయంలో ఎపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణంలో తప్పులు జరుగుతున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణ పథకాన్ని పిఎం ఆవాస్ యోజన పథకంగా ప్రచారం చేయడం లేద న్నారు. కేంద్రం వెంటనే ఈ ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయితీలకు నేరుగా వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం మరో ఖాతాకు మళ్లీస్తుందన్నారు.దీంతో పంచాయతీలకు తగిన నిధులు లేక అభివృద్ధి పనులు ≫2

# రాజ్యాధికారం లక్ష్యంగా బిసిల ఉద్యమం

## బిసి ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని

**చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీలకు అతీతంగా బిసీలందరూ ఐక్యమై ఉద్యమించాలని జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని, జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగంలు పిలుపునిచ్చారు. చిత్తూరు అంబేద్కర్‌భవన్‌లో ఆదివారం బిసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సంచాల కులాల సంఘ అధ్యక్షుడు పూసల రవి అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటికీ కొన్ని కులాలు మాత్రమే తెలుగు రాష్ట్రాలను పాలిస్తున్నాయన్నారు. ఈ కులాలు మిగిలిన కులాలను రాజకీయంగా వాడుకొని వదలివేస్తున్నారన్నారు. 'బిసీ కులాలు రాజకీయ బానిసలు కాము... ఈ రాష్ట్రాన్ని పాలిస్తాం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ఈ నెల 11వ తేదీన విజయవాడలో ప్రారంభిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో అన్ని సీట్లకు పోటీ చేయడానికి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయన్నారు.
జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం మాట్లాడుతూ బిసీల హక్కులు, అధికారం సాధించడానికి బిసీలందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా బిసీలందరు ఐక్యమై రాజ్యాధికార సాధన దిశగా ఉద్యమించాలన్నారు. దేశ వ్యాప్తంగా బిసీ జనాభా లెక్కలను తీయాలని కేంద్ర ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిసీ జనాభా ప్రకారం శాసనసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఒకొక్క బిసీ కార్పొరేషన్‌కు 2000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ప్రాతినిధ్యం లేని ≫2


నగల చరిత్రలో, దేశంలోనే తొలిసారి
గృహ నక్షత్ర డైమండ్ జ్యుయెల్లర్స్ & జ్యోతిష్యం తరపున

రాశి రత్నాలు మరియు బంగారు తాపడం చేయబడిన అడ్జస్టబుల్ నవరత్న ఉంగరంపై కేవలం 3 రోజుల కోసం 90% మినహాయింపు ఆఫరు



పంచధాతువుల బంగారు తాపడపు ఉంగరంలో సహజ రత్నములైన పగడము ముత్యము పచ్చ పుష్యరాగము నీలము గోమేధికము మాణిక్యము వైఢూర్యము అమెరికన్ డైమండ్‌లు పొదగబడి ఉన్నవి

మహా బంపర్ డిస్కౌంట్ మీదట పంచధాతువుల బంగారపు తాపడం గల అడ్జస్టబుల్ నవరత్న ఉంగరపు ధర కేవలం 1490/-లుగా నిర్ణయించబడినది. గురుకుల ఆశ్రమ ధామం తరపున మీ పేరు మరియు ప్రదేశం ఆధారంగా నవరత్న ఉంగరపు సిద్ధి మరియు పూజలు పై ఎటువంటి రుసుము ఉండదు.

సమాజంలో ప్రతిష్ఠ | ధనంలో కొరత లేకపోవడం | ఇంటిలో సుఖం | వాస్తు దోష నివారణ
విదేశీ యానం | గృహ శాంతి | నిరంతర ప్రగతి | సఫలీకృత వృత్తి | ఉద్యోగంలో అభివృద్ధి | మానసిక శాంతి
వ్యాపారంలో వృద్ధి | వివాహ యోగం | సంతాన సుఖం | ధన సమృద్ధి | ఆరోగ్య రక్షణ | ఒత్తిడి నివారణ

ఉంగరాన్ని వేలికి ధరించిన మొదటి రోజు నుండే ప్రతీ సమస్యకు సమాధానం మరియు అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. మహిళలు పురుషులు చిన్న పెద్దలు ఎవరైనా ధరించవచ్చును అందరికీ లాభాలు చేకూరుతాయి. నవరత్న ఉంగర ధారణలో ఎవరేని విద్వాంసుణ్ణి లేదా పండితుడిని అడగాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఇందులో అన్ని నవగ్రహ నివారణలు కూడి ఉంటాయి. దీనిని ధరించడం అత్యంత శుభకరం మరియు లాభదాయకమని భావించబడుతోంది.

పంచధాతువులతో కూడిన బంగారు తాపడపు నవరత్న ఉంగరాన్ని విశ్వాసంతో ధరించడంతోనే అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. అయినప్పటికీ ఎవరేని వ్యక్తికి ప్రయోజనాలు తక్కువనిపించినట్లయితే జీవితకాలంలో ఎప్పుడైనా 70% సొమ్ము ఖచ్చితంగా వాపసు లభిస్తుంది.

నవరత్న ఉంగరాన్ని ఆర్డరు చేసేందుకు - దయచేసి వాట్సాప్‌నే ఉపయోగించగలరు.
లేదా SMS-Msg- ద్వారా చేయగలరు ఎందుకనగా మీ పేరు చిరునామా మరియు పిన్ కోడ్ మాకు సరిగ్గా చేరవలసి ఉంటుంది, మరియు మీ పేరిట "సిద్ధి మరియు పూజ" సరిగ్గా జరుపగలము మరియు ఉంగరం మీ చిరునామాపై సక్రమంగా చేరగలదు.

వాట్సాప్ చేయండి 9828310000, 9358033102 ఫోన్ 9166021237, 9672708648


హోం డెలివరీ ఉచితం
రాశి రత్నాల్లో దేశపు నెంబర్-1 సంస్థానం
గృహ నక్షత్ర డైమండ్ జ్యుయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)
11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్
ఆర్డరు చేయండి:- సమయం ఉ.8 నుండి సా.8 గం.ల వరకు
గమనిక:- మీ వద్దకు ఉంగరం చేరినపుడే మీరు 1490/-లు చెల్లించాల్సి ఉంటుంది.


# 14 నుంచి 'వలంటీర్లకు వందనం'

## గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లుకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం

## రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నగదు, పురస్కారం, ప్రశంసాపత్రం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్లనుసత్కరించి, నగదు పురస్కారాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి ఏటా మాదిరిగా వలంటీర్లుకు వందనం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతరంశాల్లో అవినీతి తావులేకుండా పారదర్శకంగా పనిచేసిన వాలంటీర్లుకు ప్రభుత్వం సత్కరిస్తుంది.వారికి రూ.10వేల నుంచి 30వేల వరకు నగదు పురస్కారంతో పాటుగా సేవామిత్ర,సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ఇస్తుంది.ఈ అవార్డు వాలంటీరు పనితీరును అనుసరించి కేటగిరి వారిగా అందజేస్తారు.ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులకు క్షేత్ర (సచివాలయ)స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ప్రభుత్వం అందిస్తోంది.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించనున్నది, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వాలంటీర్లు వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 2.33లక్షల మందిని ఎంపిక చేసింది. వీరిలో 875 మందికి సేవావజ్ర, రూ.30వేల చొప్పున నగదు పురస్కారం అందిస్తారు.వారికి మెడల్‌తో పాటు బ్యాడ్జి, శాలువా,ప్రశంసాపత్రం అందజేసారు.నియోజకవర్గానికి అయిదుగురు చొప్పున వీరిని ఎంపిక చేస్తారు. 4,220 మందిని సేవారత్నకు ఎంపిక చేసారు.వీరికి 20వేలు నగదు పురస్కారం అందజేస్తారు.దాంతో పాటుగా మెడల్, బ్యాడ్జి, శాలువా, ప్రశంసా పత్రాన్నిఅందజేస్తారు.ఈ అవార్డుకు మండలం/మున్సిపాలిటీ పరిధిలో 10 చొప్పున వాలంటీర్లను ఎంపిక చేస్తారు. మరో 2,28,624 మందికి సేవామిత్ర అవార్డులు ఇస్తారు.వీరికి ఒక్కొక్కరికి రూ.10వేలు నగదును అందజేస్తారు.ప్రశంసా పత్రాన్ని ఇస్తారు.వాస్తవానికి ఈ ఏడాది ఉగాదికే ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా ఈ నెలలో నిర్వహిస్తుంది.వలంటీర్లు వందనం కార్యక్రమం ఈ నెల14 నుంచి మే నెల14 వరకు సాగుతుంది.ఈ నెలరోజుల్లో ఎక్కడిక్కడ సచివాలయాల ఆధారంగా వలంటీర్లుకు ఎంఎల్ఎలు అవార్డులను అందజేస్తారు.



# పెరుగుతున్న కరోనా కేసులు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్‌బీబీ1.16 (అర్క్యురస్) కోవిడ్ కేసులు నమోదవుతున్నట్లు వైద్య, ఆరోగ్య సంస్థ జారీచేసిన జాబితాలో ఈ వేరియంట్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. వైద్య ఆరోగ్య శాఖ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఈ నెల 6వ తేది ఉదయం నుంచి 7వ తేది ఉదయం వరకు 44 కేసులను, 7వ తేది ఉదయం నుంచి 8వ తేది ఉదయం వరకు 14 కొత్తగా కరోనా కేసులను గుర్తించారు.ఈ లెక్కలను అనుసరించి అంతకు ముందు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 144 యాక్టివ్ కేసులున్నాయి.10మంది వరకు బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ≫2

# 'ముఖ గుర్తింపు'తో దళారులకు చెక్



## వసతి కల్పనలో పెరిగిన టిటిడి ఆదాయం

## మరింత పారదర్శకతతో ఆక్యుపెన్సీ శాతం రెట్టింపు

**పద్మనాభమ్ / తిరుమల**

"ఏడుకొండలవాడ వేంకటేశ్వర...వడ్డీకాసుల వాడా గోవిందా..గోవింద"అంటూ తిరుమలకు చేరుకొంటున్న సామాన్యభక్తులకు మరింతమందికి సులభంగా వసతి కల్పించేందుకు వీలుగా టిటిడి నూతనంగా ప్రవేశపెట్టిన "ముఖ గుర్తింపు సాంకేతికతతో (ఫేస్‌రికగ్నేషన్ సిస్టమ్)"టిటిడి ఆదాయం పెరిగింది.మార్చి 1వతేదీ నుండి ప్రయోగాత్మకంగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో అవకతవకలు, మధ్యవర్తులు, దళారులను కట్టడిచేసి సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉంచే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ చక్కగా ఉపయోగపడుతోంది.వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్,భాస్కర్ పర్యవేక్షణతో మెరుగైన ఫలితాలు అందుతున్నాయి. తిరుమలకొండకు చేరుకున్న భక్తులు గదులు పొందే సమయంలో వారి ఫోటోను పొందుపరచుకుని, తిరిగి గదిని ఖాళీ చేసే సమయంలో ఆ ఫోటోను ≫2




ఆదివారం ముంబయిలో యశ్‌రాజ్ భారతి సమ్మాన్ అవార్డులు ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

# టైగర్ రిజర్వ్‌లో ప్రధాని

**చెన్నై, ఏప్రిల్ 9:** కర్ణాటకలోని బండిపూర్ టైగర్ రిజర్వ్‌ఫారెస్టును సందర్శించిన ప్రధానిమోడీ అక్కడినుంచి తమిళనాడులోని తెప్పకాడు ఏనుగుల శిబిరాన్ని కూడా సందర్శించారు. ఆస్కార్ అవార్డు పొందిన డాక్యుమెంటరీ ది ఎలిఫెంట్ విస్పరర్స్ తారలు బొమ్మన్ బెల్లీ జంటను ప్రధాని నరేంద్రమోడీ కలిసారు. మదుమలై టైగర్ రిజర్వ్‌వద్ద గంభీరమైన ఏనుగులతోపాటు బొమ్మి, రఘుతోకలిసి ఫోటోలు దిగారు. అక్కడ ఏనుగులకు చెరుకు గడలను అందించారు. బొమ్మన్, బెల్లిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని మోడీ ట్వీట్‌చేసారు. వారితో దిగినఫోటోలను తన ట్విట్టర్ హ్యాండిల్‌లో షేర్‌చేసారు. తెప్పకాడు ఎలిఫెంట్ శిబిరంవద్ద ఏనుగులు తమ తొండాలను చాపి ప్రధానిమోడీతో కరచాలనంచేసాయి. అత్యంత హృద్యంగా వీరి జీవనశైలిని డాక్యుమెంటరీగా మలిచి ఆచిత్రానికి ఆస్కార్ అవార్డు రప్పిండచంతో ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతోపాటు వన్యప్రాణుల సంరక్షణశైలిని విశ్వవ్యాప్తంచేసారని ప్రధానిమోడీ మావటీలను అభినందించారు.



# సంక్షేమం, అభివృద్ధి కీలకం

≫ విడత), వైఎస్సార్‌సున్నావడ్డీ, వైఎస్సార్ షాదీతోఫా (రెండవ త్రైమాసికం) అందజేస్తారు. ఆగస్టులో జగనన్న విద్యాదీవెన(రెండో విడుత), వైఎస్సార్ కాపు నేస్తం,వైఎస్సార్ వాహనమిత్ర, సెప్టెంబరులో వైఎస్సార్ చేయూత.అక్టోబరులో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(రెండవ విడత),జగనన్న వసతిదీవెన(మొదటి విడత),నవంబరులో వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు,కల్యాణమస్తు-షాదీతోఫా (మూడవ త్రైమాసికం),జగనన్న విద్యాదీవెన అందజేస్తారు.డిసెంబరులో జగనన్న విదేశీ దీవెన (రెండవ విడత),జగనన్న చేదోడు,ఆయా సంక్షేమ పథకాల్లో మిగిలి పోయిన లబ్దిదారులకు ఆయా మొత్తాలు డిబిటి ద్వారా చెల్లింపు చేస్తారు.వచ్చే ఏడాది జనవరిలోవైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(మూడవ విడత),వైఎస్సార్ ఆసరా,జగనన్నతోడు(రెండో విడుత),లానేస్తం(రెండవ విడత),రూ.3000లకు పెంచిన పెన్షనులపంపిణీ ప్రారంభం కార్యక్రమాలుంటాయి.ఫిబ్రవరిలో జగనన్న విద్యాదీవెన (నాల్గవ విడత),కల్యాణమస్తు- షాదీతోఫా(నాలుగవ త్రైమాసికం),మార్చిలో జగనన్న వసతి దీవెన(రెండవ విడత),ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్స హకాలు అందజేస్తారు. నిర్దేశిత నెలల్లో ఆయా సంక్షేమ కార్యక్రమాల లబ్ది అర్హత కలిగిన వారికి అందుతుందని సిఎం జగన్ తెలిపారు. ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పనకు సంబంధించి తీసుకున్న చర్యలు వలన లక్షల సంఖ్యలో యువతకు ఉపాధి లభించిందన్నారు.ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా ప్రజల ముంగిటకు పరిపాలనను తీసుకుని వచ్చామ న్నారు.అన్ని వర్గాల వారి ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంద న్నారు.ఏ పథకం వలనైనా ప్రయోజనం లభించేదానే వారికి ఖచ్చితంగా దానిని అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిటింగ్ ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆవరిధిలోకివచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామసచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.గ్రామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పం.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హాస్టళ్ల విషయంలో అధికారయంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి ఆధిని తెలుసుకున్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్నిహాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. 60లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగుతున్నామన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు..ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు.

# గోదావరిని తోడేస్తున్నారు

## గిరిజన సొసైటీ పేరుతో దోపిడీ

## అడ్డుకుంటే బెదిరింపులే...

## ఆంధ్రా టూ తెలంగాణకు తరలింపు

**కుకునూరు - ప్రభాతవార్త:** గోదావరి తీరంలో ఇసుక తోడేళ్లరాజ్యం నడుస్తోంది. అందిన కాడికి సహజ సంపదను కొల్లగొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నాయి. కళ్ల ముందే దందా కనిపిస్తున్నప్పటికీ అధికారులు తమకేం పట్టిందిలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆయా శాఖల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ దీంతో ఇసుక అక్రమ రవాణా మూడు లారీలు... ఆరు అదనపు బకెట్లుగా విరాజిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు జిల్లా కుకునూరు మండలం ఇబ్రహీంపేట వద్ద నది గోదావరిలో బాటలు వేసి ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. దీనికి తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇసుక మాఫియా డాన్ కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఈయనకు సహాయకుడిగా ఓ పవిత్ర వృత్తిలో ఉన్న ఆంధ్రాకి చెందిన వ్యక్తి సహాయ, సహకారాలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఇసుక రీచ్‌లను జెపి సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. కాగా, ఏజెన్సీ ప్రాంతం అనుస్త పేరుతో సంస్థకు సంబంధించిన ఓ వ్యక్తిని అడ్డంగా పెట్టుకుని అక్రమ ఇసుక రవాణాకు ఆ మాఫియా కింగ్ శ్రీకారం చుట్టారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజన సొసైటీ పేరుతో ఇసుక దోపిడీచేస్తున్నారు. తమకు అనుమతులు ఉన్నాయని, స్థానికులు, అక్కడ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ, అనధికార ఇసుక ర్యాంపు స్థానికులకు ఉపయోగం లేకపోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు ర్యాంపును అడ్డుకున్న వారిని బెదిరింపులకు గురి చేస్తూ యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. తెలంగాణాలో ఇసుకకు డిమాండ్ ఉండటంతో లారీలతో అక్కడి నుంచి ఇసుక తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఇందులోనూ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక మాఫియా దాన్‌కు ఆంధ్రా టూ తెలంగాణా ఇసుకను తేలికగా తరలిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాలో సంబంధిత అధికారుల అండదండలు లేకుండానే ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపు నుంచి రాత్రనక, పగలనక తేడా లేకుండా ఇసుక తెలంగాణాకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖలు మాత్రం అక్కడి నుంచి ఇసుక తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేవని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించి అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాపై కుకునూరు తహసీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వార్త విలేఖరి వివరణ కోరగా వారు అందుబాటులో లేరు.

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

≫ నిలిచిపోతున్నాయన్నారు.దీంతో గ్రామీణాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఏపి ప్రభుత్వ విధానాలు ఏమీ బాగోలేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి సరిగ్గా లేవన్నారు. ఏపి ప్రభుత్వం ప్రజల ప్రయోజనం కన్నా ప్రచారానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ఢిల్లీ పర్యటనల విషయాలను సోము వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ అసమర్థ విధానాలను తమ పార్టీ నేతలు,కేంద్రమంత్రులకు వివరిస్తున్నామన్నారు.రాష్ట్రంలో కీలకంగా వున్న సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.సోమవారం తాను కేంద్ర జలశక్తిమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలుస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు, ఎత్తు, దయాఫ్రంవాల్ నిర్మాణానికి నిధులమంజూరు తదితరఅంశాలపై ఆయన దగ్గర ప్రస్తావిస్తామన్నారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి కావడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.షెకావత్ వద్ద తాము ప్రధానంగా జలజీవన్ మిషన్ పథకం గురించి ప్రస్తావిస్తామన్నారు.ఈ ప్రాజెక్టు కేంద్రం రూ.8000కోట్లు కేటాయించినట్లు సమాచారం తెలియవచ్చిందన్నారు.జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని ఏర్పాటు చేయాల్సివుందన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తున్న పరిస్థితులున్నట్లు లేవన్నారు.ఈ పథకానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం వాటాకింద అవసరమైన నిధులను హడ్కోనుంచి రుణంగా తీసుకుం దన్నారు.ఆ నిధులను వేరే వాటికి బదలాయించినట్లు సమాచారం ఉందన్నారు.ఈ సమాచారాన్ని కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలో ఉంది, రాష్ట్రంలో అనేక పథకాలు కేంద్రానివేన్నారు.ఈ పథకాల అమలుపై కేంద్రంతో సంప్రదింపులు జరపడం.వాస్తవాలు ప్రజల ముందు ఉంచడం తమ బాధ్యతన్నారు. తమ పార్టీ కుటుంబ పార్టీలకు వ్యతిరేకమన్నారు.ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోడీ నిన్న హైదారాబాద్‌లో స్పష్టంచేసారన్నారు,జనసేనతో తమ పార్టీపొత్తు కొనసాగుతుంద న్నారు. టిడిపితో తమకు పొత్తు ఉండదన్నారు.జనసేన పవన్ మాత్రం సిఎం జగన్ వ్యతిరేక ఓటు చెదరకూడదంటున్నారన్నారు.ఈ అంశాలన్ని కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు,కిరణ్‌కుమార్‌రెడ్డి తమ పార్టీలోకి రావడం సంతోషదాయమన్నారు.పార్టీ బలపడుతుందన్నారు. ఎపిలో తాము బలీయంగా ఉన్నామన్నారు.

# దేశంలో 24 గంటల్లో 5357 కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాలతోపాటు భారత్‌లోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 5357 కొత్తకేసులునమోదయ్యాయి. అలాగే 11మంది చనిపోయారు.గుజరాత్‌లో ముగ్గురు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇద్దరు, బీహార్, ఛత్తీస్‌ఘర్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పునచనిపోయారు. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతుండటంతో హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ,పుదుచ్చేరి కేరళ రాష్ట్రాల్లో మరిన్ని కఠిన చర్యలుచేపట్టాలని ఫేస్‌మాస్క్‌లు ధరించడం తప్పనిసరిచేయాలని కేంద్రంసూచించడంతో ఆరాష్ట్రాలు తక్షణమే కార్యాచరణను అమలుకు తెచ్చాయి. జిల్లా, పంచాయతీల్లో కూడా ఫేస్‌మాస్క్ ధరించేటట్లు చర్యలుచేపట్టాలని కోరింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 253741
2nd Prize Rs.7000/- 34561
3rd Prize Rs.3500/-
19350 20355 23978 39867 42336
42547 49494 52665 73194 82892
4th Prize Rs.200/-
1733 1849 3740 5150 5468 6401 7932
8247 8658 9405
5th Prize Rs.100/-
0614 1399 2340 2398 2699 3168 7398
7484 7885 8838
6th Prize Rs.50/-
0147 1643 3571 4901 6145 7563 9251
0309 2251 3716 4905 6168 7804 9295
0522 2459 3968 4999 6204 7810 9377
0550 2597 3994 5075 6411 7913 9437
0647 2683 4004 5148 6619 7917 9699
0735 2685 4083 5172 6745 7935 9826
0748 2737 4153 5371 6899 7992 9883
0800 2794 4423 5474 7030 8105 9909
0844 2984 4508 5622 7212 8207 9927
0939 3042 4564 5640 7236 8455 9929
1142 3055 4571 5671 7349 8825
1227 3114 4697 5893 7454 8856
1291 3197 4765 5980 7466 8908
1388 3367 4808 6074 7491 8933
1401 3483 4810 6135 7518 9229

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 123693
2nd Prize Rs.7000/- 90214
3rd Prize Rs.3500/-
01853 05038 06004 19531 28077
40014 45894 56221 79970 80383
4th Prize Rs.200/-
0300 2065 3294 4010 4041 4104 5170
5494 7641 9026
5th Prize Rs.100/-
1060 2564 4290 5309 5555 8426 8607
9265 9546 9586
6th Prize Rs.50/-
0066 1934 3323 4276 6060 7633 9383
0205 2029 3343 4319 6082 7658 9442
0473 2608 3413 4384 6201 7670 9447
0820 2676 3483 4453 6228 7893 9464
0877 2769 3544 4640 6306 7987 9562
0896 2782 3618 4675 6318 8225 9576
0919 2791 3627 4787 6492 8232 9617
1188 2854 3689 5132 6519 8390 9722
1199 2959 3724 5491 6549 8403 9808
1223 2972 3831 5552 6569 8678 9811
1288 3033 4035 5570 6817 9111
1347 3042 4072 5593 6910 9182
1436 3077 4105 5612 7059 9237
1504 3209 4204 5667 7228 9252
1770 3259 4221 5817 7538 9364

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 651734
2nd Prize Rs.7000/- 45746
3rd Prize Rs.3500/-
06158 10485 18172 29020 34747
60575 65143 71099 75101 95139
4th Prize Rs.200/-
0833 2015 2679 3303 4182 5504 6134
7178 8870 9919
5th Prize Rs.100/-
4837 5078 5304 5618 5800 6920 7336
7364 8109 8178
6th Prize Rs.50/-
0011 1891 3238 4539 5990 7666 9443
0164 1904 3366 4597 6024 7701 9448
0315 1925 3410 4693 6120 7887 9542
0344 2138 3438 4788 6392 8291 9584
0444 2399 3441 4992 6656 8292 9623
0510 2461 3554 5028 6766 8327 9633
0626 2517 3796 5046 7007 8331 9647
0837 2621 3798 5155 7013 8524 9916
0851 2705 3832 5172 7109 8685 9934
0874 2840 3975 5198 7246 8688 9969
0986 2894 4095 5210 7308 8702
1062 2910 4121 5265 7415 8710
1168 2993 4143 5547 7593 8997
1850 3170 4379 5553 7595 9232
1852 3208 4512 5578 7609 9334

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 352472
2nd Prize Rs.7000/- 29356
3rd Prize Rs.3500/-
05817 12435 16091 22442 31708
46502 56330 61421 82645 90463
4th Prize Rs.200/-
0030 0235 0769 1948 2353 4208 5283
5799 9339 9953
5th Prize Rs.100/-
0564 1082 2279 3005 3203 3626 3694
5692 7357 7767
6th Prize Rs.50/-
0055 1386 2960 4240 5870 7345 9381
0094 1520 3024 4243 5900 7362 9454
0183 1714 3277 4435 5914 7370 9456
0258 1748 3312 4619 6056 7713 9522
0274 1892 3345 4724 6165 7954 9549
0450 1900 3411 4953 6305 8068 9589
0460 2093 3419 5091 6447 8316 9662
0691 2164 3571 5140 6470 8515 9758
0713 2304 3630 5170 6702 8628 9825
0844 2407 3740 5247 7000 8707 9911
0917 2462 3773 5280 7053 8789
1258 2717 3833 5453 7067 8876
1285 2740 3954 5564 7146 9011
1292 2788 4105 5620 7263 9299
1383 2942 4116 5683 7332 9351

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 949645
2nd Prize Rs.7000/- 25529
3rd Prize Rs.3500/-
09702 20041 23889 48682 50743
61321 68805 88594 97720 98739
4th Prize Rs.200/-
1647 2116 2833 2971 5053 5364 6525
7084 7768 9764
5th Prize Rs.100/-
0151 0820 1417 2107 4583 5548 5654
5697 7757 8930
6th Prize Rs.50/-
0067 1431 2731 3753 5058 7280 9331
0068 1758 2734 3886 5079 7813 9436
0179 1868 2907 3898 5234 7980 9552
0188 1873 3084 3903 5579 7999 9591
0276 1920 3097 3969 5843 8356 9601
0477 1958 3150 4102 6131 8459 9621
0563 2119 3182 4331 6400 8665 9634
0699 2372 3191 4337 6462 8772 9789
0786 2461 3291 4358 6506 8825 9821
0954 2464 3452 4393 6618 8874 9891
1157 2497 3535 4570 6657 8925
1244 2501 3652 4625 6744 8974
1260 2517 3705 4668 6848 9127
1298 2565 3727 4789 7080 9223
1311 2585 3736 4913 7223 9239

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 313687
2nd Prize Rs.7000/- 96040
3rd Prize Rs.3500/-
13101 14654 22225 22260 22988
24861 45221 50100 66381 90701
4th Prize Rs.200/-
0008 0414 2442 4534 5071 6114 7146
9337 9414 9627
5th Prize Rs.100/-
0504 0601 0769 3292 5062 6971 8259
8561 9085 9519
6th Prize Rs.50/-
0026 1556 2632 3763 5594 7310 9227
0057 1565 2645 4069 5606 7510 9544
0192 1759 2775 4138 5750 7519 9630
0523 1794 2785 4470 5759 7614 9657
0664 1837 2885 4515 6219 7811 9788
0680 1941 2897 4593 6232 7832 9813
0785 2019 2947 4686 6409 7968 9949
0787 2049 2949 4772 6466 8056 9955
0855 2094 3067 4866 6693 8223 9962
0882 2115 3096 4964 6771 8282 9975
1076 2172 3191 4971 6813 8302
1127 2192 3233 5184 6866 8393
1323 2500 3443 5317 6997 8644
1399 2546 3602 5363 7087 8696
1493 2547 3613 5534 7252 8899

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 452715
2nd Prize Rs.7000/- 91135
3rd Prize Rs.3500/-
00306 05617 36658 43047 61872
64177 80638 89366 91891 92032
4th Prize Rs.200/-
0840 1478 3633 4390 4524 4812 4826
4860 6219 8969
5th Prize Rs.100/-
1019 1394 4908 5893 6015 6043 6964
7164 9421 9532
6th Prize Rs.50/-
0000 1653 3336 5046 6322 7664 8718
0080 1739 3600 5051 6413 7669 8793
0118 1772 3608 5365 6415 7670 8807
0273 2142 3714 5381 6419 7730 9222
0278 2154 3778 5530 6517 7738 9374
0298 2162 3893 5552 6744 7794 9498
0386 2496 4122 5737 6817 7835 9731
0433 2510 4126 5763 6867 8108 9735
0534 2548 4405 5911 6936 8128 9755
0590 2748 4496 5934 6985 8260 9973
1265 2912 4584 5944 7530 8319
1358 2981 4649 6000 7539 8357
1374 3014 4652 6041 7577 8512
1416 3226 4855 6165 7623 8698
1471 3326 4920 6234 7650 8716

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 249627
2nd Prize Rs.7000/- 93331
3rd Prize Rs.3500/-
23029 32057 35074 44406 44569
65581 71712 75272 75372 76674
4th Prize Rs.200/-
1077 2077 5625 7690 7915 9109 9595
9665 9740 9918
5th Prize Rs.100/-
0398 0571 0639 1366 2817 2927 5758
5838 7639 7698
6th Prize Rs.50/-
0040 1607 2713 4012 5764 7718 9244
0123 1704 2739 4054 5832 8142 9255
0357 1834 2882 4225 5887 8206 9445
0460 1879 2964 4292 5906 8251 9549
0752 2306 3137 4869 6001 8537 9688
0882 2378 3302 4895 6105 8612 9692
0967 2392 3335 4898 6198 8775 9762
1021 2430 3385 4962 6307 8812 9809
1111 2447 3398 5093 6385 8842 9862
1162 2490 3534 5241 6483 9079 9942
1199 2578 3535 5339 6530 9081
1207 2581 3583 5471 6614 9155
1308 2615 3775 5530 6827 9171
1443 2624 3903 5709 7122 9190
1565 2627 3961 5751 7705 9196

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 862497
2nd Prize Rs.7000/- 63945
3rd Prize Rs.3500/-
06162 08577 08993 18992 38905
48995 65639 71433 93252 97862
4th Prize Rs.200/-
0915 1720 2645 3988 6458 6972 7171
7496 8258 9363
5th Prize Rs.100/-
1613 2945 5102 5421 6222 7518 8501
8548 9103 9533
6th Prize Rs.50/-
0020 1295 2958 4650 5607 7721 9455
0090 1321 2967 4748 5631 7735 9479
0135 1398 2973 4752 5666 7938 9494
0150 1488 3180 4780 5751 8079 9507
0183 1696 3273 4802 6142 8254 9619
0276 1957 3286 4857 6384 8324 9687
0506 2118 3454 4879 6600 8662 9688
0550 2145 3813 4930 6716 8743 9746
0575 2202 3883 5142 6811 8749 9900
0812 2232 3956 5143 6824 8771 9957
1113 2300 4296 5148 6894 9033
1126 2343 4363 5240 6927 9035
1181 2447 4497 5276 7104 9054
1203 2515 4514 5424 7322 9090
1283 2916 4642 5478 7463 9414

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 538838
2nd Prize Rs.7000/- 57928
3rd Prize Rs.3500/-
00951 10189 19485 31550 47466
48272 55705 61462 84188 98271
4th Prize Rs.200/-
0142 1058 1631 1904 3277 4919 5518
6381 6563 7711
5th Prize Rs.100/-
3614 3957 4398 5615 5700 5781 6763
6965 7733 8138
6th Prize Rs.50/-
0012 1272 3256 5059 6874 7947 8918
0080 1350 3903 5211 6910 8026 8934
0383 1477 3968 5311 6987 8128 8941
0537 1480 4054 5563 7088 8213 9240
0540 1682 4143 5633 7242 8311 9309
0549 1733 4151 5940 7267 8397 9582
0584 1754 4207 6012 7366 8399 9589
0619 1843 4334 6097 7423 8458 9636
0624 2170 4522 6146 7543 8485 9719
0696 2661 4529 6336 7720 8610 9986
0866 2905 4536 6459 7724 8624
0924 3073 4579 6485 7768 8637
1065 3090 4712 6638 7863 8662
1110 3168 4934 6641 7918 8831
1135 3207 5023 6658 7922 8886

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 984953
2nd Prize Rs.7000/- 16386
3rd Prize Rs.3500/-
17558 27693 35806 42856 45782
56860 69527 70274 84679 95648
4th Prize Rs.200/-
0326 0423 0553 2344 3046 3428 5120
5210 5352 7669
5th Prize Rs.100/-
0244 0384 0819 3184 6411 6649 6686
7021 7692 8284
6th Prize Rs.50/-
0031 1531 2404 3803 5584 7182 8801
0056 1665 2464 3885 5682 7256 8884
0072 1675 2478 3951 5686 7302 9166
0218 1726 2500 4371 5706 7375 9228
0310 1736 2723 4420 5754 7769 9242
0548 1771 2776 4450 5881 7771 9268
0554 1774 3112 4477 6191 7802 9270
0564 1969 3269 4634 6265 7931 9459
0602 2018 3289 4808 6490 7935 9699
0684 2067 3394 4818 6500 8408 9778
0706 2241 3453 4922 6557 8564
0982 2315 3470 5065 6589 8725
1356 2318 3501 5306 6755 8754
1466 2347 3737 5364 6813 8779
1486 2377 3744 5367 7027 8782

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 795892
2nd Prize Rs.7000/- 49695
3rd Prize Rs.3500/-
15798 24675 39740 42791 55897
57503 65947 74057 89564 94582
4th Prize Rs.200/-
0238 1562 3622 4149 4256 5618 7000
7009 7437 9629
5th Prize Rs.100/-
0218 1034 1978 2107 3398 3481 4184
4913 8097 9053
6th Prize Rs.50/-
0082 1488 2879 4563 5710 7346 8984
0444 1614 2899 4627 5745 7394 9088
0452 1622 3169 4783 5983 7457 9189
0965 1808 3172 4961 6100 7740 9438
0971 1854 3294 5086 6188 7771 9532
1038 1883 3466 5204 6276 7839 9711
1087 2228 3574 5252 6346 7979 9716
1097 2467 3652 5304 6432 8121 9812
1106 2542 3730 5344 6509 8215 9818
1221 2616 3733 5359 6729 8370 9978
1252 2662 3814 5429 6743 8450
1309 2765 3986 5607 6823 8473
1314 2838 3999 5653 6925 8533
1391 2841 4016 5673 7085 8657
1434 2867 4103 5674 7126 8759



జాతీయ బిసి ఐక్య సంఘర్షణ సమితి రౌండ్ టేబుల్ సమావేశం

# బిసిల ఉద్యమం

≫ బిసీ కులాలకు శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో బిసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర, జిల్లా కమిటీలను నామినేటెట్ చేసే అధికారం జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగంకు అప్పగిస్తూ తీర్మానం చేశారు. అలాగే జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ఉపాధ్యక్షులుగా జిడినెల్లూరుకు చెందిన ప్రసాద్, సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసల రవిని నియమించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# కరోనా కేసులు

≫ ఇన్‌పేషంట్లుగా చేరిన వారిలో జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు ప్రధానంగా కన్పిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. జ్వరం రెండు రోజుల్లో తగ్గిపోయాక దగ్గు,జలుబు వస్తుంది.చిన్న వయస్సు వారిలో కళ్లల్లో ఎరుపుదనం కన్పిపిస్తోంది.దీనికి కారణాలపై నిర్ధారణకు రావడానికి సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

**10-4-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
చవితి ఉ.08-02; అనూరాధ మ.01-13
వర్జ్యం సా.06-36 ల 08-08
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# దళారులకు చెక్

≫ సరిచూసుకుని కాషన్‌డిపాజిట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విధానం వల్ల గదులు త్వరగా ఖాళీ అవుతుండటమేగాక గతంలో కంటే మరింతమంది భక్తులకు మరిన్ని గదులు కేటాయించే అవకాశం కలుగుతోందని టిటిడి వెల్లడించింది. గత శుక్రవారం జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలో వసతి కల్పన విభాగంలో ముఖగుర్తింపుసాంకేతికత వినియోగంతో భక్తులకు అందుతున్న సంతృప్తికర సేవలు గురించి గణాంకాలతో వివరించారు. తిరుమలలో దాదాపు 7,400 గదులు ఉన్నాయి. నాలుగు యాత్రికుల వసతి సముదాయాలు ఉన్నాయి. వీటన్నిటిలో 40వేలమందికి వసతి కల్పించే వీలుంది. దాదాపు 85శాతం గదులు సామాన్యభక్తులకే కేటాయిస్తున్నారు. ఇంకా 2వేల గదులు ఆన్‌లైన్‌లో రోజువారీగా కేటాయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో గదులు బుకింగ్‌చేసుకున్న వాళ్లు స్వయంగా వచ్చి ఏఆర్‌పి కౌంటర్‌లో స్కానింగ్ చేసుకోవాలి. వారికి గది కేటాయించినట్లుగా మెసేజ్ వచ్చిన తరువాత సంబంధిత సబ్‌ఆఫీస్‌కు వెళ్లి గదులు పొందుతారు. నిర్ణీత రెండుగంటలలోపు భక్తులు గదులు తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుంది. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వరు. గతనెలరోజులుగా అమలులోకి తీసుకువచ్చిన ముఖగుర్తింపుసాంకేతికతతో గదులను కేటాయించడం పెరిగిందని, భక్తుల ఆక్యుపెన్సీ ఆశాజనకంగా ఉందని టిటిడి వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో లక్షమందివరకు భక్తులు వెంకన్న దర్శనానికి రోజూ తిరుమలకు వస్తున్నారు. కొండపైకి వచ్చిన భక్తులకందరికీ వసతి ఏర్పాటుచేయడం గతంలోనూ, ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమే.ఉన్నంతలో వారికి కేటాయించిన గదులను భక్తులు దర్శనం తరువాత ఖాళీచేసి వెనక్కి వచ్చిన భక్తులకు అవకాశం కల్పించేందుకు ఇప్పుడు నూతన విధానం ఉపయోగపడుతోంది. 4,411కోట్లరూపాయలపైగానే ఉన్న టిటిడి వార్షిక బడ్జెట్‌లో గదుల అద్దె ద్వారా కూడా ఆదాయం ఎక్కువగానే చేకూరుతుంది.

**పారదర్శకతతో ఆక్యుపెన్సీశాతం రెట్టింపు:**

గదుల కేటాయింపులా దళారీవ్యవస్థకు చెక్‌పెడుతూ, అక్రమాలకు తావులేకుండా....గదులు రొటేషన్ కాకుండా చూసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొరఢా ఝుళిపించారు. తనదైన శైలిలో వసతి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. అమలులోకి తీసుకువచ్చిన నూతన విధానంతో మరింతమంది భక్తులు గదులు పొందే అవకాశం కలుగుతోంది. గత నెలరోజుల్లో టిటిడి వసతి కల్పన విభాగం కరెంట్ బుకింగ్ విధానంలో కేటాయించిన గదులు 82,460వరకు ఉన్నాయి. 2022 మార్చినెలకు సంబంధించి 57,494గదులు పొందారు. ఫేస్‌రికగ్నషన్ విధానంతో 24,966గదులు అదనంగా భక్తులకు కేటాయించారు. గదుల కోసం 2022 మార్చినెలలో రోజుకు 2,906మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2023మార్చినెలలో 3,570మంది కరెంట్ బుకింగ్‌లో రోజుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ శాతం 664మంది అదనంగా పెరిగింది. ఇక నెలవారీగా మార్చి 2022లో 84,274మంది రిజిస్ట్రేషన్‌లుచేసుకున్నారు. 2023 మార్చినెలకు సంబంధించి 01,03,533మంది ఉన్నారు. ఈ సంఖ్య కూడా 19,159మందిఎక్కువే. 2023 మార్చిలో రిజిస్ట్రేషన్ చేసుకుని గదులు పొందిన వారి సంఖ్య 82,460మంది భక్తులుగా నమోదైంది. ఈ సంఖ్య గత ఏడాది కంటే 24,966మంది ఎక్కువే.

నెలరోజుల్లో రోజువారీగా సరాసరి 94శాతం వరకు గదులు పొందడం, ఖాళీచేయడం జరిగింది. ఈ ఏడాది మార్చినెలలో 1,55,308వరకు గదులు కేటాయింపు జరిగింది. వసతి కల్పన విభాగంకు సంబంధించి ఆదాయపరంగా మార్చి 2022లో 19,79లక్షలు రూపాయలు అద్దె గదుల ద్వారా ఆదాయం రాగా, 2023 మార్చినెలలో 22,55,750రూపాయలు ఆదాయం చేకూరింది. పారదర్శకతతో 2,76,750రూపాయలు అదనపు ఆదాయం టిటిడికి చేకూరింది. గదులు పొందిన భక్తులు ఖాళీచేసిన తరువాత కాషన్‌డిపాజిట్ నగదు తిరిగి చెల్లించిన మొత్తం 2022 మార్చిలో 3,42,750రూపాయలుగా నమోదవగా, 2023 మార్చినెలలో 12,16,750 రూపాయలు కాషన్ డిపాజిట్ నగదు తిరిగి భక్తులకు ఖాతాలో చెల్లించారు. గత ఏడాది మార్చికి ఈ ఏడాది మార్చినెలకు అదనంగా 8,74,100రూపాయలు కాషన్ డిపాజిట్‌లు చెల్లించారు. ఈ విధానం పూర్తిస్థాయిలో అమలుచేయడం వల్ల సత్ఫలితాలు లభిస్తూ, సామాన్యభక్తులకు మరింతమంది గదులు పొందే అవకాశం కలుగుతుందనేది టిటిడి అభిప్రాయం.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ఆర్థికంగా ఆశాజనకం. వ్యాపారులకు యథాతథం.

**వృషభం:** వాహన యోగం. మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ఉద్యోగులకు ప్రతికూలతలు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలకు హాజరు.

**సింహం:** అసంతృప్తిగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఉద్యోగం లభిస్తుంది. ఎదురు చూస్తున్న శుభ వర్తమానం తెలుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**ధనుస్సు:** ఆరోగ్యం బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మకరం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గడప గడపకు వస్తున్నాం, దీవించండి

## తొండ్రంగి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బొత్స



ఆదివారం గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంతి బొత్స

**విజయనగరం, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :** బాలల భవిష్యత్తు బాగుంటేనే దేశం బాగుంటుందని, విద్యే తరగని ఆస్తి అని భావించిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా రంగానికి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక ద్వారా బాలలకు కార్పొరేట్ విద్య నందించడమే కాకుండా, రక్తహీనత లేకుండా చూడాలని మధ్యాహ్న భోజనంలో రాగి జావను కూడా మెనూగా చేర్చారన్నారు. ఏ పథకానికి లంచాలు లేవు, దళారీలు లేవు, పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇలాంటి ప్రబుత్వం మళ్ళీ వస్తే రాష్ట్రం బాగుంటాదని, మన ఊరుతో పాటు ప్రతి కుటుంబం బాగుంటుందన్నారు. గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ఆదివారం మంత్రి బొత్స ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం వారి తల్లి తండ్రుల కన్నా ముఖ్యమంత్రి ఎక్కువగా ఆలోచిస్తున్నారని తెలిపారు. మన బడి నాడు-నేడు క్రింద 14 లక్షలతో తొండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.

గ్రామంలో ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో గ్రామానికి 7కోట్ల 80 లక్షల రూపాయలను పలు సంక్షేమ పేదల కోసం ఖర్చు చేశామని తెలిపారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడైనా లబ్ధి జరిగిందా అని ప్రశ్నించారు. గ్రామంలో 409 పింఛన్లను అందిస్తున్నామని, అర్హత ఉండి అందని వారుంటే వారికీ ఇస్తామన్నారు. ఇంటింటికీ కుళాయిని అందించడం జరిగిందని, ఇంకనూ మిగిలిపోయిన పనులను చేసి చూపిస్తామన్నారు. గడప గడపకు వస్తున్నామని, ఎవరికి ఏమేమి పథకాలు అందించామో తెలియజేస్తామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తెలియజేయాలన్నారు. ప్రతి కుటుంబం తలెత్తుకొని గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం చూస్తుందని, గ్రామస్థలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, దీవెనలు అందించి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, అన్ని వేళలా అందరికి అందుబాటులో ఉంటున్నామన్నారు. గడప గడపకు వస్తున్నామని, అందరితో మాట్లాడుతామని, దీవించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం అన్నారు. విత్తు నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. నాలుగేళ్లలో 13 కోట్ల నిధులతో పంచాయతి అభివృద్ధి జరిగిందన్నారు. ఇకపై ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ. కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఉండి సచివాలయం ద్వారానే సేవలన్నింటిని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.గణపతి రావు, ఆర్‌డిఓ అపారావు, తహశీల్దార్ తాడ్డి గోవింద్, ఎంపిడిఓ భాస్కర రావు, జిల్లా పరిషత్ సిఈఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఆదివారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి

# అందరిపై దేవదేవుని ఆశీస్సులుండాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శి హోదాలో ఆదివారం ఉదయం డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కి అనంతరం ఆనందనిలయంలోని శ్రీవారి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు,డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిసెంబరునాటికి పద్మావతి ఆస్పత్రి సేవలు

## హృదయాలయంలో 1300 గుండె శస్త్రచికిత్సలు అభినందనీయం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోనే తొలిసారిగా ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి సేవలను ఏడాది ఆఖరుకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టిటిడి ఇఒగా పనిచేసిన సమయంలో ప్రారంభించిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఇప్పటి వరకు 1,300వరకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించి,ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడిన వైద్యులను అభినందించారు. ఇంకా రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో దాతల సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి పనులను ఈ ఏడాది డిసెంబర్ ఆఖరుకు పూర్తిచేసి 2024లో ఆస్పత్రి సేవలను అందుబాటులోకి తేవాలన్నారు. రెండురోజుల తిరుమల,తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతిలోని చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను, ఎస్వీ గోశాల ప్రాంగణంలో దేవునికి వినియోగించిన పూలతో తయారుచేసే అగరబత్తీల రెండవ ప్రాజెక్టు పనితీరును, గోవులకు మిక్స్‌డ్ ఫీడ్ ప్లాంట్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, జెసి బాలాజీ, రైతుసాధికారసంస్థ సిఇఒ విజయకుమార్, టిటిడి సిఇ నాగేశ్వరరావు, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, పద్మావతి హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి,బర్డ్ ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డిలతో కలసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఎంతో సదుద్దేశ్యంతో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని డిసెంబర్‌నాటికి అందుబాటులోకి తేవాలన్నారు. ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణం వల్ల గోశాలలోని గోమాతలు,ఇతర పశువులకు బలవర్ధకమైన సమగ్ర దాణా అందించేఅవకాశం కలిగిందన్నారు. తద్వారా పాల ఉత్పత్తి పెరగడంతోబాటు పాలలో ప్రొటీన్ శాతం గణనీయంగా వృద్ధిచెందుతుందని ఆయన చెప్పారు. టిటిడి ఆలయాల్లో ఉపయోగించే పుష్పాలతో తయారుచేస్తున్న అగరబత్తీలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, రెండవ ప్లాంట్ నిర్మాణం చేయడం, ఉత్పత్తి పెంచడం అభినందనీయమన్నారు. తిరుపతిలోస్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు, సేవలు మెరుగుపరచడంపై సూచనలు చేశారు. టిటిడి విద్యాసంస్థల్లో అన్ని కళాశాల హాస్టళ్లకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# టిడిపి నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్టు దుర్మార్గం

## వైఎస్సార్సీ ఎమ్మెల్యేల అక్రమాలు వెలికితీస్తే అక్రమ అరెస్టు చేస్తారా: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** టిడిపి నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్టు దుర్మార్గమని ఏపి టిడిపి అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వైఎస్సార్సీ ఎమ్మెల్యేల అక్రమాలు వెలికితీస్తే అక్రమ అరెస్టు చేస్తారా జగన్‌రెడ్డి? పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఇసుకాసురరావుగామారి నదిలోని ఇసుకంతా బొక్కేస్తున్నారని ఆరోపించారు. అమరావతి మండలం, ముత్తాయపాలెం సమీపంలో నదిలోకి రోడ్డువేసి అక్రమంగా రోజూ వందలాది లారీల ఇసుకను అమ్ము కుంటున్నారన్నారు. జగన్‌రెడ్డి అండతో ఎన్జీటీ ఆదేశాలు సైతం ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేసి కోట్లుకొల్లగొడుతున్నారని విమర్శించారు. ఇసుక దొంగల్ని వదిలి ఇసుక మాఫియాను ప్రశ్నించిన టిడిపి నేతల్ని అరెస్టు చేయడం ఏంటి? పోలీసులను నిలదీశారు.పోలీసులే ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ నేతలు రాష్ట్రాన్ని దోచుకుంటుంటే మేం చేతులు కట్టుకుకూర్చోవాలా? శ్రీధర్‌ను వెంటనే పోలీసులు విడుదల చేయాలని,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎమ్మెల్యే శంకర్రావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**కొవ్వూరు, ఏప్రియల్ 9, ప్రభాతవార్త:** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో ఈ నెల 14వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పర్యటన ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితలు పరిశీలించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సీఎం కార్యక్రమానికి అనువుగా ఉన్న హెలీప్యాడ్ స్థలాన్ని బుద్దుడు జంక్షన్ సభావేదికను సత్యవతి నగర్ హోం మంత్రి క్యాంపు కార్యాలయం దగ్గరలో ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేరోజు వలంటీర్ వందనం కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా జాయింట్‌కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎం.పీ మార్గాని భరత్‌రామ్, ఏలూరు రేంజ్ డీఐజీ పాల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**శ్రీశైలంప్రాజేక్టు,ఏప్రిల్ 9,ప్రబాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను ఆదివారం నాడు ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సతి సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. వారికి రాజ గోపురం వద్ద ఇఒ ఎస్.లవన్న, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భ గణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవా లయాలను దర్శించుకుని పూజలు నిర్వహించు కున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేద పండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అంద జేసారు. తదుపరి ఇఒ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డు అందుకున్న సరయు లక్ష్మి

**యానం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానం అమెరికాలో చదువుతున్న బత్తిన సరయు లక్ష్మికి గోల్డ్ వాటర్ సర్వీస్ అవార్డును అందుకుంది. యానం కనకాలపేటకు చెందిన బత్తిన సరయు లక్ష్మికి 15 సంవత్సరాల వయసులో గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితుల్లో మెడికల్‌గా ప్రజలకు రాత్రనకా.. పగలనకా వాలంటీర్ సర్వీస్ అందించింది. ఈమె చేసిన సేవలు వైట్ హౌస్ దృష్టికి వెళడంతో అమెరికా ప్రెసిడెంట్ జోబైడన్ సంతకంతో గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేశారు.

# వందే భారత్ రైల్లో సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రెండు రోజుల తిరుమల,తిరుపతి పర్యటన ముగించుకుని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి వందేభారత్ రైల్లో బయలుదేరారు. తిరుపతి నుంచి గుంటూరు వరకు ఆయన ఈ రైల్లో ప్రయాణించారు. తిరుగుప్రయాణమైన డాక్టర్ జవహర్ రెడ్డికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక మేయర్ హరిత, రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ వీడ్కోలు పలికారు. ప్రధానమంత్రి మోడీ నిన్న ఈ వందే భారత్ రైలును ప్రారంభించిన విషయం విదితమే. ఆదివారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్న వందేభారత్ రైల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి బయలుదేరారు. ఆయనకు ఉదయం 11 గంటలకు విమాన టిక్కెట్టు ఉన్నా రద్దుచేసుకుని వందేభారత్‌లో వెళ్లారు.



# పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో బంగారుచీర బహూకరణ

**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ, తెలంగాణారాష్ట్రం సిరిసిల్లకు చెందిన నల్లవిజయ్ బంగారుచీరలను బహూకరించారు. తిరుమల వెంకన్నకు 45వేల రూపాయలు విలువ చేసే బంగారు చీరను అగ్గిపెట్టెలో పట్టేలా ఆయన తయారుచేయించారు. అలాగే పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టేలా 5గ్రాముల బంగారంతో జరీ చీర తయారుచేయించారు. ఈ రెండుచీరలను ఆదివారం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి చేతుల మీదుగా వీటిని అందించారు.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

## కావలి రైల్వే స్టేషన్‌లో 20 నిమిషాలు నిల్చిన రైలు

**కావలి(నెల్లూరు), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** చెన్నై నుంచి నిజాముద్దీన్ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు రావడంతో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్‌లో ఆదివారం 20 నిమిషాల పాటు ఆకస్మికంగా రైలును నిలిపివేశారు. ఉన్నపళంగా పొగలు చోటుచేసుకోవడంతో ప్రయాణికులు భయకంపితులయ్యారు. చెన్నైలో బయలుదేరిన ఈ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడలోనే దీనికి స్టాపింగ్. అలాంటి ఎక్స్‌ప్రెస్ రైలు ఏసి కోచ్‌లో వీల్స్‌బ్రేక్ బైండింగ్‌లో పొగలు వెలువడ్డాయి.

దీంతో రైలును ఆఘమేఘాలపై నిలిపివేశారు. రైల్వే అధికారులు అప్రమత్తమై కావలి రైల్వే స్టేషన్‌కు పరుగులు తీశారు. పెద్ద ప్రమాదం ఏమి లేదని కొద్దిపాటి సాంకేతిక లోపమేనని గుర్తించారు. వీల్స్ బ్రేక్ బైండింగ్ వద్ద లోపాలు సవరించి యధావిధిగా రైలును కొనసాగించారు. ప్రయాణికులందరూ రైలులోనే వున్నారని ఎటువంటి భయం లేదని చెప్పడం జరిగిందని కావలి రైల్వే ఎస్ఐ అరుణ కుమారి తెలిపారు.

# ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

**వేంపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వేంపల్లె మండలంలోని అలవలపాడు గ్రామ సమీపంలో ఉన్న జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకు వెళ్లిన ముగ్గురు ప్రమాద వశాత్తు మృతిచెందారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. అలవలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తుమ్మలూరు సాయి సుశాంత్ (11), తుమ్మలూరు సాయితేజశ్రీ(12), వేముల మండలం వేల్పుల గ్రామానికి చెందిన జానయ్య(23), శశికుమార్‌లు ఆదివారం మధ్యాహ్నం సరదాగా జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లారు. అయితే ఈతలాడే క్రమంలో చిన్నపిల్లలు ఇద్దరూ లోతుగా ఉన్న కాలువలో మునిగిపోయారు. వీరిద్దరినీ కాపాడేందుకు జానయ్య, శశికుమార్‌లు ఇద్దరూ కాలువలో వెతకసాగారు. ఈ నేపథ్యంలో జానయ్య కూడా లోతులో ఉన్న నీళ్లలోకి వెళ్లాడు. శశికుమార్ మాత్రం కొద్దిసేపు వెతికి భయపడి కాలువపైకి వచ్చి కేకలువేశాడు. చుట్టుపక్కల స్థానికులు గమనించి ఇక్కడికి ఏరుకుని ముగ్గురినీ కాలువ నుండి బయటకు తీశారు. అప్పటికే సాయిసుశాంత్, సాయితేజశ్రీ, జానయ్య ముగ్గురూ ఊపిరాడక మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సాయిసుశాంత్, సాయి తేజశ్రీల తల్లిదండ్రులు రూతు, సురేష్‌లు చక్రాయపేట మండలం చిలేకాంపల్లెలో నివాసం ఉండేవారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తల్లిరూతు మృతిచెందింది. తండ్రి సురేష్ బ్రతుకుదెరువు కోసం యర్రగుంట్లలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో చిన్నపిల్లలిద్దరూ అలవల పాడు గ్రామంలో ఉన్న అమ్మమ్మ, శశికళ దగ్గర ఉన్నారు. అలాగే జానయ్య పులివెందులలో బైకు మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆరు నెలల క్రితం వీరపునాయునిపల్లె మండలం పాలగిరిగ్రామానికి చెందిన శృతితో వివాహమైంది. ఈస్టర్ పండుగ సందర్భంగా అలవలపాడు గ్రామంలోని శశికళ ఇంటికి దంపతులిద్దరూ వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈతకోసమని జానయ్య, శశికుమార్‌లు పిల్లలను వెంటపెట్టుకుని జీఎన్ఎస్ఎస్ కాలువ వద్దకు వెళ్లారు. చిన్నపిల్లలిద్దరూ మృతిచెందడంతో ఆసుపత్రి వద్ద బంధువులు రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది.

**మృతదేహాలను పరిశీలించిన తులసిరెడ్డి**

జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లి మృతిచెందిన సాయితేజస్వి, సాయి సుశాంత్, జానయ్యల మృతదేహాలను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఎపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క రికి నామినేటెడ్ పదవి తలుపు తడుతుంది

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ పార్టీ కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవి తలుపు తడుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో కొత్తగా నామినేటెడ్ పదవి తీసుకున్న వారి అభినందన సభను భారీఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిజాయితీతో పని చేసే ప్రతి ఒక్కరికి జగనన్న ఆశీర్వచనం ఉంటుందని వారి ఇంటి తలుపు తట్టి పదవి వస్తుందని వివించారు.ఇందుకు నేడు పదవి తీసుకున్న ఇద్దరు సామాన్యులే నిదర్శనం అన్నారు. సేవాదళ్ అధ్యక్షుడుగా కాపిరెడ్డి డిల్లిబాబు రెడ్డి, ఎస్‌టి విభాగం అధ్యక్షుడుగా నియమితులైన దాస సుబ్రమణ్యంలే నిదర్శనం అన్నారు.

జగనన్న నిస్వార్థంగా నిరుపేదలకు సేవలందించుటకు కంకణబద్దులై ఉన్నారు.ఆయన లక్ష్య సాధనకు మనమందరి సుశిక్షితులైన సైనికుల్లా పని చేయాలని వివరించారు.పార్టీ అధికారంలో ఉంటే మనమందరం అన్ని అనుభవించ వచ్చునన్నారు. 30 సంవత్సరాల పాటు తన తండ్రినియోజక వర్గాన్ని అభివృద్ధి చేసారని ఓ నాయకుడు సొంత డబ్బా కొట్టుకుంటున్నారని అయితే అనిత కాలం లోనే జగనన్న సహాయంలో శ్రీకాళహస్తిలో ప్రజలకు కళ్లకు కనబడే అభివృద్ధి జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు సెల్ఫ్ ఛాలెంజ్‌లు అని చెబుతూ ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పి ప్రజల్ని తప్పు దారి పట్టించుటకు ప్రయత్నిస్తున్నారని అందుకు సోషల్ మీడియాను వేదిక చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వీడియోలు పెడుతున్న నాయకులు పెట్టాల్సింది జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30 సంవత్సరాల్లో తెలుగుదేశం నాయకుడు చేయలేనిది స్వర్ణముఖి ఆధునీకరణ, ఎత్తిపోతల పథకాలు, నూతనరింగ్‌రోడ్డు, హిందూ శ్మశానం, కొండచుట్టూ సిమెంటు రోడ్డు విమర్శకులు ఇవ్వని అబద్ధమని చెబుతారా? అనిఅన్నారు. తాను గాని మీ భాగోతాల్ని సెల్ఫి వీడియో పెట్టానంటే స్థానిక నాయకుడుకాదు చంద్రబాబు నాయుడు కూడా తట్టుకోలేడని ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి శివమెత్తారు. నియోజకవర్గానికి ఏమి చేయలేని వారు ఐదుసార్లు గెలిస్తే అనునిత్యం ప్రజల కోసం పాటు పడుతూ, ప్రజల్లో ఉంటూ, ప్రజల కష్ట సుఖాలు మావిగా వ్యవహరిస్తున్న 'ఎన్ని సార్లు గెలుస్తానో' నీ ఊహకే వదలి పెడుతున్నానని దేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డిపై పరోక్ష వ్యాఖ్యలు చేసారు.ఈ కార్యక్ర మాల్లో ముఖ్య అతిధిగా తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి జడ్‌పి టిసి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మజ్ఞాన సాధనే లక్ష్యంగా గురుసేవలుసాగాలి!

## గురువులు గౌరవించబడ్డ సమాజం సుభిక్షం: సంపూర్ణానందగిరి



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఏ సమాజం అయితే గురువుల్ని గౌరవిస్తుందో గుర్తిస్తుందో ఆ సమాజం ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని స్వామి సంపూర్ణానందగిరి అన్నారు. ఆదివారం ఆయన తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతిని కలసిన మీడియాతో మాట్లాడుతూ ఒక నాడు గురుకుల స్థానం అగ్రస్థానం అన్నారు. కానీ నేడు ఎంత దయనీయ స్థితిలో ఉందో మనందరం చూస్తున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ఆ నాటి ఆశ్రమ చదువులు జీవన సన్మార్గంలో నడుపుటకు ఉపయోగపడేదన్నారు. నేడు జీవించటానికి విద్య అనే విధంగా మారిందన్నారు.విద్యారంగం వ్యాపారంగా మారటం దురదృష్టకరమన్నారు.సకల వేదాల సారాంశాన్ని ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి గీతా మకరందం పేరిట మనకు అందించారన్నారు.అలాంటి మహోన్నతాశాయాలతో ఏర్పడ్డ ఆశ్రమ పీఠాధిపతి కావటం తనపై ఆధ్మాత్మిక బాధ్యతను పెంచిందన్నారు. స్వామి రచనలను సామాన్యజనంలోకి తీసుకువెళ్లటానికి తన శక్తిమేరకు పని చేస్తామన్నారు. సామాన్యుల్లో కూడా ఆధ్మాత్మిక చింతన పట్ల చింత కల్గించే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ప్రచారాలు నిర్వహిస్తామని సంపూర్ణానందగిరి స్వామి వివరించారు. ఆశ్రమాల్లో నిత్య పూజలు ఆధ్మాత్మిక సభలు లోక కళ్యాణం కోసమే అని వివరించారు. జీవులనుసన్మార్గంలో నడపాల్సిన బాధ్యత ఆశ్రమాలపై ఉందని ఆయనవివరించారు. నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నోసమస్యలను ఆధ్యాత్మిక చింతనతోనే తొలగించవచ్చునన్నారు. అందుకే విపత్కర పరిస్థితిని తొలగించుటకు పూజలు జరగాలని పిలుపు నిచ్చారు.

ప్ర.: మీరు ఎలాంటి ప్రణాళికల్ని తీసుకోబోతున్నారు.

జ.: ఈఆశ్రమ వ్యవస్థాపకులు, తాజా మాజీ ఆశ్రమ పీఠాధిపతి సామాన్యులను చైతన్య పరచటానికి వారిలో ధార్మికత పట్ల నమ్మకం పెంపొందించుటకు ఎన్నో సభలు నిర్వహించారు. ముఖ్యంగా నేడు మన సమాజంలో విదేశీ సంప్ర దాయాల మోజులో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి మన సంప్రదాయం ఏమిటి? మన సంస్కృతి ఎటువంటిది అనే అంశాన్ని విడమర్చల్సాన అవ సరం ఏంతైనా ఉందన్నారు. అందుకే తాము గ్రామాల్లో వాడల్లో కార్యక్రమాల్ని నిర్వహించుటకు గతంలో పెద్దలు అనుసరించిన విధానాల్ని ఆచరిస్తా మన్నారు.

ప్ర.: నేటి సమాజంలో ఆశ్రమాలపై ప్రజల అభిప్రాయమేమిటి?

జ.: ఆశ్రమాలపై వారి అభిప్రాయాలేలా ఉన్నా వారిని సన్మార్గంలో నడపాలన్నదే తన లక్ష్యం అన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి సమాజాన్ని విజ్ఞానంతోనే మార్చగలమే సూత్రంతో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారని ఆధ్యాత్మికచింతనతో శాంతి సౌభ్రాతృత్వం నెలకొల్పవచ్చునని నమ్మారు. ఆ మార్గాన్ని ఇటీవల విధులను విశ్రయించిన పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి ఆచరించారు.వారి పరంపరను కొనసాగిస్తూ నేటి యువతకు అవసరమైనరీతిలో అందించుటకు ప్రయత్నిస్తాను.

ప్ర.: ఈ రోజుల్లో అది సాధ్యమా?

జ.: ఎందుకు సాధ్యం కాదు? మనకు వ్యవస్థాపకులు అద్భుతమైన'గీతా మకరందాన్ని' అందించారు. దాన్ని బహుళ ప్రాచుర్యంలోకి తెస్తాం. గీతాసారాన్ని మరోసారి ఉద్యమంలో జనాల్లోకి తీసుకెళదాం. మన సమాజంలో ప్రజలు జీవన భృతి కోసం విద్యను అభ్యసిస్తున్నారు.కానీ వారిలో ఆధ్మాత్మికత ఇంకా మిగిలే ఉంది. దాన్ని వెలికి తీయాలంటే వారికి అర్థమయ్యే రీతిలో, భాషలో మనం ప్రచారానికి పూనుకోవాలి గీతను ప్రతి ఇంటిలో ఉండేలా చూడాలి. ప్రతి ఒక్కరు అభ్యసించే విధంగా తీర్చి దిద్దాలి. వారిలో నిగూఢంగా ఉన్న ఆధ్మాత్మికతను పదును పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

ప్ర.: ఆశ్రమ అభివృద్ధి ఎలా చేపడతారు?

జ.: ఆశ్రమానికి ఎంతో మంచి పేరు ఉంది, వేలాది మంది భక్తులున్నారు. ఆశ్రమంలో ప్రతి రోజూ కార్యక్రమాలు నిర్వహించేందుకు పరిశీలిస్తాము. సంస్కృత విద్యను అందిస్తూ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కొనసాగిస్తున్న యోగ విద్యను నిర్వహిస్తూ ఆశ్రమానికి సంబందించిన కన్నప్ప కంటి ఆస్పత్రికి సంబంధించి అభివృద్ధి చేసి సామాజిక సేవలో గుర్తింపు తీసుకురావాల్సి ఉంది. అందుకే స్వామి వారి ప్రచురణలకు మళ్ళీ జీవం పోస్తాం. ఇలా ఆశ్రమ సేవల్ని విస్తృతంచేస్తూ ముందుకు తీసుకెళదాం అని పేర్కొన్నారు.

వార్త

అహంకారాన్ని నిర్మూలించడంలో ప్రార్థన ఎంతగానో ఉపకరిస్తుంది.

-వినోబాభావే

# నైతిక స్థైర్యం దెబ్బతీస్తున్న లీకేజి!


రష్యా కూటమి నుంచి వేరుపడిన తర్వాత స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై రష్యా తనప్రతాపాన్ని కొనసాగిస్తూనే ఉంది. పాశ్చాత్య దేశాలన్నీ ఒకవైపు రష్యా ఒక్కటే ఒకవైపు అన్న చందంగా వ్యవహరిస్తున్న రష్యాకు చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు మినహా మరే ఇతర దేశాలు పెద్దగా కలిసిరాకపోయినా మాటవినని పక్షంలో ఉక్రెయిన్ విధ్వంసంతోపాటు అణుయుద్ధం తప్పదన్న సంకేతాలను కూడా పంపిస్తున్న రష్యా అధ్యక్షుడు ఇపుడు కీలకసమాచారాన్ని రాబట్టడంతో పాశ్చాత్య దేశాలన్నీ ఆందోళనకు గురవుతున్నాయి. దాదాపు ఏడాదికి పైబడి యుద్ధాన్ని కొనసాగిస్తున్న పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం కాదని తమ ప్రాంతాల్లో సైనికరక్షణకోసం ప్రతిఘటిస్తున్న సైనిక చర్యఅని చెపుతున్నా ముందు యుద్ధం తక్షణమే విరమించాలన్న ప్రతిపాదనకు మాత్రం ఆయన కలిసి రావడంలేదు. దీనికితోడు రష్యాలో పాక్ అప్పటి ప్రధాని ఇమ్రాన్‌పర్యటన, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పర్యటన వంటివి మరికొంత యుద్ధ సన్నద్ధతను రాజేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వారంలోనే అమెరికా, నాటో దళాలు అనుసరించ బోయే వ్యూహాలు, క్యీవ్‌కు చేయాల్సిన సాయం గురించి క్షుణ్ణంగా సమగ్రంగా సిద్ధంచేసిన ప్లాన్ లీక్ కావడంపై ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక వేళ లీక్ అయినా ప్రణాళికలను అప్పటికప్పుడు మార్చుకో గలిగే సత్తా ఈ దేశాలకు ఉంది. యుద్ధతంత్రాన్ని మార్చుకోగల సామర్థ్యం కూడా నాటోదేశాలకు ఉంది. అందువల్లనే పెద్దగా ఆందోళన చెందకపోయినా రష్యామాత్రం ఈ లీకేజి తమకు ఎంతో బలాన్నిచ్చిందని సంబరపడుతోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇది భద్రతా వైఫల్యమేనని అమెరికా రక్షణ రంగ విభాగం పెంటాగన్ వెల్లడించింది. ఈ వేసవిలో రష్యాపై దాడులుచేసే వ్యూహా లు, ఆయుధసామగ్రి సరఫరా, ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వంటి ప్రణాళికలున్నాయి. వీటిలో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా నాటో దేశాలు శిక్షణ ఇచ్చాయి. వీటికితోడు ఉక్రెయిన్‌కు 250యుద్ధట్యాంకులు, 350 మోటార్లు బిగించినబ్రిగేడ్లు కూడా అవసరమని గుర్తించారు. అత్యాధునికమైన హీమార్స్ ర్యాకెట్ వ్యవస్థల ప్రస్తావన కూడా ఉంది. ప్రస్తుతం ఉక్రెయిన్, నాటో దేశాల్లో ఈ లేకేజి కొంత నైతికస్థైర్యం దెబ్బతీస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అయితే ఈపాత్రాల్లో ఉక్రెయిన్ బలగాలకు ఎక్కువ నష్టం, రష్యా బలగాలకు తక్కువనష్టం జరుగుతుందని చూపిస్తున్నట్లు గుర్తించిన కొన్ని నాటోదేశాలు ఈపత్రాల వ్యవహారం అంతా భూటకమని కొట్టిపారేస్తున్నాయి. మాస్కో తప్పుడు సమాచార వ్యాప్తిప్రయత్నాన్ని సూచిస్తున్నట్లుగా కూడా యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ఎటొచ్చీ ఆయుధ పంపిణీ, దళాలకు శిక్షణ, బెటాలియన్ బలాబలాలు ఇతర ప్రణాళికల పత్రాలను బట్టిచూస్తే ఉక్రెయిన్‌కు సాయం చేసే ప్రయత్నంలో అమెరికా నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రానున్న కాలంలో యుద్ధం ప్లాన్‌పత్రాల ప్రభావం బహిర్గతమైతే ఆ ప్రభావం అంచనాకు కూడా అందని విధంగా ఉంటుందని బైడెన్ యంత్రాంగాన్ని నాటోదేశాలు హెచ్చరిస్తున్నాయి. ఇటీవలికాలంలో తూర్పు ఉక్రెయిన్‌ప్రాంతంలో పట్టుసాధించేందుకు చేస్తున్న రష్యా ఆక్రమణల పర్వంలో పెద్దసంఖ్యలో సైనికనష్టం జరిగిందని ఆపత్రాల్లో ఉంది. సోషల్‌మీడియాలో వైరల్ అయిన ఈపత్రాల ప్రకారం చూస్తే ఇప్పటివరకూ ఈతూర్పు ఉక్రెయిన్‌లో 16వేలనుంచి 17500 మంది రష్యా సైనికులు చనిపోతే ఉక్రెయిన్ పరంగా 72వేలమందిసైనికులు చనిపోయినట్లు సూచించాయి. పెంటగాన్ అంచనాలుమాత్రం రష్యాపరంగానే ఎక్కువప్రాణనష్టం జరిగిందని తెలిపింది. ఉక్రెయిన్‌కంటే ఎక్కువ సంఖ్యలో సుమారు రెండులక్షల మందికిపైగా సైనికులు మృతిచెందారని అంచనావేసింది. అయితే ఈపత్రాలన్నీ భూటకమని, ఉక్రెయిన్, నాటోదేశాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు రష్యా అనుసరిస్తున్న కల్పిత సమాచార వ్యాప్తి కుట్రలో భాగమని యుద్ధనిపుణులు చెపుతున్నారు. అయినా కూడా పత్రాలు నిజమైనవా కావా? అయితే ఎలా లీక్‌అయ్యాయి? రష్యా చేతుల్లోకి ఎలా చేరాయి? ఎవరిహస్తం వీటిలోఉంది? ఎంతమేర నష్టం ఎదుర్కొనేప్రమాదం ఉంది? అన్న అంశాలపైఇపుడు పెంటగాన్ రక్షణ వ్యవహారాల పరిశోధన విభాగం దర్యాప్తును ప్రారంభించింది. అయితే రష్యా ఇలాంటి సోషల్ మీడియా పోస్టులతో గందరగోళం సృష్టిస్తుందని తమకు ముందునుంచీ తెలుసునని ప్రస్తుతం సమగ్రపరిశీలన జరుగుతోందని అమెరికా రక్షణశాఖ అధికారులు చెపుతున్నారు. ట్విట్టర్, టెలిగ్రామ్‌లలో మాత్రమే ఈ పత్రాలు పదేపదే వైరల్ అయ్యాయి. అయితే ఉక్రెయిన్ ఈపత్రాల ఆధారంగా రష్యాదళాలపై ఎప్పటినుంచి దాడులకు దిగుతుందన్నది కూడా నిర్దిష్టంగా ఈ పత్రాల్లో వివరించలేదని పెంటగాన్ చెపుతోంది. ఈకుట్ర, విషప్రచారం అంతా కూడా రష్యా అనుకూల ఛానళ్లు, మీడియాలోనే ప్రసారం అవుతోందని అందువల్ల ఆందోళన చెందాల్సిన పనిలేదని చెపుతోంది. తూర్పు ఉక్రెయిన్‌లోని భాఖుమట్ ప్రాంతంలోకి వచ్చిన రష్యాసైనికులను అడ్డుకునే క్రమంలోనే ఇరువైపులా అపార సైనికనష్టం జరిగిందని రష్యాకు తక్కువ నష్టం జరిగిందని చెప్పడంచూస్తే కావాలనే రష్యా ఇలాంటి పత్రాలతో నైతిక స్థైర్యం దెబ్బతీసే ప్రచారానికి దిగుతున్నదని నాటోకూటమి దేశాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని లేదా దండయాత్రను యుద్ధంగానే పరిగణించని పుతిన్‌నాజీల నిర్మూలనతోపాటు పాశ్చాత్యదేశాల ఉక్కుపిడికిలిలో ఉన్న ఉక్రెయిన్‌ను రక్షించడమే మా ప్రధాన కర్తవ్యం అని పేర్కొంటుండటంచూస్తే ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకు నేంతవరకూ పుతిన్‌కంటికి నిద్రపోయే పరిస్థితికూడా రాదనిస్పష్టం అవుతోంది.

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.




బెంజమిన్ ఫ్రాంక్లిన్

పొరపాటును సమర్థించుకోవడాని కంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### విరబూసిన కాశ్మీరం

**జమ్మూకాశ్మీర్‌లో** 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసిన తర్వాత జమ్మూకాశ్మీర్ ముఖచిత్రమే మారిపోయింది. ఇప్పుడువేగంగా అభివృద్ధివైపు సాగుతోంది. భూతల స్వర్గంగా పేరున్న జమ్మూకాశ్మీర్ ఒకప్పుడు నిత్యం ఉగ్రవాదులు దాడులు, హింసాత్మక సంఘటనలతోఅట్టుడుకేది. కేంద్రప్రభుత్వం చొరవతో ప్రస్తుతం పారిశ్రామిక పెట్టుబడులు ఎక్కువగా వస్తుండడంతో క్రమేపీ ఉగ్రవాదం తగ్గి యువత అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఆప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల అమలు అవుతున్నాయి. విదేశీ పర్యాటకులు ఎక్కువగా వస్తుండడంతో పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందింది. ఇటీవలే కర్నాహ్‌సెక్టార్‌లో వాస్తవాధీన రేఖకు సమీపంలో శారదాదేవి ఆలయాన్ని కేంద్ర హోంమంత్రిఅమిత్ షా వర్చువల్‌గా ప్రారంభించారు. పాతసంస్కృతులు, సంప్రదాయాలు పునరుద్ధరణకు కృషి జరుగుతుంది.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### రైతుల ఉసురు తగులుతుంది!

**రాష్ట్ర** రాజధాని కోసం అమరావతి రైతులు అన్నీ రాజకీయ పార్టీలు అమరావతి రాజధానిగా ఆమోదించిన తర్వాతనే తమ భూములు ప్రభుత్వానికి దఖలుపరిచారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైకాపా ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, తాము అధికారంలోకి వస్తే అమరావతితోపాటు గుంటూరు, విజయవాడలను మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. అధికారంలోకివచ్చాక, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు చేయడం కోర్టు ఆదేశాలనుపట్టించుకోకుండా ఆధారరహిత ఆరోపణలతో కాలం వెళ్లబుచ్చటంతగదు. ఇప్పుడు వారిభూములను గత ప్రభుత్వం రూపొందించిన బృహత్తర ప్రణాళికకు విరుద్ధంగా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎక్కడో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలంటూ దుర్బుద్ధి నిర్ణయాలు చేయడం చట్ట విరుద్ధం.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కుక్కల దాడులపై చర్య

**ఈమధ్యకాలంలో** వీధికుక్కలు మనుషులపై క్రూరంగా దాడులు చేస్తున్నాయి. ప్రధానంగా చిన్నపిల్లల్ని ఎట్టి పరిస్థితుల్లో ఒంటరిగా బయటకు పంపకూడదు. అలాగే ప్రభుత్వం ఈ కుక్కలను మనుషులకు దూరంగా తీసుకెళ్లి వదిలేయడం మంచిది. అలాగని వాటికి సూదిలిచ్చి చంపేయడం సరైంది కాదు.

-ముక్కుపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

### రైతులను ఆదుకోండి

**రాష్ట్రంలో** వ్యవసాయరంగం ఉత్పత్తిసామర్థ్యం తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఖరీఫ్, రబీ కలుపుకొని 166.53 లక్షల టన్నులుమాత్రమే వస్తాయని రాష్ట్ర వ్యవసాయశాఖ అంచనాలు దురదృష్టకరం. ఆహార పంటల్లో ప్రధానమైన వరి ధాన్యం దిగుబడి కూడా తగ్గిపోతోంది. వాతావరణ పరిస్థితులతోపాటు తెగుళ్ల వలన మిర్చి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ ఉత్పాదకత తగ్గింది. ఆ మేరకు రైతులు నష్టాలు చవి చూస్తుండడం వలన వ్యవసాయరంగం క్షీణత ప్రారంభమయింది. ఈసారి ఖరీఫ్ నార్మల్‌లో నాలుగున్నర లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగు కాలేదు. రబీలో పది లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. బ్యాంకుల గణాంకాల ప్రకారం దాదాపుగా 40వేల మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. కొందరు అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎప్పటిలాగే టొమాటో సాగు చేసిన అప్పులకు తీవ్ర అప్పులే మిగిలాయి. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటామన్న ప్రభుత్వాల హామీలు నీటి మీద రాతలే అయ్యాయి.

-సి.హెచ్ ప్రతాప్, శ్రీకాకుళం

### గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి!

రాష్ట్ర ప్రభుత్వం వివిధపద్దుల కింద చెల్లించవలసిన బకాయిలు లక్ష కోట్ల రూపాయలు దాటిపోయాయి. బిల్లుల చెల్లింపులు జరగక అధికారపార్టీ కార్యకర్తలు, నేతలు గగ్గోలుపెడుతున్నారు. ఈ ప్రభుత్వం ఉండేది ఇంకా పది నెలలు మాత్రమే. ఎన్నికల ముందు ఆపద్ధర్మ ప్రభుత్వంలో ప్రభుత్వనిర్వహణ ఖర్చు తప్ప బిల్లుల చెల్లింపులు జరగవు. ఈ నేపథ్యంలో గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి. ముందుగా చెల్లింపులు లేని పక్షంలో చిక్కుల్లో పడతారు. ప్రభుత్వం తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో గుత్తేదార్లుకోర్టులచుట్టూతిరిగేదుస్థితినెలకొన్నవైనం మరువరాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రెపో రేటు పెంచడం సరికాదు

**రిజర్వుబ్యాంకు** వృద్ధిరేటు గాడిలో పెట్టేందుకు రెపోరేటులను ఇబ్బడిముబ్బడిగా పెంచుతూపోవడం సరికాదు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఏది కొనే స్థితి లేదు. అలాగే రేపోరేటు పెంచడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు వివిధ రకాల రుణాలు పొందేందుకు ఇబ్బందిపడుతున్నారు. కావున ప్రభుత్వం రెపోరేటు పెంచడం మానుకోవాలి. అలాగే బ్యాంకులలో ప్రజలు దాచుకున్న ధనానికి వడ్డీ శాతం పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజికి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆరోగ్య హక్కు బిల్లు సాహసోపేతం!

ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రం అద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ధి తెచ్చుకొని ఆదిశగా అడుగులు వేస్తాయనడంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకత ఉంది.



మన్నారం నాగరాజు

ఆరోగ్య హక్కు చట్టానికి సంబంధించిన అంశాలు ప్రస్తుతం రాజస్థాన్‌ను కుదిపేస్తున్నాయి. రాజస్థాన్‌లోని ప్రతి ఒక్కరికి ఆరోగ్యహక్కులను కల్పించేందుకు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఈబిల్లు తీసుకొచ్చింది. సామాన్యుడికి సకాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యం అందించాలన్నదే ఈబిల్లు ప్రాథమిక ఉద్దేశంగా అశోక్ గెహ్లాత్ సర్కారు వెల్లడిస్తున్నది. ఇటీవల కాలంలో ఆరోగ్య రంగానికి సంబంధించి వచ్చిన చట్టాల్లో అద్భుతమైనది ఇదొకటి. దీనిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. కరోనా తర్వాత ప్రతి ఒక్కరికి ఆరోగ్యం విలువ తెలుస్తున్నది. కానీ కేంద్రప్రభుత్వం పెద్దగా చేసిందేమి లేదు. అదే సందర్భంలో కాంగ్రెస్ నేతృత్వంలోని గెహ్లాత్ ప్రభుత్వం ఈ విప్లవాత్మకమైన అడుగు వేయడం సాహసోపేతం. అయితే ఈ బిల్లు చెబుతున్న కీలక అంశాలు ఏమిటంటే రాజస్థాన్ ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ప్రజలకు ఎమర్జెన్సీ వైద్యసేవలు ఉచితం. అంటే ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరంలేదు. పోలీసుల క్లియరెన్సులు అవసరం లేదు. వైద్యానికయ్యే ఖర్చులు, వైద్యపరీక్షల ఖర్చులూ ఏమీ ఉండవు. ఆస్పత్రులకు వెళ్లేందుకు వచ్చేందుకు కూడా ఉచితంగానే ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించాలి. ఇలాంటి ఉచిత వైద్యసేవలను ప్రజల హక్కుగా మారుస్తూ ఆరోగ్య హక్కు బిల్లుని మార్చి21న రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదించింది. లాంఛన ప్రాయరాజ్యాంగ ప్రక్రియ మరికొంత సాగనుంది. ఉచిత వైద్యసేవలను పౌరుల హక్కుగా అందిస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలతోపాటు మందులు, డయాగ్నస్టిక్ సేవలు, వైద్య పరీక్షలు, ఉచితం. గతేడాది సెప్టెంబరులో ఆరోగ్యహక్కు చట్టానికి సంబంధించిన బిల్లుని రాజస్థాన్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. దీనిపై అభ్యంతరాలు రావడంతో బిల్లుని సెలక్ట్ కమిటీకి పంపించారు. తర్వాత ఎన్నో సవరణలు జరిగాయి. చివరగా2023 మార్చి 21న రాజస్థాన్ అసెంబ్లీ బిల్లుని ఆమోదించింది. అయితే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ప్రైవేట్ వైద్యులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తున్నారు. ఆరోగ్యహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీళ్లకు దేశవ్యాప్తంగా వైద్యులు మద్దతు తెలుపుతున్నారు. భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్‌అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లో సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టంచేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు. గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు. ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి దీని పరిధిని విస్తరించారు. అయితే ఇప్పటికే విద్యాహక్కు చట్టం ఆహార భద్రత చట్టం అమలులో ఉన్నాయి. కానీ ఏరాష్ట్రం కూడా ఆరోగ్యహక్కు చట్టాన్ని ప్రవేశ పెట్టలేదు. ఆ ప్రయత్నం మొదటిసారి రాజస్థాన్ ప్రభుత్వంచేసింది. అయితే ఇది రానున్న ఎన్నికల కోసం హడా విడిగా ఆమోదించిన బిల్లు అనిప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం తొందరపాటుతనంతో బిల్లుని చాలా బలహీనంగా మార్చారని కొందరు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, దాని అనుబంధ సంఘాలు, సంస్థలన్నీకూడా ఈ బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళనచేస్తున్నాయి. ఐఎంఏ పిలుపు మేరకు మార్చి 27న రాజస్థాన్ అంతటా ప్రైవేట్ వైద్యులు బ్లాక్ డే పాటించారు. వైద్యసేవలను నిలిపివేస్తూ ప్రైవేట్ వైద్యులంతా బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఇదొక క్రూరమైన చట్టం. ఈ బిల్లుని మేము సమర్థించలేం. ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి. మా డిమాండ్లను పట్టించుకోవాలి. ఈ బిల్లులో ఎమర్జెన్సీ సేవలంటే



ఏమిటో వివరించలేదు. రీయింబర్స్‌మెంట్ మాత్రమే కాదు ఇంకా అనేక సమస్యలను ప్రస్తావించలేదు. అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్‌కుమార్ అగర్వాల్ అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వైద్యుల నిరసనలతో రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. లక్షల మంది ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడ్డారు. వైద్యసేవలకు అంతరాయం కలిగించాలనేది మా ఉద్దేశంకాదు. రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేయడం మాకు ఇష్టంలేదు. కానీ వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను బతకనివ్వాలికదా. మా మనుగడే కష్టమైతే ఇంక సేవలు ఎలా అందిస్తాం? ప్రజలను ఇబ్బంది పెట్టే ఆలోచన మాకు లేదు అని ఆయన స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించే బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆభారాన్ని తమపైన పెట్టే ప్రయ త్నం చేస్తోందని, ప్రైవేట్ వైద్యులు విమర్శిస్తున్నారు. ప్రజలకు ఆరోగ్యాన్ని హక్కుగా అందించడం మంచిదేకానీ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలను, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపర్చకుండా, ఉచిత వైద్యసేవల భారాన్ని తమపైన వేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రైవేట్ వైద్యులు స్పష్టంచేస్తున్నారు. అయితే ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ మంత్రి ప్రసాది లాల్ మీనా స్పష్టంచేశారు. ఈ బిల్లులోని అనేక అంశాలువాస్తవంగా అమలుచేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం వెనుక్కు తగ్గని పరిస్థి తుల్లో ప్రైవేట్ వైద్యులు రాజస్థాన్ నుంచి వలసవెళ్లే పరిస్థితి ఎదురవుతుందని డాక్టర్ శరద్ అగర్వాల్ హెచ్చరించడం దారుణం. లాభాలు తగ్గిపోతాయనే ప్రైవేట్ వైద్యులు ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారా? కార్పొరేట్ ఆస్పత్రుల లాభాలు తగ్గిపోతాయనే భయంతోనే ప్రైవేట్ వైద్యులు, ప్రైవేట్ ఆస్పత్రుల జమాన్యాలు ఇటువంటి చట్టాలను, పథకాలనూ, వ్యతిరేకిస్తారని సామాజిక కార్యకర్తలు సైతం తీవ్రంగా విమర్శించారు. గడిచిన పది పదిహేనేళ్ల నుంచి గమనిస్తే ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్‌వైద్యుల లాభాలు గణనీయంగా పెరుగుతూనేఉన్నాయి. హెల్త్‌కేర్‌ని హెల్త్‌కేర్ బిజి నెస్‌గా మార్చేశారు. కాబట్టి ఇలాంటి నిర్ణయాలు ఎప్పుడు తీసుకున్నా వాటిని వీళ్లంతా వ్యతిరేకిస్తూనే ఉంటారని సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానించారు. ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యసేవల విషయంలో ధరల నియంత్రణ కూడా ఈ బిల్లు పరిధిలోకి తేవాలి. ప్రస్తుతం ఈ బిల్లు చాలా బలహీనంగా ఉంది. దీనిని ప్రభావవంతమైన బిల్లుగా మార్చాల్సిన అవసరం ఉంది. దానికోసం నేషనల్ అలయన్స్ ఫర్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరపున ఇప్పటికే మేముకొన్ని సవరణలను సూచించామని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లులో ప్రైవేట్ ఆస్పత్రులు అందించాల్సిన ఉచితవైద్య సేవలకు డబ్బుచెల్లించే రీయింబర్స్‌మెంట్ విషయంలో క్లారిటీ లేదు. ఆ డబ్బు ఎవరు, ఎప్పుడు ఎలా చెల్లిస్తారనే అంశాలను బిల్లులో ప్రస్తావించలేదు. దీనికి అవసరమైన బడ్జెట్ ప్రస్తావన కూడా జరగలేదు. దీనిపైనా ప్రైవేట్ వైద్యులు ఆందోళనచేస్తున్నారు. ఈ చట్టాన్ని కొన్ని ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి చూడాలంటూకొందరు డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చిరంజీవియోజన, ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాల కింద ఉచిత వైద్యసేవ లకుగాను ప్రభుత్వాలు వైద్యులకు డబ్బుచెల్లింపులు చేస్తున్నాయని, కాబట్టి రీయింబర్స్‌మెంట్ అనేది సమస్యకాదని సామాజిక కార్యకర్తల అభిప్రాయం. ఉచిత వైద్య సేవలను అమలు చేసే ప్రక్రియను మానిటర్ చేసేందుకు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అధికా రులను నియమించాలి. ఎవరైనా ఉచితంగా వైద్యం చేయడానికి నిరాకరిస్తే ఫిర్యాదు చేయవచ్చు. ఆ ఫిర్యాదులని సదరు జిల్లా అధికారి నెలరోజుల్లోగా పరిష్కరించాలి. ఎలాంటి చర్యలు తీసు కున్నారో నెలరోజుల్లోపు వెల్లడించాలి. అలా చేయకపోతే ఆ ఫిర్యాదు రాష్ట్రస్థాయి అధికారికి చేరుతుంది. అయితే ఈ ప్రక్రియవలన ప్రైవేట్ వైద్యులపై ఒత్తిడి పెరుగుతుందని భయపడే పరిస్థి తుల్లో వాళ్లు పనిచేయాల్సి వస్తుందని దీనిని వ్యతిరేకిస్తున్నారు. వైద్యులపైన రాజకీయ నాయకుల ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని ప్రైవేట్ వైద్యులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నమోదైన ఫిర్యాదులను ఎవరు పరిశీలిస్తారు? వాటిని చూసేందుకు ఎవరెవరికి అనుమతి ఉంటుందనే దానిపైనా స్పష్టత లేదు. ఇది వ్యక్తి గత గోప్యత హక్కును ఉల్లఘించడమేనని మరికొందరు అంటున్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రంఅద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ధి తెచ్చుకొని ఆదిశగా అడుగులువేస్తాయనడంలో ఎటువంటిసందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకతఉంది. ●

# వ్యవసాయానికి దిక్సూచి తెలంగాణ!

మోటె చిరంజీవి

ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో బీడు వాడిన భూములు, సాగు చేయబడని భూములు ఉండేవి. నీళ్ల లేక, విద్యుత్తు లేకపంటలు పండక రైతులు అరిగోశ పడేటోల్లు. స్వరాష్ట్రం సాధించుకున్నాక తెలంగాణ రాష్ట్రంలో రైతుల రూపు రేఖలు మారిపోయాయి. సాగు విస్తీర్ణం పెరిగింది. భూగర్భజలాల కోసం, వాటి పెరుగుదల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. చెరువులను మరమ్మత్తులు చేసి, పూడికలు తీసి, నీటి నిల్వను పెంచడం జరిగింది. బీడుపడ్డ భూములన్నీ సస్యశ్యామలమయ్యాయి. పచ్చటి తివాచీ పరిచినట్టుగా, యేడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. రైతులు, వ్యవసాయం చేసే వాళ్లకు సహాయం చేయడం కోసం, సాగు విస్తీర్ణం పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు, ప్రణాళికతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాలు రైతును రాజుచేశాయి. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గడచిన యేడేళ్లలో ఏకంగా 117శాతం సాగు వృద్ధిజరిగింది. తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగుకాగా 2020-21 అది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే గడిచిన ఏడేళ్లలో 72.52లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగు ప్రాజెక్టులు, చెరువుల పూడికకు మిషన్ కాకతీయ, నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి. సాగు నీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18.25లక్షల ఎకరాలు,




సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టు ద్వారా 5.58లక్షల ఎకరాలు, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షలఎకరాలు, జవహర్ నెట్టెంపాడు ద్వారా రెండులక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఇవేకాకుండా పాలమూరు రంగారెడ్డి దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 16లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. 5,349 కోట్లతో రాష్ట్రంలోని అనేక చెరువులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన కాలంలో 8.93 టిఎంసిల నీటిని నిల్వచేసి 15.05లక్షల ఆయకట్టుకు నిరంధించింది. రూ.3,850 కోట్లతో 1200 చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్‌డ్యామ్‌లో నిర్మాణం పూర్తయింది. 562పనులు చివరి దశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద20.35 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రాజెక్టులు విస్తారమైన వర్షాలతో పాటు హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం హరితవనంగా మారింది. తద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమై భూభాగంజలమట్టం 4.14 మీటర్లపైకి పెరిగింది. తెలంగాణ రాష్ట్రం రైతులకు ఒక ఎకరానికి 5000చొప్పున వానాకాలం ఎండాకాలం కలిపి రూ. పది వేలు, రైతుబంధు, రైతులు అనివార్య కారణాల వల్ల చనిపోతే రూ.ఐదు లక్షలతో రైతుబీమా ఇస్తుంది. ఇదేకాకుండా 24 గంటల కరెంటు ఇస్తూ రైతుల కష్టాలను తీర్చుతుంది. రైతులకు కావలసిన పనిముట్లు పరికరాలు, ఎరువులను, విత్తనాలను, పామాయిల్ వంటి పలురకాలమొక్కలను సబ్సిడీలో రాయితీలుకల్పిస్తూ రైతుకు అన్నివిధాలుగా ప్రభుత్వం నుండి సహాయసహకారాలు అందిస్తుంది. అందుకే దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ రాష్ట్రం. ●

# రెండు పార్టీల కొట్లాటలో కాంగ్రెస్‌కు లాభమెంత?

శ్రీనివాస్ గుండోజు

తెలంగాణ భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతాపార్టీ మధ్య రాజకీయం రోజురోజుకూ వికృత రూపం సంతరించుకుంటూ వారి చేష్టలతో వారి పార్టీలకున్న జనాదరణ రోజు రోజుకూ వారంతట వారే తగ్గించుకున్నట్లవుతోంది. రాజకీయాలు చేసే వ్యక్తులకు మాత్రమే వారి వ్యూహాలు తెలిస్తే పెద్దనష్టం ఉండదు. కానీ ఆ వ్యూహాలు పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్టుగా ఉంటే మొదటికే మోసం కావచ్చు. ఇందుకు ఉదాహరణలుగా ఇరు పార్టీలు ఒక ఒప్పందం ప్రకారమే ఢిల్లీ లిక్కర్ స్కామ్ అప్డేట్స్ కనుమరుగయ్యేలా చేశాయని, ఆ తరువాత టిఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం మీడియాలో కనుమరుగయ్యేలా, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం అందుకు కారకులుగా నువ్వంటే నువ్వు అని ఇరు పార్టీల వారు కొట్లాటలకు దిగుతూ అరెస్ట్‌ల దాకా వివాదాలను ఈడ్చడం లాంటి వ్యూహాత్మక అడుగులు ప్రజలు పసిగడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత వ్యవహారాన్ని కనుమరుగు చేయడానికి మరో వివాదాన్ని తీసుకొస్తారా? అంటూ ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతుండడం ఇందుకు నిదర్శనం. ప్రజల వాదనకు ఉదాహరణలుగా చెప్పుకోవాల్సిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు ఈడి నిందితురాలిగా పేర్కొని, కెటిఆర్, హరీష్‌రావుల ఢిల్లీ టూర్ అనంతరం కవిత పేరును తమ జాబితాలో నిందితురాలు నుండి అనుమానితురాలిగా సవరించింది ఈడి. కవిత విచారణను నీరుగార్చే విధంగా వ్యూహాత్మకంగా రోజురోజుకూ లిక్కర్ స్కామ్ అప్డేట్స్‌ను ప్రజల ముందు కనుమరుగు అయ్యేలా మీడియాలో స్కామ్‌కు సంబంధించిన న్యూస్ ప్రాముఖ్యత తగ్గించుకుంటూ కవిత లిక్కర్ స్కామ్ విషయాన్ని అంతర్థానం అయిపోయాయి. ఇందుకు కారణం ఇరు పార్టీలు రాజకీయ ఎత్తుగడలా? లేక యాధృచ్ఛికంగానే అలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నాయా? అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం ఇది ఇరు పార్టీల వ్యూహాత్మక ఎత్తుగడల్లో భాగమే అనే చర్చ కొనసాగుతోంది. ఇక టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారానికి వస్తే ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా సెన్సేషనల్ న్యూస్‌గా మొదట దీని చుట్టే పత్రికా కథనాలు, విశ్లేషణలు జరిగాయి. ఇరు పార్టీల నడుమ విమర్శలు, ప్రతివిమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి కేసు విచారణను బిఆర్ఎస్ ప్రభుత్వం సిట్‌కు అప్పచెప్పేయడం, కాదు సిట్టింగ్ జడ్జితో సిబిఐ విచారణకు ఆదేశించాలని బిజెపి పట్టుబడటం జరిగింది. తరువాత బిజెపి ఆ విషయం గురించి అంతగా పట్టించుకోకపోవడం మనం గమనించవచ్చు. ఫలితంగా ఆ వివాదం మీడియాలో కనుమరుగైంది. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి



కేసు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా బయటపడకముందే పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయం ప్రస్తుతం తెరమీదకి వచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వ డొల్లతనాన్ని మరోమారు బయటపెట్టింది. అయితే ఈ వరుస ప్రశ్నపత్రాల లీకేజి విషయంలో కుట్ర రాజకీయాలు జరిగాయని బిజెపి నేతలను బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనం అంటూ బిజెపి నాయకులు ఇరువురూ తీవ్రస్థాయిలో విమర్శలకు దిగడం, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన వ్యక్తి అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి నేతలతో దిగిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారడం, అనంతరం పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి కేసుల్లో సూత్రధారిగా భావించి బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం చకచకా జరిగిపోయాయి. అయితే ప్రశ్నపత్రాల లీకేజి ప్రధాన నిందితుడు ఇరుపార్టీల నేతలతో దిగిన ఫొటోలు వైరల్‌గా మారడంతో మరోమారు ప్రజలు ఈ లీకేజీ వ్యవహారం ఇరుపార్టీల వ్యూహంలో భాగమే అనే అభిప్రాయాలు వ్యక్తపరిచేలా పరిస్థితులు తయారయ్యాయి. అయితే ఈ వరుస వివాదాలు ఇరు పార్టీల వ్యూహాలలో భాగమా? లేదా యాధృచ్ఛికంగా చోటు చేసుకున్నవేనా? అనే ప్రశ్నలకు జవాబు లేకపోయినప్పటికీ కవిత లిక్కర్ స్కామ్, టిఎస్పిఎస్సీ, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయాలు బిఆర్ఎస్‌కు ఖచ్చితంగా తలవంపులు తెచ్చే అంశాలైనప్పటికీ కిందపడ్డా తమదే పైచేయి అనే రీతిలో బిజెపి విమర్శలపై ఎదురుదాడికి దిగుతూ ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ తన ఉనికిని నిలుపుకుంటూ యుద్ధంచేస్తోంది. అయితే సామాన్య ప్రజలుమాత్రం ఈ విషయాలలో బిఆర్ఎస్ పాత్ర ఎంత విశ్వసనీయమైనదో ఒక స్పష్టతతోనే ఉంటున్నట్లు కనిపిస్తోంది. ఇక బిఆర్ఎస్‌ను ప్రజాక్షేత్రంలో దోషిగా నిలపాలని చేసే ప్రయత్నాల్లో బిజెపి బోల్తాపడుతూ తాము సైతం ప్రజాక్షేత్రంలో దోషిగా నిలవాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇందుకు ఉదాహరణగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టనే భావించవచ్చు. ఇలా ఒకరిపై ఒకరు బురదజల్లుకునే రాజకీయ క్రీడలో బిఆర్ఎస్, బిజెపి రెండూ పోటీపడుతూ ప్రజాక్షేత్రంలో దొందూదొందే అన్నట్టుగా అభాసుపాలు అవుతున్నాయని చెప్పవచ్చు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ క్రీడ మూలంగా ప్రజలు ఆ రెండు పార్టీలకు దూరమై మూడో ప్రత్యామ్నాయంవైపు తమదృష్టి సారించే అవకాశాలున్నందున రాష్ట్రంలో ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోగలిగితే ఓటుబ్యాంకు కలిగిన కాంగ్రెస్‌కు ఈ పరిణామాలు మంచి మైలేజి ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్ శక్తివంచన లేకుండా సద్వినియోగం చేసుకోగలిగితే తద్వారా రాబోయే ఎన్నికల్లో అధికస్థానాలు కైవసం చేసుకోవచ్చు. కానీ వర్గపోరుతో సతమతమవుతూ, కొందరు నాయకుల ఊకదంపుడువివాదాల వ్యాఖ్యాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ ఇలాంటి కలిసొచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందని భావించగలమా? ఏదిఏమైనా బిఆర్ఎస్, బిజెపిల మధ్యచోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు సామాన్య ప్రజలను విసుగెత్తిస్తున్నాయనడంలో సందేహమే లేదు. మరి ఈ రెండు పార్టీలపై సామాన్య ప్రజల విసుగును కాంగ్రెస్ ఎంతమేర తమకు అనుకూలంగా మలచుకుంటుందో సమీప భవిష్యత్తులో తేలిపోతుంది. ●

# గుంటూరు వార్త

## హనుమత్ వైభవం సప్తాహ ప్రవచనం




గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త) : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై జరుగుతున్న హనుమత్ వైభవం సప్తాహ ప్రవచనాల్లో భాగంగా పూర్వ ప్రధాన వార్యులు హిందూకళాశాల డాక్టర్ దీవి నరసింహ దీక్షితులు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ హనుమంతుని ధైర్య సాహసాలను,రామభక్తిని వివరిస్తూ సీతాన్వేషణలో ఆంజనేయస్వామి చేసిన సాహసాలను కళ్ళకు కట్టినట్లు తెలిపారు.ప్రవచనాలు 11వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.కార్యక్రమాలను తొలుత పూటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రకాశనంతో ప్రారంభించారు.

## ప్రతిక్షణం..దైవచింతనం



యడ్లపాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : పవిత్రరంజాన్ ఉపవాసాలు ప్రారంభమయ్యాయి. ఇస్లాంలో మూలస్తంభం ఉపవాసం. ఉపవాసాల్లో శుక్రవారం దీక్షలు ప్రత్యేకత ఉంటుంది. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు రోజా(ఉపవాసదీక్ష) పాటిస్తారు. ప్రార్థనలతో గడుపుతారు. ఆధ్యాత్మికత, సేవాభావం, దయాగుణం పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల లక్ష్య మని ఖురాన్ చెబుతోంది.

..రంజాన్ అనేది ఒక మాసం పేరు. ఉర్దూలో రంజ్ అనగా దహించేదని, అన్ అంటే నెల అని అర్థం. మనుషులు పాపాలన్నీ ఉపవాసాలతో, దానాలతో దహిస్తాయి కనుక రంజాన్ అనే పేరు వచ్చింది. ఈ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ అవిర్భవించినట్టు నానుడి. రంజాన్‌లో ఖురాన్ పఠిస్తే మరింత పుణ్యం చేకూరుతుందని మత పెద్దలు చెబుతారు. రంజాన్ తనువు, మనసును అదుపులో ఉంచు కుంటూ ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. కోర్కెలన్నీ త్యజించి దైవచింతనకే ప్రాముఖ్యమిస్తారు. ఈ నెలలో దాన కార్యాలు ఎక్కువగా చేస్తారు. ప్రత్యేక ప్రార్ధనలు, అధ్యాత్మిక పుణ్య కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఈ నెలలో ప్రతి దైవకార్యానికి ప్రత్యేకత ఉంటుంది.



రంజాన్ చేసే నమాజ్, దానం, ఇతర మంచి కార్యాలవల్ల సాధారణ రోజుల కంటే 70 రెట్లు అధిక పుణ్యం చేకూరుతుందని ఖురాన్‌లో పేర్కొన్నట్లు మతపెద్దలు చెబుతారు. మసీదుల్లోనే నమాజ్ చేస్తే ఎక్కువ పుణ్య ముంటుందని ప్రతీతి. ఈ మాసంలో మసీదులన్నీ కిటకిటలాడతాయి. పెద్దలతో పాటు పిల్లలు కూడా ఉపవాసదీక్షలు చేయడం విశేషం.

**ఉపవాసాలు మూడు భాగాలు :** రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు సూర్యోదయం(సహర్) నుంచి స్యూర్యాస్తమయం(ఇఫ్తార్)వరకూ ఉపవాసముంటారు. 30 రోజుల పాటు కొనసాగే ఈ ఉపవాసాలను మూడు భాగాలుగా విభజించారు. మొదటి పది రోజులను రెహమత్(దేవుడి వరం) అని, రెండో పది రోజులను ఫిరత్ (పాపవిమోచన) అని, మూడవ పది రోజుల్లో దీక్ష చేయడం వల్ల నరకం నుంచి విముక్తి లభిస్తుందని ఖురాన్ చెబుతోంది. నెలంతా ముస్లింలు రోజూ (ఉపవాస దీక్ష) చేపట్టిన అనంతరం రంజాన్ పండగ చేసుకుంటారు. ఇందులో భాగంగా నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉండేందుకు మిస్వాక్ (ఓ రకం చెట్టు బెరడు)తో పళ్లు శుభ్ర పరచుకుంటారు. రోజంతా అల్లాహ్ నామాన్ని జనించేందుకు తస్బీ (జపమాల) ఈ నెలలో మరింత ఎక్కువగా వినియోగిస్తారు.

**దీక్ష :** రోజూ(ఉపవాసదీక్ష) అచరించేందుకు తెల్లవారుజామున 3 గంటలకు మేల్కొని స్నానమాచరించి " సహర్'కు సిద్ధమవుతారు. ఇందులో భాగంగా వంటలు చేసి, 4 గంటల్లోగా భోజనాలు పూర్తిచేస్తారు. **ఫజర్ :** తెల్లవారుజామున 4.30 నుండి 5 గంటల లోపు(సూర్యోదయం) చేసే నమాజ్. అనంతరం ఖురాన్ పఠిస్తారు. కార్య క్రమాలు చేసుకుంటారు. వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇతరత్రా రంగాలకు చెందిన వారు తమ పనుల్లో నిమగ్నవుతారు. **జొహర్ :** మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటన్నరలోపు చేపట్టే నమాజ్. నమాజ్ పూర్తయిన తర్వాత ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనంతో సాయంత్రం వరకు గడుపుతారు. గృహిణులు నమాజ్ తరువాత ఖురాన్ పఠనం అనంతరం ఇఫ్తార్ వంకాలు, రాత్రి భోజనాల తయారీలో నిమగ్నమవుతారు. **అసర్ :** సాయంత్రం 4నుంచి5 గంటల లోపు చేపట్టే నమాజ్. సంధ్యా సమయానికి ముందు చేపట్టే అసర్, తెల్లవారుజామున ఫజర్ నమాజ్‌లు చేపడితే మరింత పుణ్యం ఉంటుందని ప్రతీతి, ఇందుకోసం అయా వేళల్లో ఎక్కువ సేపు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. నమాజ్ ముగిసిన తర్వాత మసీదులు, ఇళ్లల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు చేస్తారు.

**సూర్యాస్తమయం.. ఇఫ్తార్ :** సాయంత్రం 6.50 గంటల తర్వాత(అయా ప్రాంతంలో సూర్యాస్తమయ సమయాన్ని బట్టి) ఇఫ్తార్ నిర్వహిస్తారు. రంజాన్‌లో ఉపవాసం చేపట్టిన వారు దీక్ష విరమణ చేసే సమయాన్ని ఇఫ్తార్ అంటారు. ఈ సమయంలో పలు రకాల ఫలాలు, పానీయాలు, సీ వ్రట్లతో దీక్ష విరమిస్తారు. ఇందులో ఖరూజీరకానికి మొదటి ప్రాధన్యం, ఉమ్మడి కుటుంబాలున్న ఇళ్లల్లో చిన్నా, పెద్దల సందడితో ఇఫ్తార్ విందులు పండగను తలపిస్తాయి. మసీదుల్లో గోధమనూకతో చేసిన జావను అందజేస్తారు. శరీరానికి తక్షణ శక్తినిస్తుందని, జీర్ణక్రియకు ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతారు. సుమారు పావుగంలో ఇఫ్తార్ పూర్తి చేస్తారు. **ఇషా :** రాత్రి 8.30 గంటల తర్వాత చేపట్టే నమాజ్. అనంతరం రంజాన్‌లో నిర్వహించే ప్రత్యేక "తరావీ" నమాజ్‌కు సిద్ధమవుతారు. ఖురాన్ గ్రంథంలో(30 అధ్యాయాలు) ఒక్కోరోజు ఒక్కో అధ్యాం తో చేపట్టే నమాజ్. ఇసా నమాజ్ తర్వాత చేసే ఈ నమాజ్‌తో చాలా పుణ్యం చేకూరుతుందని ఖురాన్‌లో పేర్కొన్నట్టు మత పెద్దలు చెబుతారు

# రైతు క్షేమమే సీఎం జగన్ ధ్యేయం

### మంత్రి వెంకట నాగేశ్వరరావు

మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్తః రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని మహాలక్ష్మి కోల్డ్ స్టోరేజీ వద్ద నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పోటీల్లో ఆదివారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సేద్యపు విభాగపు ఎడ్ల పోటీలు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పశుపోషకులు ఆర్థికంగా రాణించేందుకు ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకొని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వైసీపీలో సముచితస్థానం దక్కుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించుకోవాలని మంత్రి అన్నారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. మంచి నాయకుడు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అని కొనియాడారు. ఇటువంటి నాయకుడు దొరకడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, వైసీపీ యుజవన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పోలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






మాచర్లలో ఆదివారం రాత్రి జాతీయస్థాయి ఒంగోలు గిత్తల బలప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి వెంకట నాగేశ్వరరావు, మాచర్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే పిఆర్కే తదితరులు

## అవినీతి చిట్టాకు ఆధారాలతో వచ్చా : ఎమ్మెల్యే 'నంబూరు'

అమరావతి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : తనపై అవినీతి ఆరోపణలు చేసిన వాళ్ళు అమరావతిలో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. చెప్పినట్టుగానే ఆదివారం ఉదయం అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అవినీతి చిట్టా తీసుకువచ్చానని..దమ్ముంటే చర్చకు రావాలని పిలువునిచ్చారు.



కొమ్మాల పాటికి దమ్ముంటే చర్చకు ఒక్కరే రావాలని.. తాను కూడా కార్యకర్తలను పంపించి వేస్తానని స్పష్టం చేశారు. ఒక దశలో కార్యకర్తలు ఆందో ళన చెందకుండా సంయమనం పాటించాలని కోరారు. టిడిపి పాలనలో ఉచిత ఇసుక పేరుతో వందల కోట్లు దోచుకు న్నారని ఆ కోట్లన్నీ కొమ్మాలపాటి ఖాతాలోకి వెళ్ళాయన్నారు. సదావర్తి భూముల స్కామ్ కూడా టిడిపి పాలనలోనే జరిగిందని గుర్తు చేశారు. పేకాట క్లబ్‌లు, క్రికెట్ బెట్టింగులు వంటి మాఫియా కార్యకలాపాలన్నీ కొమ్మాలపాటి హయాంలోనే జరిగాయని తన వద్ద అన్ని ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. టిడిపి హయాంలో తీసిన అక్రమ ఇసుక గుంతల్లో పడి 28 మంది మరణించారన్నారు. అప్పుడు వారు తీసిన గుంతల్లోనే ఇటీవల ఇద్దరు యువకులు కూడా మరణించారన్నారు. ఇసుకకు తనకు ఎలాంటి సంబంధం లేదని..ఇసుక ద్వారా సొమ్ము నేరుగా ప్రభుత్వానికే వెళ్తోందని...దాంట్లో తాను అవినీతి ఎలా చేస్తానని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల రూపంలో పెదకూరపాడు నియోజకవర్గంలో 1370 కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. 650 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎప్పుడో కన్నా లక్ష్మీనారాయణ హయాంలో అనుమతి వచ్చినా కనీసం పాలిటెక్నిక్ కాలేజ్ కట్టలేకపోయారని విమర్శించారు. తాను ఏడాదిలోనే కాలేజీ నిర్మించానని మాదిపాడు వద్ద కృష్ణానది వద్ద బ్రిడ్జి పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. స్వయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. ఆరా ్భటంగా రాజధాని ప్రకటించారని కానీ కనీసం అమరావతి నుంచి తుళ్ళూరు ప్రాంతానికి రోడ్డు కూడా వేయలేకపోయారని విమర్శించారు. తాను పెద్దమద్దూరు వద్ద బ్రిడ్జితో పాటు అమరావతి - తుళ్ళూరు రోడ్డు వేయిస్తున్నానని చెప్పారు. వైకాపా వారు రౌడీయిజం చేస్తున్నారంటున్న కొమ్మాలపాటికి ఆధారాలతో సమాధానం ఇచ్చారు. టిడిపి హయాంలో కేవలం 21 రౌడీషీట్లు వేశామన్నారు. టిడిపి హయాంలో 31 హత్యలు జరిగాయని. అన్ని అక్రమాలు చేసి ఇప్పుడు బహిరంగ చర్చకు రాలేక పారిపోయారని విమర్శించారు.

## 'కొమ్మాలపాటి' అరెస్ట్ అక్రమం : తెదేపా నేతల ధ్వజం

క్రోసూరు (పల్నాడుజిల్లా) ఏప్రిల్ 9 ప్రభాతవార్త : వైకాపా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేస్తున్న ఇసుక అక్రమ దందాని ప్రశ్నించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను అక్రమంగా




అరెస్ట్ చేయడం అన్యాయమని తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు కోట నాగసుధీర్, నరసరావుపేట నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావులు అన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇసుక అక్రమ దందాను నిర్వహిస్తూ పిల్లల జీవితాలతో శంకరరావు ఆటలాడుతున్నారని ఆరోపించారు. వైకాపా నేతలు చెప్పిందే పోలీసులకు వేదం లా మారిందన్నారు. ఎమ్మెల్యే శంకరరావు అవినీతితో ఆ పార్టీ నేతలే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమరలింగేశ్వరస్వామి సాక్షిగా శంకరరావు అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. స్వామివారి సన్నిధిలో చర్చకు వస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను, పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని కూడా ఖండిస్తున్నామన్నారు. శ్రీధర్‌ను వెంటనే విడుదల చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు.

### శ్రీధర్ అరెస్ట్ దుర్మార్గం:

వైకాపా అక్రమాలను వెలికితీసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి వెన్నా వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని వైకాపా నేతలు దోచుకుంటుంటే అందరూ చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఇసుక దొంగలను వదిలి టిడిపి నేతలను అరెస్ట్ చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి చూస్తే పోలీసులే ఇసుకమాఫియాను ప్రోత్సహిస్తున్నట్లుగా అర్థమవుతుందన్నారు. వెంటనే శ్రీధర్‌ను పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### అమరావతిలో అక్రమ తవ్వకాలను నిరూపిస్తాం : 'కొమ్మాలపాటి'



క్రోసూరు (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 9. ప్రభాత వార్త : అమరావతిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అక్రమంగా చేస్తున్న ఇసుక తవ్వకాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్ అన్నారు. నాటి టిడిపి పాలనపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇసుక దోపిడి, మట్టి మాఫియా, ఇళ్ళ నిర్మాణంపై కూడా అవినీతిని నిరూపిస్తామన్నారు. నాకు నీతి నిజాయితీ ఉంది..మా నాయకుడికి పారదర్శకత ఉంది..మేం ఎక్కడా అవినీతికి పాల్పడలేదు. అవినీతిపై ఆధారాలతో చర్చకు వస్తున్నా..దమ్ముంటే మాపై ఎమ్మెల్యే శంకరరావు చేస్తున్న ఆరోపణలపై ఆధారాలు చూపించాలని కొమ్మాలపాటి శ్రీధర్ సవాల్ విసిరారు.

## వైద్య ఆరోగ్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్,ఎమ్మెల్యే ముస్తఫా అన్నారు.జగనన్న సంక్షేమ నవోత్సవాల్లో భాగంగా వైద్య సంస్కరణలపై ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయలో జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ వై షేక్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర ్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేనిదని చెప్పారు.దేశానికే ఓ రోల్ మోడల్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఇళ్ళ వద్దకే నాణ్యమైన ఉచిత వైద్యంతో పాటు,ఉచిత మందులు ఇవ్వడం చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు.ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించకుండా నిర్వీర్యం చేసిందనీ,వైసీపీ ప్రభుత్వం వచ్చాక 3252వివిధ రకాల జబ్బులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత చికత్సలు అందుబాటులోనికి తెచ్చి,పాత బకాయిలను సైతం క్లియర్ చేశారని గుర్తుచేశారు.108,104 సేవలకు నూతన వాహనాలతోపాటు మరిన్ని నిధులు కేటాయించడం జరిగింది.జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ వై షేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశవర్కర్లకు రూ.3వేల నుంచి రూ.10వేల వరకు వేతనాలు పెంచడమే కాక,పట్టణ ప్రాంతాల్లో 560 అర్బన్ పిహెచ్‌సిలు ఏర్పాటుచేసి, నియామకాలను పూర్తి చేశారని వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి 2500జనాభాకు ఓ ఆరోగ్యకేంద్రం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే అని గర్వంగా చెప్పగలమన్నారు.చంద్రబాబు 5ఏళ్ళలో వైద్యరంగంలో రూ.8వేల కోట్లు ఖర్చుచేస్తే,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య,ఆరోగ్య రంగానికి రూ.18వేల కోట్లు ఖర్చు చేశారని డాక్టర్ వై షేక్ తెలిపారు.అనంతరం 100మంది డాక్టర్లు వైసీపీలో చేరారు డాక్టర్ ్స బాలకృష్ణ, రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, ఆయేషా,రాజా,కోటేశ్వరరావు,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పురస్కార గ్రహీత బ్రహ్మయ్యకు సత్కారం

గుంటూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ప్రతినిధి: సీనియర్ జర్నలిస్టు అన్నవరపు బ్రహ్మయ్యకు తెలంగాణలోని శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం ప్రదానం చేయటంపట్ల ఎపి బిసి సంక్షేమ సంఘం నేతలు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం



విజయవాడలోని గుంటుపల్లి ఉమామహేశ్వరరావు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మయ్యను ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, రాష్ట్ర బిసి సీనియర్ నేతలు దాలిపర్తి ధన్వంతరి, ఎపి బిసి సంక్షేమ సంఘం సీనియర్ ఉపాధ్యక్షుడు మార్కాపురం కనకారావు, జనరల్ సెక్రటరీ మేక వెంకటేశ్వరరావు, విజయవాడ అధ్యక్షుడు చందు తదితర ప్రముఖులు అభినందించి సత్కరించారు.. కార్యక్రమంలో సంఘ ప్రముఖులు పి.రామ్మోహన్‌రావు, ఆర్ బ్రహ్మేశ్వరరావు, చెరుకుపల్లి రమణ, కె.సుధాకర్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపాలనకు ఇదే సాక్ష్యం: మహ్మద్ నశీర్

### 'తూర్పు' ఎమ్మెల్యే ముస్తఫాకు నశీర్ 'సెల్ఫీఛాలెంజ్'





గుంటూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వపాలన తీరును విమర్శిస్తూ గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ ఆదివారం 'సెల్ఫీ ఛాలెంజ్ 'చేశారు.ఈమేరకు ఆయన ప్రకటనచేశారు.. గతంలో తెదేపా ప్రభుత్వ పాలనలో పాతగుంటూరు పోలీసు స్టేషన్‌ను ఆధునిక హంగులతో మోడల్ స్టేషన్‌గా నిర్మించి స్వయంగా నాటి సిఎం చంద్రబాబు ప్రారంభించారని గుర్తుచేశారు.అయితే ఇవాళ్ల వైకాపా ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి ఏం జరిగిందో అందరికీ తేటతెల్లమైందని అన్నారు. గుంటూరు నగరంలోనే పరిశీలిస్తే.. ఇక్కడ కొత్తపేట పోలీసుస్టేషన్ నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందన్నారు. నిర్మాణానికి ఒక ఇటుకను కూడ పేర్చలేదని దుయ్యబట్టారు. మేరకు కొత్తపేట పోలీసుస్టేషన్ నిర్మాణం ప్రదేశం వద్ద సెల్ఫీ తీసుకుని స్థానిక ఎమ్మెల్యే ముస్తఫాకు 'సెల్ఫీఛాలెంజ్' విసిరారు.


**ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్**
(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
హెడ్ ఆఫీస్: 27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్‌పేట, విజయవాడ-520002.
ఫోన్: 81067 30028, 9491815197
APCOB

ARC No.104/SOD/Vij/2020 dt.11.02.2021 EP No.1335/915/12/Vij-2021

**బహిరంగ వేలము**

(డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార సంఘములు, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు)

డిక్రీదారు బ్యాంకు: ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, చెంచుపేట బ్రాంచి, గుంటూరు జిల్లా
తీర్పు ఋణగ్రస్తులు : శ్రీమతి కొర్లపాటి పార్వతి

పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తుల నుండి బకాయి మొత్తం తేది.30.06.2021 నాటికి రూ.12,16,499.14 పై (అక్షరాల పన్నెండు లక్షల పదహారు వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తులు చెల్లించకపోయినందున ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తులు APCOB బ్రాంచి, చెంచుపేట బ్రాంచి, గుంటూరు జిల్లా ఆవరణములో ఉ॥ గం॥ 11.30 ని.లకు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

స్థిరాస్తుల వివరములు

| బకాయిదారు పేరు/ చిరునామా | ప్రాంతము/ మండలం | సర్వే నెం. విస్తీర్ణము | సరిహద్దులు | వేలము తేది సమయం | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| శ్రీమతి కొర్లపాటి పార్వతి | నేలపాడు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా | 311, ప్లాట్ నెం.61 & 62 405 చ॥గ॥లు విస్తీర్ణం అమ్మకం దస్తావేజు నెం & తేది 3815/2010, తేది.24.05.2010 | ఉత్తరం : తుమ్మలపెంట సూర్యం యొక్క భూమి 57'-0", దక్షిణం : షేక్ యూసుబ్‌కు ఉత్తరం స్థలం యొక్క ప్లాట్ నెం.63 57'-0", తూర్పు : 30'-0" వెడల్పు ఉమ్మడి బజార్ 64'-0", పడమర : ప్లాట్ నెం.80, 79 ఖాళీ స్థలం 64'-0" | 17-04-2023 | రూ. 10,000/- మాత్రమే |

పైన తెలుపబడిన స్థిరాస్తుల బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు ధరావత్తు రూపేణా చూపబడిన మొత్తము రూ.10,000/-లు నగదు రూపముగా సేల్ ఆఫీసర్, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, వేలము ముందురోజు కాని లేదా వేలము రోజు ఉ॥ గం॥ 11.00 లకు జమ చేయవలయును.

గమనిక :
1. వేలములో నిర్ణయించిన పాట మొత్తములో 15% వెనువెంటనే సేల్ ఆఫీసర్ ఖాతాలో జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన ధరావత్తు తిరిగి ఇవ్వబడదు.
2. మిగిలిన సొమ్ము పాట తేది నుండి 15 రోజులలోగా జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన మొత్తము సొమ్ము తిరిగి ఇవ్వబడదు.
3. పాటదారుడు పాట సొమ్ము మొత్తముతో పాటు రాష్ట్ర ప్రభుత్వము వారు నిర్ణయించిన స్టాంపు డ్యూటీని కూడా జమచేయవలెను.
4. పై విధముగా చెల్లించని యెడల మళ్ళీ తిరిగి బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. దీనికి అగు ఖర్చులకు మరియు ఏర్పడే ఇబ్బందులకు మొదటి పాటదారుడే బాధ్యత వహించవలెను.
5. వేలములో పాల్గొన్నవారు ఇతరుల తరపున అయితే వారి నుంచి వ్రాత పూర్వకముగా ఒక ఆమోదిత ఉత్తరమును దాఖలు చేయవలెను. లేని యెడల వేలము తిరస్కరించబడును.
6. వేలము తేది నుంచి 30 రోజుల తర్వాత, సేల్ కన్ఫర్మేషన్ సర్టిఫికేట్ రిజిస్ట్రారు గారిచే జారీ చేయబడును.
7. అత్యధిక పాటదారుడు మినహా ధరావత్తు సొమ్మును మిగతా పాటదారులందరికీ పాట అనంతరము అనగా సా॥ గం.5.00 లకు తిరిగి ఇవ్వబడును.
8. వేలము ఏ నిమిషములోనైనను ఎట్టి కారణము తెలుపకుండా నిలిపివేయుటకు, వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు సేల్ ఆఫీసర్ గారికి సర్వహక్కులు గలవు.
9. బకాయి దారుడు పాట ముందురోజు సూర్యాస్తమయము లోపల తన ఋణమును పూర్తి పరిష్కారము కావించినచో పాట నిలిపి వేయబడును. ఆసక్తి కలిగిన పాటదారులు ఇతర వివరములకు సేల్ ఆఫీసర్, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్ పేట, విజయవాడ. (ఫోన్: 94918 15197 వారి కార్యాలయ సమయములో సంప్రదించవచ్చును.)

స్థలము : విజయవాడ
తేది : 10.04.2023

సం/- సేల్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్/ఓ.యస్.డి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్ పేట, విజయవాడ-520002

## సనా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సేవాకార్యక్రమాలు అభినందనీయం: డాక్టర్ 'కందిమళ్ల'

చిలకలూరిపేట,ఏప్రిల్ 9,ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ మాసం పురస్క రించుకొని లక్కీరోడ్‌లైన్స్ అధినేత, సనా ముస్లిం వెల్ఫేర్ సంస్థ అధ్యక్షుడు మహ్మద్ యూసప్ అలీ చేస్తున్న సేవా కార్య క్రమాలు అభినంద నీయ యని ఓయాసిస్ స్వ చ్ఛందసేవాసంస్థ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మె ల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ అన్నారు. ఆదివారం రంజాన్ సందర్భంగా లక్కీరోడ్‌లైన్స్ అధినేత మహ్మద్ యూసఫ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణమహల్ సెంటర్‌లో ఉన్న వారి నివాసంలో భారీ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిధిగా డాక్టర్ కందిమళ్ల జయమ్మ పాల్గొని ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ రంజాన్ సందర్బంగా మహ్మద్ యూసప్ కుటుంబసభ్యులు జకాత్‌సొమ్ము చెల్లింపులో భాగంగా 500మంది నిరుపేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేపట్టారని, అదేవిధంగా 100మంది ముస్లిం కుటుంబాలకు ఆర్ధిక సహాయం, పేదరికంలో ఉండికూడా ఎవ్వరిని చేయిచాచని ముస్లిం కుటుంబాలకు వారి ఇంటివద్దకు వెల్లి ఆర్ధిక సహాయం అందించినట్లు తెలిపారు. రంజాన్ సందర్బంగా పేదలకు ఆదుకోవడం పట్ల మహ్మద్ యూసఫ్‌ను వారి కుటుంబసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూసఫ్‌అలీ భార్య కరీమా, కుమారుడు డాక్టర్ మోహమ్మద్ బాసిత్, కుటుంబ సభ్యులు అబ్దుల్‌రహీం, భాను, అస్మియా, షాజియా, రహమాన్, షబీరున్, ఓయాసిస్ సంస్ద సభ్యులు కరణం విజయలక్ష్మి, మారెళ్ల ఇందిర,యం రాజ్యలక్ష్మి, లక్కీరోడ్ లైన్స్ సిబ్బంది ముజీబ్, ఆనందరావు, మరియు సనా సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం జగన్, మంత్రి రజనీకి ముస్లిం పెద్దలు ధన్యవాదాలు

చిలకలూరిపేట,ఏప్రిల్ 9,ప్రభాతవార్త: పట్టణంలోని హుదా సొసైటి బిల్డింగ్‌లో ఆదివారం ముస్లిం మత పెద్దలు, నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుతగా ముఖ్యమంత్రి జగ్మోహన్‌రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఈనెల 6వ తేదీన జరిగిన ఫ్యామిలిడాక్టర్



వైద్య విధానం ప్రారంభోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సూచనల మేరకు ముస్లిం ఖబరస్దాన్ నిమిత్తం3ఎకరాల భూమిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేటాయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ముస్లింలకు గతంలో మంత్రి విడదల రజిని రెండు ఎకరాలు తన సొంత సొమ్ముతో కొనుగోలు చేసి ఇచ్చారని, మరో మూడు ఎకరాలు ముఖ్యమంత్రి చేత ఇప్పిస్తున్నారని మొత్తం ముస్లింలకు ఐదు ఎకరాలు కేటాయించడం హర్షణీయమన్నారు. అప్పట్లో అడగకుండానే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత రాజశేఖరరెడ్డి ఇచ్చారని, అదే అడుగుజాడలలో తనయుడు నడవటం ముస్లిం ప్రజల పట్ల వారికి ఉన్న అభిమానమన్నారు. రాబోయే రోజులలో జరగనున్న ఎన్నికలలో వైసిపికి అందరం అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మాజీ కౌన్సిలర్ సయ్యద్ బషీర్, పఠాన్ అబ్బాస్, బ్యార్నినగర్ బడే, మాజీ వైస్ చైర్మన్ వేటపాలెం సుభాని, వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, పట్టణ మైనారిటి అధ్యక్షడు బేరింగ్ మౌలాలి, సంచారజాతుల డైరక్టర్ దరియావలి, అలీమియా, కౌన్సిలర్లు ఈసుబ్‌అలీ, మస్తాన్‌వలి, కరిముల్లా, పెద్దలు అంజుమన్ కమిటి జాన్‌పీరా, షేక్ జిలాని, పఠాన్ మస్తాన్‌వలి, సయ్యద్ జమీర్, షేక్ ఖాజావలి, ఆర్కెబాజీ, అలీ, షేక్ సైదా, షేక్ వలి, సిరాజ్ అహ్మద్,మరియు మత పెద్దలు పాల్గొన్నారు.

## చిరుమామిళ్లలో రూరల్ సిఐ 'పల్లె నిద్ర'

నాదెండ్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఎస్‌పి రవిశంకర్‌రెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో రూరల్ సిఐ వై అచ్చయ్య, ఎస్‌ఐ భాస్కర్‌లు శనివారం




రాత్రి పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా రూరల్ సిఐ వై అచ్చయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు మండలంలో శాంతి భద్రతల దృష్ట్యా సమస్యలు తెలుసుకునేందుకు పల్లె నిద్ర కార్య క్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల ఎస్‌ఐ ఆవుల భాస్కర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో 'జగనన్న మా భవిష్యత్తు'



యడ్లపాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అదివారం రాత్రి మండల జెపిఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు అధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వెళ్లి తమ ప్రభుత్వ హయాంలో వారికి జరిగిన మేలును గురించి చర్చించి, ప్రభుత్వ సంక్షేమ పధకాలు మరింత విస్తృతంగా కావాలంటే మళ్లీ జగనన్నను సిఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. తిమ్మాపురం గ్రామ అధ్యక్షులు రావూరి చిన్న వెంకటేశ్వర్లు, పావులూరి వాసు, సచివాలయ కన్వీనర్ ముద్దన మల్లయ్య, ముప్పాళ్ళ జయరావు, దండా సాంబశివరావు, నాగల మృత్యుంజయ, రావూరి రామారావు, అలవాల వీరారెడ్డి, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



యడ్లపాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : క్రీస్తు జీవితాన్ని శిలువపై అయన మరణాన్ని, సమాధి నుంచి పునరుత్థానం చెందడాన్ని జాప్రకంగా చేసుకొనే అతి ముఖ్యమైన పవిత్ర దినం. యేసు పునరుత్దానం క్రీస్తుని శక్తివంతమైన దైవకుమారునిగా నిలిపింది. దేవుడు ఈ ప్రపంచాన్ని న్యాయబద్ధంగా నిర్ణయిస్తాడనుటకు ఇది ఋజువుగా చెప్పబడిందని తెలుపుతున్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం, యడ్లపాడు గ్రామాలలోని పురాతన లూథరన్ చర్చిలలో అదివారం తెల్లవారుజాము నుండే ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామాలలోని చిన చర్చిలను సుందరంగా విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. ఉదయం నుండే ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.

# పల్నాడు జిల్లా వార్త



## పేకాట, గంజాయి అమ్మకాల్లో తెదేపా నేతల పాత్ర నిజమైంది : ఎమ్మెల్యే



నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేకాట శిబిరాలు నిర్వహిస్తూ అమాయకులను దోచుకుంటుంది టిడిపి నాయకులని అదే విధంగా గంజాయి అమ్మకాలను ఏపితో పాటు తెలంగాణలోనూ విక్రయించేది టిడిపివారేనని సాక్షాలతో సహా అరెస్టులు జరిగాయని ఎమె మ్మల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం జగనన్నమాభవిష్యత్తు అనే కార్యక్రమాన్ని 20వ వార్డులో నిర్వహించారు. పార్టీ నాయకులు, వార్డు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళారు. ప్రభుత్వం నుండి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసరావుపేట టిడిపి నాయకులు గంజాయి, పేకాట నిర్వహిస్తూ పోలీసులు సాక్షాలతో పట్టుకొని అరెస్ట్ చేసి కేసులు పెట్టడం జరిగిందన్నారు. మళ్ళీ ఆ పార్టీ నాయకులే అధికారపార్టీపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టిడ్కో ఇళ్ళవద్దకు వెళ్ళి ఫోటోలకు ఫోజులిచ్చిన టిడిపి నాయకులు చెప్పినవన్నీ పచ్చి అబద్దాలన్నారు. అస్తవ్యస్థంగా, అసంపూర్తిగా డంపింగ్‌యార్డు పక్కన 1500 ఇళ్ళు నిర్మాణాలు ప్రారంభించి టిడిపి వదిలివేసిందన్నారు. కరోనా తర్వాత వైకాపా ప్రభుత్వం డంపింగ్‌యార్డును అక్కడి నుండి తొలగించి రూ.10 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, మౌలిక వసతులు కల్పించామన్నారు. మరో రూ.4 కోట్లతో 14 ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ నిర్మించి తమ ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. జగనన్న కాలనీలలో 3 వేలకు పైగా ఇళ్ళు నిర్మాణంలో వేగంగా పూర్తవుతున్నాయన్నారు. అక్కడకు వెళ్ళి సెల్ఫీలు దిగాలన్నారు. రోజుకో అబద్దం, పూటకొక విష ప్రచారాలు చేసి ప్రభుత్వంపై నింధలు వేయడం టిడిపికి అలవాటుగా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.

### మసీదుల్లో ఎమ్మెల్యే ప్రార్థనలు



నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం పట్టణంలో పర్యటించారు. బరంపేట మదీనా మసీదులో, గుంటూరురోడ్డులోని పెద్ద మసీదులోనూ ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో పాల్గొన్నారు. బరంపేట మసీదుకు తన సొంత నిధులను రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా పట్టణంలోని ఇతర మసీదులకు మౌళిక వసతులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ముస్లిం మతపెద్దలు, పార్టీ నాయకులు ఖాజావలి, యార్డు ఛైర్మన్ హనీఫ్ పాల్గొన్నారు.

### ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ...

ఈస్టర్ పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి క్రైస్తవ సోదరులకు తెలియజేశారు. ఈస్టర్ పండుగను జరుపుకుంటున్న క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలను తెలియజేశారు. జీసెస్ మరణాన్ని జయించి తిరిగి లేచిన శుభదినం ఈస్టర్ పండుగ అని అన్నారు. ప్రపంచమంతా దివ్య వెలుగులతో కాంతులు విరాజిల్లిన రోజు అన్నారు. ఆయన ఆశీర్వాదాలు ప్రతి కుటుంబానికి లభించాలని, అందరికీ ప్రేమ, శాంతి లభించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆకాంక్షించారు.

### నరసరావుపేట గొప్ప కళాకారులకు నిలయం



నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రంగా ఏర్పడిన నరసరావుపేట గొప్ప కళాకారులకు, కొవులకు నిలయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక టౌన్‌హాల్లో మాతృశ్రీ రాజేశ్వరి నృత్య కళాశాల రజతోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులను, కళాశాలలో శిక్షణ పొంది నృత్య ప్రదర్శనలు, పోటీలలో రాణిస్తున్న వారిని ఘనంగా సత్కరించారు. కళాశాల నిర్వాహకులు డప్పు శ్రీను కుటుంబసభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## జగన్ పాలనలో అభివృద్ధి 20 ఏళ్ళు వెనక్కి వెళ్లింది : జివి




వినుకొండ,ఏప్రిల్9,ప్రభాతవార్త: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సర్వ నాశనమై 20ఏళ్ళు వెనక్కి వెళ్లిందని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. మండలంలోని నరగాయపాలెం గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీ.వీ పాల్గొని గ్రామంలోని ప్రతి వీధిలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. మండలంలో నెలకొన్న సమస్యలు తీర్చడంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమె మ్మల్యే బొల్లా విఫలమైయ్యారన్నారు. తెదేపాకు ప్రజలు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆకుమల్ల ఖాసిం, రామబ్రహ్మం, కర్నాటి వెంకటరెడ్డి, మాదినేని ఆంజనేయులు, వజ్రాల కృష్ణారెడ్డి, ముత్తినేని ఏడుకొండలు, మాదాల కృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 'మా భవిష్యత్-మా నమ్మకం నీవే జగనన్న'కు విశేష స్పందన



నూజెండ్ల,ఏప్రిల్9,ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిల్లోని గ్రామాలు పుచ్చనూతల, ములకలూరు, మారెళ్ళవారిపలెం, రవ్వారం, రాముడుపాలెం తండా తదితర గ్రామాల్లో మండల వైకాపా నాయకులు, గృహసారధులు, వాలంటీర్లు మా భవిష్యత్-మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి వైకాపా సంక్షేమ పథకాలు వివరించారు. ప్రభుత్వం పనితీరుపై మద్దతు కోరుతూ స్టిక్కర్లు అంటించారు. నూజెండ్ల మండల సచివాలయాల కన్వీనర్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి రవ్వారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. గడప గడపకు ఘన స్వాగతం పలుకుతూ వైకాపాకు పెద్ద ఎత్తున అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యంగా పని చేస్తున్నారని భవిష్యత్‌లో కూడా సంక్షేమ పథకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మంచి పాలన చేస్తున్న జగనన్నకు ప్రజలు అండగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో విజయం వైకాపాదే అన్నారు. కార్యక్రమంలో వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, సర్పంచ్ మూడావత్ శ్రావణి నాగరాజు, కాలయ్య, సుబ్బారావు, వెంకటరెడ్డి, సొసైటీ ఛైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, ములకలూరు సర్పంచ్ కంచర్ల బాబు, వైకాపా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవనం గడపాలి

### -నరసరావుపేట డిఎస్పీ విజయ్ భాస్కర్‌రావు



ఈపూరు,ఏప్రిల్9,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రశాంత జీవనాన్ని గడపాలని నర్సరావుపేట డిఎస్పీ సిహెచ్ విజయ్‌భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కూడళ్ళ వద్ద ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశానికి లోనై ఘర్షణలు, తగాదాలకు వెళ్ళకుండా ప్రశాంత జీవనం గడపాలని చెప్పారు. సమస్య ఉంటే పోలీసుల సమక్షంలో సామరస్యంగా పరిష్కరిం చుకోవాలన్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి స్థాయికి తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో వినుకొండ రూరల్ సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ విప్పర్ల వెంకట్రావు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 146 జీవో ప్రకారం ఎన్ఎస్‌పి స్థలంలో నిర్మాణాలు జరగాలి

**మల్టిబుల్ కాంప్లెక్స్ నిర్మాణానికి వ్యతిరేకం**
**నేడు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన: జివి వెల్లడి**

వినుకొండ,ఏప్రిల్9, ప్రభాతవార్త: భావితరాలను దృష్టిలో ఉంచుకొని ఎన్ఎస్‌పి స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలకు తెదేపా హయాంలో తీసుకొచ్చిన జీవో 146 ప్రకారం నిర్మాణాలు జరగాలని అయితే ప్రస్తుతం నిర్మించబోతున్న మల్టీప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్ నింర్మాణాలను టీడీపీ వ్యతిరేస్తుందని జిల్లా



తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమె మ్మల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ తెదేపా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. తన హయాంలో 21.22 ఎకరాలు ఎన్ఎస్‌పి స్థలాన్ని ప్రజా ప్రయోజనార్థం మున్సిపాలిటికి అప్పగించడం జరిగిందన్నారు. షాదీఖానా, ఆడిటోరియం, పార్కు, స్టేడియం,టిటిడి కళ్యాణ మండపం, మార్కెట్,, షాపింగ్ కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. నేడు స్థానిక వైకాపా ఎమ్మెల్యే బొల్లా జీవోకు వ్యతిరేకంగా ఇష్టారీతిగా వ్యవహిస్తున్నారని విమర్శించారు. మల్టిపుల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పేరుతో రూ.14 లక్షలు గుడ్‌విల్ వసూలుకు మున్సిపాలిటి దోపిడికి సిద్ధమైనట్లు దీన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. స్వార్ధానికి మున్సిపల్ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సమావేశంలో తెదేపా నాయకులు పి.వి సురేష్‌బాబు, సౌదాగర్‌జానీ, పత్తి పూర్ణ, షమీమ్, మురళీకృష్ణయాదవ్, నాగరాజు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎన్ఎస్‌పిలో చేపట్టబోయే నిర్మాణాలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి'

వినుకొండ,ఏప్రిల్9,ప్రభాతవార్త: ఎన్ఎస్‌పి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలతో పాటు ప్రభుత్వ ఆఫీసులు కూడా నిర్మించాలని సీపీఎం నాయకులు కె. హనుమంతరెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌పి స్థలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు



చేసి ప్రజలకు ఉపయోగకరంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. చిరు వ్యాపారులకు షాపులు కేటాయించాలని చెప్పారు. వీటి విషయమై ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఒక్క సారి కూడా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయక పోవడాన్ని తప్పుబట్టారు. ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు,చేపల మార్కెట్, రైతు బజారు, ఆడిటోరియం తదితర నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఘనంగా పట్టాభి రామస్వామి ఆలయ వార్షికోత్సవం



వినుకొండ,ఏప్రిల్9,ప్రభాతవార్త: స్థానిక పట్టాభి రామస్వామి దేవాలయం 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామనవమి 16వ రోజు సందర్భంగా స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పూజారి బాల, ఉపాధ్యక్షులు నరసింహారావు, సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'మృత్యుంజయుడు క్రీస్తు'



దుర్గి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : మృత్యుంజయుడు ఏసుక్రీస్తని దుర్గి ఎఈయల్‌సి చర్చి ఫాస్టర్ రెవ.రంజిత కుమార్ అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని చర్చిలో జరిగిన ఆరాధన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీస్తు సందేశాన్ని అందించారు. లోక పాపములను మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల ఏసేనని ఆయనకి ఏవరూ చాటిరారన్నారు. ఎందరో దేవుళ్ళు, దేవతలు మరణించారు గానీ తిరిగి లేచినవారు ఏసు తప్ప ఏవరూ లేరన్నారు. క్రైస్తవ సోదరులు ప్రార్థన శక్తి కలిగి క్రీస్తు మార్గంలో పయనించాలన్నారు. బైబిల్ క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్లు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీభర్గులేశ్వరా సేవా ట్రస్టు చలివేంద్రం సేవలు



తెనాలి, ఏఫ్రియల్ 9, ప్రభాత వార్త : పాదచారులకు వేసవి తాపాన్ని తగ్గించి చల్లదానిన్న ఇచ్చే మినరల్ వాటర్‌తో పాటుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం శ్రీభర్గులేశ్వరా సేవా ట్రస్టు వారు గాంధీచౌక్‌లో నిర్వహించారు. పాదచారులకు వేసవి ఎండ తీవ్రతను నియంత్రించే విధంగా మజ్జిగ పంపిణీ చేశారు. అదే విధంగా చలువచేసే తాటి ముంజులను పంపిణీ చేశారు. వేసవి కాలమంతా కూడా తమ సంస్థ ద్వారా స్వచ్ఛందంగా చలివేంద్ర సేవలను కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నం ఉమామహేశ్వరరావు, ముదిగొండ సాయిప్రచేత్, కోనేరు వేణుగోపాల్, గుమ్మడి శ్రీనివాస్, చేకూరి కుమార్‌రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## గ్రామ దేవతల ఆరాధన శ్రేయస్కరం: 'కిలారి'



పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: గ్రామ దేవతల ఆరాధన చేయడం శ్రేయస్కరమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక 25 వార్డులో పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ మండల, పట్టణ జెసిఎస్ కన్వీనర్లు భవనం వంశీరెడ్డి, అమిరినేని సాంబశివరావు, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, దేగల శ్రీరామమూర్తి, నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేసేవారికి పదవులు కొత్తకాదు: సామాజిక వేత్త కాసా రామశ్రీను



పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: క్రమశిక్షణ, నిబద్ధత, రాజీపడక పోవడం,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం వంటి గుణాలు ఉన్న వ్యక్తులకు పదవులు కొత్తేమీ కాదని, అందుకు నిదర్శనమే నూతనంగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన ఆకుల వెంకటేశ్వరరావు అని సామాజిక వేత్త, చిరంజీవి యువత నాయకుడు కాసా రామశ్రీను అన్నారు. స్థానిక తెలగపాలెంలో ఆకుల వెంకటేశ్వరరావు సన్మాన, సత్కార సభ జరిగింది. సభలో సామాజిక వేత్త కాసా రామశ్రీను మాట్లాడుతూ మనం కోరుకొన్నప్పుడు అవకాశాలు రావని, అవకాశం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతే మళ్ళీ అవకాశాలు వస్తాయనే నమ్మకం కూడా లేదన్నారు. ఆకుల వెంకటేశ్వరరావు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే ఉన్నారని, పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. చిరంజీవియువత తెనాలి నాయకుడు కుర్రా శ్రీను మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా పదవి అలంకరించిన ఆకుల వెంకటేశ్వరరావు పదవి వన్నె తెచ్చే విధంగా పాలన అందిస్తారన్నారు. రైతుల ప్రయోజనాల కోసం శ్రమించాలని, అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర వ్వర్తించి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటేశ్వరరావును వివిధ సుగంధ ద్రవ్యాలతో తయారు చేయించిన, అతి ఖరీదైన గజమాలతో సత్కరించారు. వట్టిప్రోలు రంగా రావు, దేగల శ్రీరామమూర్తి, అమిరినేని సాంబశివరావు, ఆకుల చిన వెంకటేశ్వరరావు, ఆకుల రామమోహన్, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లికి నరేంద్రకుమార్ ప్రత్యేక పూజలు



పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మతల్లి కొలుపులు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదివారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. లోకము మొత్తం సుఖశాంతులతో ఉండాలని, ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలని అమ్మవారిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గణిపిశెట్టి రామకృష్ణ, గుడిపాటి కాళేశ్వరరావు, మొవ్వా వెంకటకృష్ణ, తన్నీరు మురళీకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, నాగరాజు, చందు ఢిల్లీబాబు, హరిప్రసాద్, ఉగ్రనరసింహారావు, గుడిపాటి శివసత్యనారాయణ, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు భరోసా కల్పించిన ఏకైక సిఎం జగన్: 'అమిరినేని'



పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను 98శాతం నెరవేర్చి మా నమ్మకం నువ్వే జగన్ అనే భరోసా ప్రజల్లో కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని జెఎసి పట్టణ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 25 వార్డులో వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమిరినేని మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని, అందువల్లే ప్రజానీకం అంతా మళ్ళీ జగన్మోహనరెడ్డి రావాలని కోరుకొంటున్నారన్నారు. వట్టిప్రోలు రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పథకాలను ఏ విధంగా అందిస్తున్నారో అదే రీతిలో నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందిస్తూ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రజల మన్ననలను అందుకొంటున్నారన్నారు. ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యే కిలారిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటి యజమానుల కోరిక మేరకు స్టిక్కర్లను అంటించారు. వార్డు నాయకులు షేక్ వలిబాష, చంద్రం, కొసనా నాగమల్లేశ్వరరి, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలోని క్రైస్తవ సోదరసోదరీమణులు





ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన రోజునే ఈస్టర్ పర్వదినంగా జరుపుకొంటారని పలువురు ఫాస్టర్లు వివరించారు. క్రీస్తు సూచించిన మార్గం అనుసరణీయం, ఆచరణీయమని పేర్కొన్నారు. మండల పరిధిలోని తాళ్ళపాలెం చర్చిలో ఫాదర్ మట్టికోయ మరియదాసు దేవుని వాక్యాన్ని వినిపించారు. ఈస్టర్ పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.





**లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు:** ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆరెమండ, కొండముది, ములుకుదురు గ్రామాల్లోని తెలుగు బాప్టిస్ట్ చర్చి పెద్దలకు శీతల పానీయాలను అంజేశారు. ఈ కార్యక్రమంలో కె.కృపారావు, ఎ.రమేష్, ఎ.కామేశ్వరరావు, డాక్టర్ పి.చిట్టిబాబు ఆయా గ్రామాల సంఘపెద్దలు పాల్గొన్నారు.

## రాజేశ్వరరావు సేవలు మరువలేనివి: 'ఆరేటి'



పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు సేవలు మరువలేనివని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక కార్యాలయంలో చంద్రరాజేశ్వరరావు 29వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు వేల ఎకరాలను భూ పోరాటం ద్వారా పంచిన ఘనత చంద్ర రాజేశ్వరరావుదన్నారు. ఎఐటియుసి జిల్లా కన్వీనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రాజేశ్వరరావు మన దేశ పేద ప్రజలకు, కార్మిక వర్గానికి ఎనలేని సేవలందించారన్నారు. తొలుత రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జంపని గోవిందరాజు, ఏడుకొండలు, చారి, శ్రీరాములు, సీతారామయ్య, పాటిబండ్ల డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలపై పెంపుపై నేడు తెదేపా ఆధ్వర్యంలో నిరసన

పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఈ నెల 10వ తేదీ ఉదయం 9గంటలకు విద్యుత్ సబ్ స్టేషన వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతుందని టిడిపి పట్టణ, మండలాధ్యక్షులు పఠాన్ అహమ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొంటారని, ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, పట్టణంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసి సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని వారు కోరారు.

## పోలేరమ్మ దేవాలయంలో అన్నసంతర్పణ మహోత్సవం



బాపట్ల.ఏప్రిల్ 9,ప్రభాతవార్త : బాపట్ల లో వేంచేసి యున్న గ్రామ అధిష్టాన దేవత పోలేరమ్మ దేవస్థానంలో అధివారం అన్న సంతర్పణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి భక్తులు,అలయ అభివృద్ధి కమిటి చైర్మన్ అద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అభివృద్ధి కమిటి చైర్మన్ తిమ్మన శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ అన్నసంతర్పణ మహోత్సవ కార్యక్రమంలో సుమారు 8వేల మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారన్నారు. ప్రతి ఏడాది కొండపాటూరు తిరునాళ్లకు ముందు అధివారం నాడు అన్నసంతర్పణ నిర్వహించటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా భావన్నారాయణస్వామి బ్రహోత్సవాల సందర్భంగా చక్రస్నానం ఉత్సవానికి పోలేరమ్మ తల్లి దేవస్దానం సారెను సమర్పించటం కూడా జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి అలయాన్ని అనుసందానం చేసుకుని వివిధ అద్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. భక్తులు అమ్మవారికి ప్రసాదించిన చీరలను మురికి వాడలలోని ప్రజలకు ఉచితంగా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల నాగేశ్వరరావు,మానం అధినారాయణ,కల్లి శ్రీనివాసరావు,నరాలశెట్టి కృష్ణమూర్తి,బొమ్మిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ అర్గనైజేషన్

బాపట్ల.ఏప్రిల్ 9,ప్రభాతవార్త : అపదలో ఉన్నవారికి సేవ సహాయాన్ని అందించటంలో ఫ్రెండ్స్ యూత్ అర్గనైజేషన్ ముందంజలో ఉంటుందని ఫ్రెండ్‌యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అద్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు



తెలిపారు. పట్టణంలోని ఇటీవల పరంజామ మీద నుంచి జారి పడిని తాపి వర్కర్ అయ్యప్ప కుంటుంబానికి యూత్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో అదివారం ఆర్ధిక సహాయాన్ని అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో తాపి పని చేసుకునే ఉమ్మారెడ్డి సరోజిని కాలనీకి చెందిన కార్మికుడు అయ్యప్ప పరంజామ మీద పనిచేస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో పక్కటెముకలు విరిగి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. గత నెల రోజులుగా పని లేకపోవడం కారణంగా ఆర్ధిక ఇబ్బ ఒదులు పడుతున్న బాదిత కుటుంబానికి తమ అర్గనైజేషన్ ద్వారా రూ.5వేలు ఆర్ధిక సహాయాన్ని అందించామన్నారు. కార్మికులు పనిచేసే సందర్భాల్లో జాగ్రత్త వహించాలన్నారు. సంబందిత మేస్త్రీలు కూలీలకు అవరసమైన పరికరాలను అందుబాటులో ఉంచి వారిని బాధ్యతగా చూసుకోవాలన్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి బాధితులని మరింతగా అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి,ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్బారావు,ట్రెజరర్ సువర్ణరాజు,సభ్యులు నరాలశెట్టి నాగరాజు,విన్నకోట శ్రీనివాసరావు,బీమా కోటేశ్వరరావు,తదితరులు పాలష్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం

బాపట్ల.ఏప్రిల్ 9,ప్రభాతవార్త : బాపట్ల మండల పరిదిలోని నాగరాజు కాలవ లో గుర్తు తెలియని మహిళ మృతదేహం అదివారం లభ్యమైంది.రూరల్ ఎస్ఐ వెంకట ప్రసాద్ తెలిపిన సమాచారం మేరకు బాపట్ల మండలం నందిరాజుతోటు గ్రామం వద్దగల నాగరాజు కాలువలో గుర్తు తెలియని మహిళ మృత దేహం ఉన్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈమేరకు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా మహిళ మోహం బాగా ఉబ్బిపోయిఉందన్నారు. వంటి మీద జాకెట్,లంగా మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. మహిళ మృతదేహాన్ని కాలువలో నుంచి బయటకు తీసి గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేశామన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టమ్ నిమిత్త ం మృతదేహాన్ని ఏరియావైద్యశాలకు తరలించినట్లు అయన తెలిపారు.

## 'అగ్నిప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి'



కర్లపాలెం.ఏప్రిల్ 9,ప్రభాతవార్త : వేసవి కాలంలో ఆగ్ని ప్రమాదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్లపాలెం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పోలీస్‌రావు తెలిపారు. మండల పరిదిలోని దిండివారిపాలెం లక్కిరాజు కాలనీలో జరిగిని ఆగ్ని ప్రమాద బాధితులకు అదివారం ఆయన నిత్యవసర సరుకులను పంపిణి చేశారు.ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఆగ్ని ప్రమాదం లో సర్వం కోల్పోయిన అడ్డూరి రమణమ్మకు రెడ్‌క్రాస్ తరుపున చేయూతను అందించామన్నారు. అపదలో ఉన్న వారిని ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా సహాకారం అందించాలన్నారు. బాదితులకు తాత్కాలికంగా గుడారానికి అవసరమైన మెటీరియల్,నిత్యవసరాల సామగ్రిని అందించామన్నారు. ఈ కార్యక్రమాన్ని రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణభట్టు అదేశాలను అనుసరించి నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు ఓబ్బ్యా, పాల్గొన్నారు.

## పునరుద్ధానుడైన ఏసుక్రీస్తు



రేపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : సర్వ మానవాళి పాపపరిహారార్ధం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి శిలువపై రక్తం చిందించి మరణించి మూడవ దినమున క్రీస్తు పునరుద్దాను డైనారని ఏఇఎల్‌సి చర్చి పాస్టర్ అబ్రహం బిషప్ డాక్టర్ ఇమ్మానియేల్ రబ్బ అన్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని క్రైస్తవ దేవాలయాల్లో క్రీస్తు పునరుద్దానం సందేశాలు భక్తులకు





తెలియజేశారు. తెల్లవారు జామున క్రైస్తవులు వారి పితరుల సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏసుక్రీసు సర్వ మానవాళి పాపపరిహారార్ధం శిలువపై రక్తం చిందించి మరణించి సమాధి చేయబడి మూడవ దినమున పునరుద్దానుడయ్యారని సందేశం అందజేశారు. గత 46 రోజులుగా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉంటూ బైబులును ధ్యానించారు. ఈ సందర్భంగా రాజ్యసభసభ్యులు మోపిదేవి వెంకటరమణారావు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్ర రాజేశ్వరరావుకు ఘననివాళి



తెనాలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : వృత్తిపరంగా వైద్య సేవలు చేస్తూ ప్రవృత్తిపరంగా కమ్యూనిస్టు భావజాలం పట్ల ఆసక్తిని పెంచుకుని తన జీవితకాలం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ఆస్తులను సైతం త్యాగం చేసిన పోరాట యోధుడు చంద్రరాజేశ్వరరావు నేటితరం యువతకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కమ్యూనిస్టు పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక గాంధీనగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తదితర నాయకులు చంద్రరాజేశ్వరరావు చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి పెంచలయ్య మాట్లాడుతూ ఈనెల 10నుండి మూడు రోజల పాటు రాష్ట్ర ప్రజానాట్య మండలి, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కళాకారుల శిక్షణా శిబిరాన్ని బుర్రిపాలెం రోడ్డులోగల పట్టణ రంగస్థల కళాకారుల భవనంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజానాట్య మండలి నాయకులు గని, సిపిఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, పట్టణ కార్యదర్శి సాయి, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, పట్టణ కార్యదర్శి బిల్లా రాజేష్, సహాయ కార్యదర్శి కుంభా రవితేజ, కోశాధికారి పొట్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 'పాపుల రక్షణకు శిలువు మరణాన్ని జయించిన క్రీస్తు'



తెనాలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :పాపుల రక్షణకు క్రీస్తు ఏసు తన రక్తాన్ని శిలువపై చించింది వారి కోసమే తిరిగి మరణాన్ని జయించారని ఆ మహానీయుని స్మరించుకుంటూ ఈస్టర్ వేడుకలు జరుపుకుంటున్న అందరికి శుభాకాంక్షలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ క్రైస్తవ సంఘీయులకు అభినందనలు తెలిపారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని పలు ప్రాంతాల్లోని చర్చిల్లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు. బోసురోడ్డులోని టౌన్‌చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో శివకుమార్ క్రైస్తవ సోదరులకు తమ అభినందనలు తెలిపారు. మండలంలోని నందివెలుగు గ్రామం జాషువా నగర్‌లోని ఇమ్మానియేలు ప్రార్థనా గోపురంలో రెవరెండ్ భానుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు. ఐతానగర్ లింగారావు తెలుగు బాపిస్టు చర్చిలో నిర్వహించిన ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్దనల్లో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని క్రీస్తు బోధలలోని ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల దైవజనులు ఎమ్మెల్యే శివకుమార్ సేవలను ప్రశంశిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## 'అల్లా ఆశీస్సులు లభించాలనే సంకల్పమే రంజాన్'



తెనాలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : రంజాన్ ఉపవాస దీక్షలు ప్రాధాన్యత క్రమంలో సంఘీయుల్లోని పేద వారికి సైతం పండుగ చేసుకునే సౌలభ్యం కల్పించడమేనని ఆ దిశగా మహమ్మద్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు అందించే సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండలం లోని తేలప్రోలు గ్రామంలో మహ్మద్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు ఆర్థిక సహాయం, నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమానుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి మాట్లాడుతూ తనతో పాటు తన సంఘీయ పేద వారు కూడా రంజాన్ పండుగను జరుపుకుని అల్లా ఆశీస్సులు పొందాలని మంచి సంకల్పంతో మహ్మద్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, పలువురు తెలుగుదేశం నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## పౌరాణిక నటుడు తోట బసవయ్యకు ఎన్టీఆర్ పురస్కారం



తెనాలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : శకపురుషుడు శత జయంతి మహోత్స వాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ప్రజా జీవితంలో ఎన్టీఆర్ పారదర్శకత అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. వసుధ బసవేశ్వరరావు, చందు సాయిబాబులు వక్తలుగా ప్రసంగించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని విధానంగా మల్చుకుని ప్రజా జీవితంలో ఎన్టీఆర్ అనుసరించిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికి చిరస్థాయిగా నిలిచిపోయే అంశాలని వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పౌరాణిక రంగస్థల నటులు తోట బసవయ్యను ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, యం.రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, పావులూరి శ్రీనివాసరావు, వెనిగళ్ళ ప్రసాద్, చింతలపూడి శ్రీనివాసరావు, ఆరాధ్యుల ఆదినారాయణ, డాంగే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కవి 'ఆళ్ల'కు శ్రీశ్రీ జయంతి సాహితీ సత్కారం

తెనాలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని



పండిట్ నెహ్రూ బస్సు డిపో నందు గల కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం నిర్వహించిన యుగకర్త మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా శ్రీశ్రీ జీవిత చరిత్రపై నిర్వహించిన కవి సమ్మేళనంలో తెనాలికి చెందిన కవి, రచయిత, వృత్తిపరంగా ఆర్టీసి కండెక్టరు అయినటు వంటి ఆళ్ళ నాగేశ్వరరావు కవి సమ్మేళనం లో పాల్గొని శ్రీశ్రీ పిలుపు అనే శీర్షికతో స్వీయ కవితా పఠనం చేసి శ్రీశ్రీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ తరపున ఆళ్ళ నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఎస్.కుమార్, ఆంధ్రాఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, పినాకిని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు తదితరులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పాదచారులకు మజ్జిగ పంపిణీ ముదావహం: వన్‌టౌన్ సిఐ



తెనాలి, ఏప్రిల్ ప్రభాతవార్త : వేసవిలో రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని పాదచారులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయాలనే సంకల్పం అభినందనీయమని ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ అ న్నారు. స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్‌లో అన్నదాత సుఖీభవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిఐ చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ప్రారంభ సందర్భంలో పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా అన్నదాత సుఖీభవ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలను నిర్వాహకులు వివరించారు. కరోనా సమయంలో అన్నదాన సేవలకు ఇచ్చిన ప్రాధాన్యతను తెలియజేస్తూ ఈ వేసవిలో రెండు నెలల పాటు పాదచారులకు మినరల్ వాటర్‌తో పాటుగా ప్రతి రోజు మజ్జిగ కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్రా శ్రీనివాస్, ఈదర పూర్ణచంద్, జెట్టి శివరామకృష్ణప్రసాద్, ఎ.ఆంజనేయులు, కె.శ్రీనివాస్, రాచకొండ మురళీకృష్ణ, నారాయణరావు ముద్దాబత్తుని రమణయ్య, శివలింగేశ్వర భక్త బృందం సేవా సమితి నిర్వాహకులు కుర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఉష్ణోగ్రతలు..ప్రజలకు సేదదీరుస్తున్న చల్లనిపానీయాలు

కొల్లిపర,ప్రభాతవార్త: ఈ ఏడాది మార్చి నెల వచ్చీరాగానే ప్రజలకు వేసవి తాపం మొదలైంది...ఎండలు మండుతున్నాయి...ప్రజలు ఎండ తాపం తీర్చుకునేందుకు చల్లని పానియాలపై దృష్టిసారించారు. శీతలపానియాలైన కొబ్బరిబొండాలు,మజ్జిగ,కూల్‌డ్రింక్‌లకు గిరాకీ పెరిగింది.కూల్‌డ్రింక్స్ అమ్మే షాపులు కూడా కిటకిటలాడుతున్నాయి.ఇదే అదునుగా బావించిన కూల్‌డ్రింక్స్ అమ్మే దుకాణాదారులు కొన్ని గ్రామాల్లో ఒక్కసారే ధరలు పెంచేసారు.కొల్లిపరలో మాత్రం కొబ్బరిబొండాలు షాపులు ఎక్కువుగా పెట్టి పోటీలు పడి బాటిల్ కొబ్బరినీళ్ళు రూ.90 రూపాయలు అమ్మితే,కొందరు మాత్రం బాటిల్ రూ.80 రూపాయలుకు అమ్ముతున్నారు.దుకాణాదారులు ధరలు ఎంత పెంచినప్పటికీ ఎండతాపానికి ఆగలేక చల్లని పానియాలపైనే ప్రజలు మొగ్గుచూపుతున్నారు.ఇక పోతే దుకాణాదారులు కూల్‌డ్రింక్స్ ధరలు గత నెలలో కంటే ఈ నెలలో ప్రతి లీటరు సీసాకు రెండు రూపాయలు పెంచారు.కొబ్బరి బొండాలు దూర ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు వస్తాయని దుకాణాదారులు నాలుగైదు షాపులు కలసి లోడ్ దించుకుంటున్నారు.పుచ్చకాయలు గత ఏడాది కాయ రూ.90 పలికితే ఈ ఏడాది రూ.150 కు పెంచేసారు.అయినప్పటికీ పుచ్చకాయలపై ఇష్టంతో ప్రజలు ఎగబడీమరీ తింటున్నారు.ముక్క రూ.10 లు అమ్ముతున్నారు.ఇదిలా ఉంటే సాయంత్రం సమయానికి వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవటంతో చల్లదనంతో ప్రజలు కొంత సేదతీరుతున్నారు.ఏదైనప్పటికీ ప్రజల అవసరాలను





గుర్తించిన కూల్‌డ్రింక్స్ యజమానులు ఎక్కువ ధరలకు అమ్మి ప్రజల జేబులను ఖాళీచేస్తున్నారు.ప్రజలకు ఎండతాపం తీర్చుకోవాలంటే కొబ్బరిబొండాలు,మజ్జిగ,కూల్‌డ్రింక్,లస్సీలు వాడక తప్పటం లేదు....

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీవీ



వినుకొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని దేవుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని సట్టు బజారులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీ.వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ప్రారంభించారు. ఆరోగ్యం, ఆయుస్సు, సంపద సంవృద్ధిగా దేవుడు కలుగజేయాలని ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి: రూరల్ సిఐ



నూజెండ్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: గ్రామాల్లో ప్రజలు వివాదాలకు, ఘర్షణలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం గడపాలని రూరల్ సీఐ రమేష్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న వివాదాలకు క్షణికావేశాలకు గురి కావద్దన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



పెదకూరపాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు గ్రామంలో అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు మంగళవాయిద్యాల నడుమున అయోధ్యస్వామి విగ్రహానికి భక్తులచే పంచామృత అభిషేకాలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజతో ప్రారంభించి హోమాలు రుద్రాభిషేకాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులచే ఓంసాయి నాథ జై అయోధ్యస్వామిజీ అంటూ భజన వలి నిర్వహించి శిరిడిసాయినాథ గురుచరిత్ర పారాయణం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ సభ్యులు తాటి కోటేశ్వరమ్మ, రామకృష్ణ, స్వతంత్ర భారతి సుబ్బారావు, వెంకయ్య, సీతారామలక్ష్మీదేవి సాయి ప్రత్యేక అలంకరణలు అయోధ్యస్వామి కృపకు పాత్రులయ్యారు.

## పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు : మునగోటి



పెదకూరపాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ అగ్ర నాయకుడు పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు అని పెదకూరపాడు నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్ళూరు బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ కార్యాలయం వద్ద ఆదివారం చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఐ సీనియర్ నేత చల్లపల్లి పానయ్య రాజేశ్వరరావు చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డ రాజు, బెజ్జం వసంతరావు, పద్మారావు, వెంకట్రావు, శివారెడ్డి, షేక్.ఆదమ్‌షఫీ, బాజీ, దేవసహాయం, జొన్నపాల కోటేశ్వరరావు, ఆటో వర్కర్స్ నాయకులు షేక్.సుభాని పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ వేడుకలు



పెదకూరపాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మండలంలో ఈస్టర్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు నిర్వహించారు. పెదకూరపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఫాస్టర్ రాజేంద్ర కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పునరుద్ధానుడైన ఏసుక్రీస్తు సిలువలో మరణించి మూడవ రోజున తిరిగి లేచి ప్రజల మధ్యకు వచ్చారని ఆయన అన్నారు. లూథరమ్ చర్చ్, హోసన్నా ప్రార్థనా మందిరం, ముగ్గురు రాజుల దేవాలయం, ఫెలోషిప్ మందిరాలలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అమరావతి మేజర్ కి వెంటనే నీటిని విడుదల చేయాలి



పెదకూరపాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : పెదకూరపాడు మండలంలోని కొన్ని గ్రామాల్లో కాలువల్లో నీరు రాక మిరప పంట ఎండిపోయే పరిస్థితి నెలకొంది. కొంచం రేటు ఉండడం వలన రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టినమూలంగా ఈ సంవత్సరం పైరు ఇప్పుడు కూడా పచ్చికాయలతో ఏపుగా ఉంది. ఈ సమయంలో కాలువలకు నీరు ఆపడం వలన పైరు ఎండిపోయి మిరప రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. కావున అధికారులు స్పందించి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. లేని యెడల మా నాయకులు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌తో చర్చించి రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 'ఇంటింటికీ భాజపా - గ్రామ గ్రామానికి ఓబిసి'



మంగళగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : మంగళగిరి భారతీయ జనతా పార్టీ పట్టణ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో "ఇంటింటికి బిజేపి – గ్రామ గ్రామానికి ఓబిసి" కార్య క్రమంలో భాగంగా మంగళగిరి పట్టణంలోని 5,6వార్డుల్లో జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ ఇంటి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించి అందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ బిజేపి సీనియర్ నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్ర తుల్లిమిల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: పట్టణంలోని వార్డుల్లో అభివృద్ధే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో





ఆదివారం నిర్వహించిన మా భవిష్యత్తు నువ్వే జగన్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖా మంత్రి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి పాల్గొన్నారు. పట్టణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముందెన్నడూ లేని విధంగా వైసీపీ అధికారం చేపట్టాక పట్టణాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని మంత్రి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా చర్యలు తీసుకోవడం ఎంతో హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, నేతలకు ఆదర్శంగా నిలిచారి కొనియాడారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలంతా వైసీపీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. ముందుగా వీరు పట్టణంలోని చెన్నకేశవస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి



మాచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ అన్నపూర్ణేశ్వరి అమ్మవారు ఎంతో మహిమ గల తల్లిగా చెప్పారు. పట్టణంతోపాటు పల్లెల్లోనూ ఆధ్యాత్మిక చింతన వెల్లివిరియాలన్నారు. ప్రజలంతా ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని ప్రశాంతమైన జీవితం గడపాలన్నారు. అనంతరం ఆలయంలో నిత్యన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. నిత్యన్నదాన కార్యక్రమానికి తన వంతుగా రూ. 2.16 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే పీఆర్కేను దుశ్శాలువలతో సన్మానించారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## పట్టణంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : పట్టణంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని వివిధ వార్డుల్లో నిర్వహించారు. 10వ వార్డులో మాజీ ఫ్లోర్‌లీడర్ మాగులూరి రమణారెడ్డి నాయకత్వంలో మా భవిష్యత్తు నువ్వే జగనన్న...మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాగులూరి రమణారెడ్డితో పాటు వార్డు పెద్దలు బోయిన సుబ్బారావు, మేజర్ బిఎస్‌ఆర్‌కె రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి తిరోగమనం : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : రాష్ట్రం అభివృద్ధి తిరోగమనంలో ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక 32వ వార్డులో ఆదివారం ఆయన పర్యటించారు. ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఆయన సమర్థతను, విజన్‌ను చూసి అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి లేదన్నారు. కొత్త కంపెనీలు రాలేదని తెలిపారు. ఉన్న కంపెనీలు సైతం వెళ్ళిపోయాయని తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపించాలని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

## అలవాలలో చర్చికి బోరింగ్ పంపు ఏర్పాటు

రొంపిచర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మండలంలోని అలవాల గ్రామంలోని చర్చికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తన సొంత నిధులతో బోరింగ్ ఏర్పాటు చేశారు. ఈస్టర్ పండుగ రోజున క్రైస్తవ సోదరులకు సంతోషాన్ని కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. బోరింగ్ పంపు ఏర్పాటుతో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేశారు. సమాజంలోని తోటి వారికి సహాయం చేయడమే ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశమని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. బోరింగ్ పంపు ఏర్పాటు చేసిన డాక్టర్ అరవింద్‌బాబుకు ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

## సువర్ణ కుటీర్ నూతన ప్రాజెక్ట్ ప్రారంభం



నరసరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : నూతన ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు రఘుబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు మర్రి సత్యనారాయణ, జి.రాంబాబు, కడియాల రమేష్, ఆదినారాయణ, సింగం యోగాంజనేయశర్మ, కనుమూరి బాజీచౌదరి, నాతాని వెంకటేశ్వర్లు, కోమటినేని నాసరయ్య, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవరావు, అఖిలేష్ పాల్గొన్నారు.

## ఏసయ్యా..మళ్ళీ రావయ్యా...



కొల్లిపర, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మీ కోసమే మా నిరీక్షణ..మీ కోసమే మా ప్రార్థన...ఇది ఆదివారం క్రైస్తవుల ఆవేదన..కన్నీటి ఆరాధన..ఏసు పునర్ధానం పండుగ సందర్భంగా క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో ప్రభువును ఆరాదిస్తూ ఈస్టర్ పండుగను మండలంలో చర్చిల్లో ఘనంగా జరుపుకున్నారు. ఒకో చర్చిలో ఒక్కో పాస్టరు ప్రార్థనలు చేసారు. పాస్టర్లు చర్చీలలో ఈస్టర్ పండుగ విశిష్టత గురించి భక్తులకు వివరించారు. రాత్రి పొద్దుపోయే వరకు క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు గీతాలు చర్చిల్లోనే ఆలపిస్తూ గడిపారు. మండలంలోని కొల్లిపర, తూములూరు, అన్నవరం, శివలూరు, అత్తోట, కుంచవరం, దంతలూరు, మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం, వల్లభాపురం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో క్రైస్తవులు ఈస్టర్ పండుగను చర్చిల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## 'జవ్వాజి' దంపతులకు వైవి సత్కారం



సత్తెనపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి రామ్మోహన్‌రావు దంపతులకు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జవ్వాజి రామ్మోహన్‌రావు దంపతులను వై.వి.ఆంజనేయులు పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివారావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు దోగిపర్తి సత్యనారాయణ, కమిటీ సభ్యులు పెరుమాళ్ళ శంకర్, చేపూరి నాగేశ్వరరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, ఐనవోలు రామచంద్రరావు, కన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్షులు శింగరి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## గద్దె చలమయ్యను కలిసిన వై.వి.



సత్తెనపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గ సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు గద్దె చలమయ్యను మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల చలమయ్య స్వగృహంలో కలిసి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమకాలీన రాజకీయాలపై కొద్దిసేపు ముచ్చటించారు. భవిష్యత్తులో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సమిష్టి ఉద్యమాలకు కేంద్ర, రాష్ట్ర నాయకత్వాలు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యమాలకు తెలుగుదేశంపార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వై.వి.ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో వై.వి.ఆంజనేయులు వెంట ముప్పాళ్ళ మాజీ ఎంపిపి పచ్చల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'వార్డు నిద్ర'



సత్తెనపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : పట్టణంలోని 1,2 వార్డుల పరిధిలోని రంగాకాలనీలో వార్డు నిద్ర కార్యక్రమాన్ని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పట్టణ సి.ఐ. యు.శోభన్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో సి.ఐ.శోభన్‌బాబుతో పాటు ఎస్.ఐ. రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏ సమస్య వచ్చినా ఫ్రెండ్‌లీ పోలీసింగ్ విధానాన్ని అందరూ అలవాటు చేసుకోవాలన్నారు. వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## కోమటినేని నాగేశ్వరరావుకు నివాళి



సత్తెనపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మండలంలోని పెదమక్కెన గ్రామానికి చెందిన తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు తండ్రి కోమటినేని నాగేశ్వరరావు పెద్ద కర్మ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించినవారిలో గుర్రం నాగ పూర్ణచంద్రరావు, కన్యదార వసంతరావు తదితరులు ఉన్నారు.

## అల్లా అందరినీ చల్లగా చూడాలి: డాక్టర్ 'చల్లగుండ్ల'



మాచవరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: అల్లా అందరినీ చల్లగా చూడాలని డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పిన్నెల్లిలో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ముస్లింలకు ఇఫ్తార్ విందును నిర్వహించారు. శ్రీనివాస్ చేతుల మీదగా ఈ విందును ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం నూరానియా మార్కస్ మసీదులో ఉపవాస దీక్షను విరమింపజేయించి మిఠాయిలు పంచారు. డాక్టర్ శ్రీనివాస్‌ను ముస్లిం పెద్దలు ఘనంగా సన్మానించారు. డాక్టర్ రావిపాటి వెంకటేశ్వర్లు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



### ఆశ్రమ మరమ్మతులకు రూ. 20 వేల అందజేత

పిన్నెల్లి గ్రామంలోని అమ్మ వికలాంగుల ఆశ్రమం మరమ్మతులకు గురి కావడంతో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ రూ. 20 వేలను ఆర్థికసాయంగా అందించారు. ఈ నగదును ఆశ్రమ నిర్వాహకురాలు మస్తాన్‌బికి అందించారు. ఆశ్రమ నిర్వాహకులు, దివ్యాంగులు శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెంటచింతలలో చలివేంద్రం ఏర్పాటు



రెంటచింతల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మండల కేంద్రమైన రెంటచింతల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఆదివారం రైమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బైరెడ్డి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బైరెడ్డి రంగారెడ్డి, మనమళ్లు లింగారెడ్డి, శ్యాంసుందరరెడ్డిలు చలివేంద్రం ఏర్పాటు చేశారు. దేవరపల్లి వెంకటరమణ, యర్రమరెడ్డి వెళాంగిణి రాజారెడ్డి, పూజల వెంకట్రామయ్య, ఉమా సైదారెడ్డి, దొండేటి వెంకటేశ్వరరెడ్డి, దేవిరెడ్డి నారపరెడ్డి, కంది సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'పేదల అభ్యున్నతికి చంద్ర రాజేశ్వరరావు కృషి'



కారంపూడి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. ఆదివారం మండల కేంద్రమై కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలో చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. సూరె హనుమంతురావు, శ్రీనివాస రావు, చెన్నయ్య, ఇందూరి శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

### ఘనంగా ఈస్టర్

కారంపూడి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ద్వేషం, అసూయ, దౌర్జన్యం, హింస కన్నా శాంతి, ప్రేమ, క్షమాపణలే సమున్నతమైనవని ఏసుక్రీస్తు తన జీవితం, మరణం, పునరుద్ధాణం ద్వారా రుజువైందని పలువురు చర్చి ఫాదర్లు అన్నారు. మండలంలోని కారంపూడి, ఒప్పిచర్ల, చింతపల్లి, పేటసన్నిగండ్ల తదితర గ్రామాల్లో ఈస్టర్ పండుగను క్రైస్తవులు జరుపుకున్నారు. క్రీస్తు సంఘం, లూథర్ చర్చి, తెలుగు బాప్తిస్టు చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## ఏపి గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకై దరఖాస్తులు

విజయపురిసౌత్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నిర్వహించబడు గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంగాచార్యులు ఆదివారం తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 24వతేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు మే 20వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని వివరించారు.

## అత్యాచారం కేసులో నిందితుని అరెస్టు

పెదనందిపాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని గోగులమూడి గ్రామంలో ఈనెల 6వ తేది పెదనందిపాడు పోలీస్టేషన్ నందు మానసిక స్థితి సరిగాలేని మహిళపై అత్యాచారం జరిపిన కేసులో ప్రత్తిపాడు సీఐ ఎం.వెంకట సుబ్బారావు దర్యాప్తు చేస్తూ ముద్దాయి అయినా కారంపూడి లక్ష్మీ సుబ్బారావు అను అతని ప్రత్తిపాడు సిఐ అబ్బినేనిగుంట పాలెం అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం బాపట్ల అడిషనల్ జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి అన్నామణి 14రోజులు రిమాండ్ విధించి గుంటూరు సబ్ జైల్‌కి తరలించినట్లు తెలిపారు.

## 11నుండి ఎల్‌విఆర్ క్లబ్‌లో విశేష కార్యక్రమాలు

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : స్థానిక కైకాల సత్యనారాయణ, తమ్మారెడ్డి చలపతిరావు కళా ప్రాంగణం, ఎల్‌విఆర్ క్లబ్ రీడింగ్‌రూమ్ వేదికగా వైష్ణవి ఫిలిమ్స్, కళావిపంచి, హైదరాబాద్, గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి, గుంటూరు, ఎన్‌టిఆర్ కళాపరిషత్, గుంటూరు సంయుక్త నిర్వహణలో ఏప్రిల్ 11నుంచి 17వ తేది వరకు అనేక విశేష కార్యక్రమాల్లో వైకె నాగేశ్వరరావు ద్వితీయ నాటకోత్సవాలు, డాక్టర్ కె.విశ్వనాథ్ కళాంజలి, పద్మశ్రీ అల్లురామలింగయ్య శతజయంతి ఉత్సవం, హీరో కృష్ణ మెమోరియల్ పురస్కారాల ప్రధానం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. మంగళవారం, బుధవారం వైకె నాగేశ్వరరావు ద్వితీయ నాటకోత్సవాల్లో రెండు నాటికలు, గురువారం అధ్యక్షులు పాలకొల్లు కళాపరిషత్, మేడికొండ శ్రీనివాసరావుకు వైకె నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారం, కళాంజలి వారి రైతే రాజు నాటిక, శుక్రవారం ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ చే తెలుగు గజల్ గానలహరి కార్యక్రమం అభినందన సత్కారాలు, శనివారం ఎన్టీఆర్ శతజయంతి చతుర్థ సంబరాల్లో కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్‌కి కళాంజలిలో శ్రీసాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు నాట్యాచార్య డాక్టర్ కాజా సుబ్రహ్మణ్యం శిష్యబృందం కూచిపూడి నృత్యం, డాక్టర్ కె.విశ్వనాథ్ రంగ స్థల పురస్కార ప్రధానం, ఆదివారం పద్మశ్రీ అల్లురామలింగయ్య శతజయంతి ఉత్సవంలో అల్లురామలింగయ్య ఆత్మీయ పురస్కారాన్ని ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు కు మరియు రంగస్థల పురస్కారాలు, హ్యూమర్ క్లబ్ గుంటూరు వారి హాస్యవల్లరి ఉంటాయన్నారు. సోమవారం హీరో కృష్ణ ఆత్మీయ పురస్కారం, రంగస్థల పురస్కారాలు అనంతరం హీరో కృష్ణ వస్తాడు నా రాజు ఈరోజు మ్యూజికల్ నైట్, అల్పాహార విందుతో కార్యక్రమాలు ముగుస్తాయని కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్ తెలిపారు. సమావేశంలో బొప్పన నరసింహారావు, డి.తిరుమలేశ్వరరావు, జివిజి శంకర్, జి.మల్లికార్జునరావు పాల్గొన్నారు. అనేకమంది ప్రముఖులు, అధికారులు, కళాభిమానులు, కళాపోషకులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే, అభిమానులు కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ఫేక్ న్యూస్ కట్టడికి నిబంధనల సవరణకు యత్నం



కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** తప్పుడు వార్తలను కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వంప్రయత్నిస్తోందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఫేక్ న్యూస్ గుర్తించేలా ప్రస్తుతమున్న నిబంధనలను సవరించేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. నిబంధనలను అమలు చేయడానికి ముందు అనేక చర్చలు జరగాల్సి ఉన్నట్టున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రిజిజు..తప్పుడు వార్తల కట్టడికి కేంద్రం పని చేస్తోందన్నారు. నకిలీ లేదా తప్పుడు వార్తలు, తప్పుదో పట్టించే వార్తల్ని నిర్మూలించాలంటే సుదీర్ఘ ప్రక్రియ అవసరం. ప్రస్తుతం ఆ పనిమీదే ఉన్నామని రిజిజు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల సవరణకు సంబంధించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ప్రకారం నకిలీ లేదా తప్పుదో పట్టించే ఆన్‌లైన్ కంటెంట్‌ను గుర్తించేందుకు ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికుంటుంది. ఆ యూనిట్ ద్వారా ఫేక్ న్యూస్‌గా తేలిన వార్తలను ఆయా సోషల్ మీడియా సంస్థలు తొలగించాలి. లేదంటే వాటిపై చర్యలు తీసుకుంటారు. ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాల మధ్య ఐక్యత అవసరమని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పిలుపు నివ్వడంపై రిజిజు స్పందించారు. తమ ప్రభుత్వం బలంగా ఉన్నదనే విషయాన్ని ఆయన ప్రకటన రుజువు చేస్తోందని రిజిజు అన్నారు. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రశ్నించగా నిర్ణీత సమయంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.

# రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

## అవినీతిపై ఆందోళనకు పైలట్ ప్రకటన
## ఎన్నికలకు ముందే రాజస్థాన్‌లో మళ్లీ అంతర్యుద్ధం



**జైపూర్, ఏప్రిల్ 9:** ఎన్నికలు సమీపిస్తున్న రాజస్థాన్‌లో మరోసారి అధికార పార్టీలో కాంగ్రెస్ లుకలుకలు పెరిగిపోయాయి. అసమ్మతినేతగా ముద్రపడిన సచిన్ పైలట్ తన ప్రత్యర్థి ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై బహిరంగంగానే విమర్శల దాడిని ప్రారంభించారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై తాను ఒకరోజు నిరసన దీక్ష నిర్వహిస్తానని మంగళవారం ఈ దీక్ష ఉపక్రమిస్తున్నట్లు ప్రకటించారు. 45ఏళ్ల సచిన్‌పైలట్ గెహ్లోత్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపించాలని, ప్రత్యేకించి గతంలో వసుంధరరాజే బీజేపీ ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ప్రజల్లో నమ్మకం పెంచాలని, 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎక్స్‌జ్ మాఫియా, అక్రమమైనింగ్, భూఆక్రమణలు, లలిత్‌మోడీ అఫిడవిట్‌కేసుల్లో విచారణకు ఆదేశించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఎన్నికలకు కేవలం ఏడునెలలు మాత్రమే ఉన్న తరుణంలో ప్రత్యర్థులు గత ప్రభుత్వంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయ్యిందన్న విషప్రచారాన్ని వెనువెంటనే చర్యలు ప్రారంభించాలని తద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో నైతికస్థైర్యం నింపినట్లవుతుందని మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని నిరూపించినట్టవుతుందని పైలట్ పేర్కొన్నారు. గతంలో అశోక్‌గెహ్లోత్ వసుంధర రాజేను అవినీతిపై విమర్శిస్తూ, ఆమె చేసిన పరిపాలన వైఫల్యాలపై చేసిన వీడియోలను కూడా ప్రదర్శించారు. ఎందుకు ఈ విషయంలో విచారణకు ఆదేశించలేదని ఆయన పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద గత బీజేపీ ప్రభుత్వంలో అవినీతి భారీ ఎత్తున కొనసాగిందనడానికి ఆధారాలున్నా ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ వాగ్దానాలను అమలుచేయకుండా ఎన్నికల్లోకి వెళ్లలేమని, మన వద్ద సాక్ష్యాలున్నాయని, అందుకు అనుగుణంగా ముందుకువెళ్లాలని విచారణ జరిపించాలని, ఎన్నికలకు వెళుతున్న మనం ఎన్నికల నియమావళి విడుదల కాకముందే విచారణకు ఆదేశించి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పైలట్ పేర్కొన్నారు. రాజస్థాన్ పార్టీ వ్యవహారాలపై పార్టీ నాయకత్వానికి ఎన్నో సూచనలు ఇచ్చానని, వాటిలో ఒకటి అవినీతిపై విచారణకు ఆదేశించడమేనని, ఇపుడు మన ప్రభుత్వం అని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని, దీని వల్లప్రజలకు మనపై నమ్మకంపెరుగుతుందని కూడా చెప్పానన్నారు. పైలట్ గెహ్లోత్‌లమధ్య సుదీర్ఘకాలంగా నడుస్తున్న అంతర్గత కుమ్ములాటలకు పరాకాష్టగా ఇపుడు పైలట్ దీక్షా నిరసనలు నిలుస్తున్నాయి. 2018 ఎన్నికల తర్వాత పైలట్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రి పదవిని చెరి సమం కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మొదటి అర్థభాగం గెహ్లోత్‌కు ఇచ్చిన తర్వాత మిగిలిన సంవత్సరం పైలట్‌కు ఇవ్వకపోవడంతోనే అంతర్యుద్ధం మొదలయింది. రెండేళ్ల తర్వాత 2020లో పైలట్ డిప్యూటీ సిఎం పదవి నుంచి ముఖ్యమంత్రిగా పదోన్నతి ఇవ్వాలని పట్టుబట్టారు. ఢిల్లీకి సమీపంలోని ఒక రిసార్టులో 20 మంది ఎమ్మెల్యేలతో శిబిరం కూడా నిర్వహించారు. గెహ్లోత్ నుంచి సిఎం పదవి తనకు ఇవ్వని పక్షంలో తాను పార్టీనిసైతం ఉల్లంఘిస్తానని హైకమాండ్‌కు హెచ్చరికలు జారీచేసారు. అయితే పైలట్ తిరుగుబాటు విఫలం కావడంతో ఆయన్ను డిప్యూటీ సిఎంగాను రాజస్థాన్ పిసిసి అధ్యక్షుడిగా కూడా హైకమాండ్ తొలగించింది. గత యేడాది మరోసారి ఇదే అస్త్రం తెరపైకి రాగా గెహ్లోత్ ఈసారి తన పట్టును నిరూపించుకుని పైలట్‌కు ఇచ్చే ప్రశ్నే లేదని స్పష్టంచేసారు. అయితే తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, ముఖ్యమంత్రిగా రెండూ కొనసాగుతానని చెప్పడంతో కేవలం ఎఐసిసికి మాత్రం ఉండలేనని చెప్పడంతో సోనియా వెనక్కు తగ్గారు.



# తైవాన్‌ను చుట్టుముట్టే యుద్ధ విన్యాసాలు

## చైనా సైనిక చర్యలతో ఉద్రిక్తత

**తైపీ,ఏప్రిల్ 9:** తైవాన్ సమీపంలో చైనా సైనిక దళాలు యునైటెడ్ షార్ప్ స్వర్డ్ పేరుతో చేపట్టిన యుద్ధ విన్యాసాలు ఆదివారం కూడా కొనసాగాయి. డజన్లకొద్దీ యుద్ధ విమానాలు, నౌకలను చైనా మోహరించింది. తైవాన్ అధ్యక్షురాలు ఇటీవల అమెరికాలో పర్యటించడం పట్ల చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే తైవాన్‌ను చుట్టుముట్టేలా చైనా సైనిక విన్యాసాల్ని ప్రదర్శిస్తోంది. శనివారం ప్రారంభించిన ఈ డ్రిల్స్ సోమవారం కూడా కొనసాగనున్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ) తూర్పు కమాండ్ ఈ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. ఈ యుద్ధ విన్యాసాల్లో చైనా దళాలు, విమానాలు, నౌకలను తైవాన్ జలాల్లోకి పంపుతోంది. దీనిపై చైనాకు చెందిన సిసిటివిలో వచ్చిన ఓ కథనంలో టాస్క్‌ఫోర్స్ ఒకదాని తర్వాత మరొకటి గస్తీలు నిర్వహిస్తున్నాయి. దాంతోపాటు తైవాన్‌ను ముట్టడిస్తున్నాయి. లాంగ్‌రేంజ్ రాకెట్ ఆర్టిలరీ, నేవల్ డెస్ట్రాయర్, మిస్సైల్ బోట్స్, ఎయిర్‌ఫోర్స్ ఫైటర్స్, బాంబర్స్, జామర్స్, రిఫ్యూయెలర్స్‌లాంటి ఆయుధాలను మోహరించార్ను అని పేర్కొంది. సోమవారం జరిగే విన్యాసాల్లో ఫుజియాన్‌లో లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టనున్నారు. తైవాన్‌కు చెందిన మత్సు ద్వీపానికి ఇవి 80 కిలోమీటర్ల దూరంలో జరగనున్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం పేరుతో వేర్పాటువాదులు చేపట్టే కవ్వింపు చర్యలకు ఓ హెచ్చరిక కోసమే ఈ యుద్ధ విన్యాసాలని పిఎల్ఎ ప్రతినిధి స్పష్టం చేశారు. చైనా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు ఈ ఆపరేషన్ అవసరమని పేర్కొన్నారు. చైనాయుద్ధ విన్యాసాలను తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ యింగ్‌వెన్ తీవ్రంగా తప్పుపట్టారు. అమెరికాతో కలిసి పని చేస్తామని తేల్చి చెప్పారు. నియంతృత్వ విస్తరణ వాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా సహా భావసారూప్య దేశాలతో కలిసి నడుస్తామన్నారు.

# చాట్ జిపిటి సమాధానాల్లో హేతుబద్ధత తక్కువే

## ఓ పరిశోధనలో వెల్లడి




**లాస్‌ఏంజెల్స్, ఏప్రిల్9:** కృత్రిమ మేధతో పని చేసే చాట్ జిపిటి బిఇఆర్‌టి తదితర అప్లికేషన్లు ఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధమైనవి కావని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో పరిమితులున్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఆమోద యోగ్యమైన అసలైన సమాధానాలను ఇచ్చేలాగే వీటిని రూపొందించినప్పటికీ ఎక్కువ ప్రత్యామ్నాయాలను వాటిముందు ఉంచి ఏ నిర్ణయం తీసుకోవాలని అడిగితే.. అవిఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధంగా ఉండటంలేదని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా ప్రొఫెసర్ మయాంక్ ఆగర్వాల్ జరిపిన అధ్య యనంలో తేలింది. ఆయన పలుప్రశ్నలతో కూడిన సెట్‌లను వాటిముందు ఉం చారు. ప్రతిప్రశ్నకు అక్కడ ఉన్న ప్రత్యామ్నాయాలలో ఏదో ఒకదాన్ని సమాధా నంగా ఎంచుకోవాలి. ఇలా ఒకే ప్రశ్నను పలుమార్లు అడిగినపుడు కృత్రిమ మేధ అప్లికేషన్‌లు ప్రతిసారి వేర్వేరు జవాబులు ఇవ్వడాన్ని పరిశోధకులు గుర్తించారు. 'నువ్వు నాణెం ఎగరేసినపుడు బొమ్మ పడితే డైమండ్ గెలుస్తావు. బొరుసు పడితే నీకారును కోల్పోతావు. దేనిని నువ్వు కోరుకుంటున్నావు? అనే ప్రశ్నకు పలుమార్లు తప్పుడు సమాధానమైన బొరుసునే ఎఐ అప్లికేషన్లు సగంకంటే ఎక్కువసార్లు తమ జవాబుగా చెప్పాయి. దీనినిబట్టి ఈ తరహా అప్లికేషన్లు మరింత హేతుబద్ధతను సంతరించుకునే వరకూ అత్యున్నతస్థాయిలో అదా?ఇదా? అనే ప్రశ్నలకు సమాధానాల కోసం వీటిని ఆశ్రయించకపోవడమే మంచిదని పరిశోధకులు సూచించారు.

# సిఆర్‌పిఎఫ్ పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలి

## అమిత్‌షాకు తమిళనాడు సిఎం స్టాలిన్ లేఖ



**చెన్నై, ఏప్రిల్ 9:** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సిఆర్‌పిఎఫ్) ఉద్యోగ నియామకపరీక్ష కేవలం ఇంగ్లీష్, హిందీలో నిర్వహించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం లేకపోవడం వివక్షాపూరితమని విమర్శించారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు కేవలం ఇంగ్లీష్, హిందీల్లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. దాంతో, మా రాష్ట్రానికి చెందిన అభ్యర్థులకు మాతృభాషలో పరీక్ష రాసే అవకాశం లేకుండా పోతోంది. ఇది ఏకపక్షంగా ఉండటమే కాకుండా వివక్ష చూపించడమే అని అమిత్‌షాకు రాసిన లేఖలో స్టాలిన్ పేర్కొన్నారు. ఈ రకమైన పరీక్షల నిర్వహణతో అభ్యర్థులు ప్రభుత్వఉద్యోగాలకు దూరం అవుతారని, ఇది ఔత్సాహికుల రాజ్యాంగ హక్కుకు వ్యతిరేకమని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని, తమిళంతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ పరిధిలోని సిఆర్‌పిఎఫ్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలో మొత్తం 9212 కానిస్టేబుల్(టెక్నికల్, ట్రేడ్స్‌మ్యాన్) ఖాళీలున్నాయి. పదోతరగతి, ఐటిఐ ఉత్తీర్ణులైన పురుష, మహిళాఅభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 25. ఎంపికైన అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

# దేశంలో పెరిగిన పులులు

## ప్రస్తుతం 3167 ఉన్నట్లు ప్రధాని మోడీ వెల్లడి

## ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవంలో ప్రధాని



**మైసూరు, ఏప్రిల్ 9:** భారత్‌లో పులుల సంఖ్య గడచిన నాలుగేళ్లలో 200 పెరిగాయి. మొత్తంగా గత ఏడాది చివరినాటికి 3167 ఉన్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ప్రధాని వెల్లడించిన గణాంకాలప్రకారం 2006లో చిరుతలు 1411 మాత్రమే ఉన్నాయి. 2010లో ఆ సంఖ్య 1706కి పెరిగింది. ఆ తర్వాత 2014లో 2226, తర్వాత 2018లో 2967, ఆపై 2022లో 3167కి పెరిగినట్లు తెలిపారు. ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రారంభ సదస్సులో ప్రధాని ఈ గణాంకాలను విడుదలచేసారు. ఈసందర్భంగా అమృత్‌కాల్‌కా టైగర్ విజన్ బుక్‌లెట్ ఆవిష్కరించారు. రానున్న 25 ఏళ్లలో పులుల సంరక్షణకు తీసుకునే చర్యలు, ప్రణాళికలను వీటిలో వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ అనేది ఇపుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యతల్లో ఒకటి అని ఇంటర్నేషనల్ బిగ్‌క్యాట్ అలయన్స్ ఇందుకు మరింత సహకారం ఇస్తున్నదన్నారు. పెద్దపులల సంరక్షణకు ఈ అలయన్స్ మరింత కృషిచేస్తున్నదన్నారు. దశాబ్దకాలంక్రితంవరకూ చిరుతపులులు అంటే ఎంతో ఆసక్తిగా ఉండేదని, వీటిని ఇపుడు నమీబియా, దక్షిణాఫ్రికాలనుంచి భారత్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. భారత్‌లో వన్యప్రాణుల సంరక్షణ అనేది మన సంస్కృతిలో భాగమని పర్యావరణం, ఆర్థికవ్యవస్థలమధ్య సమస్యలు లేకుండా సమన్వయం జరుగుతున్నదన్నారు. 2019లో ప్రధానిమోడీ అం తర్జాతీయంగా ప్రపంచ నాయకులకు పిలుపునిస్తూ ఆసియాలో వన్యప్రాణులను చంపడం, వాటిపై వ్యాపారాలు చేయడాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఇందుకోసమే భారత్ ఐబిసిఎను ప్రారంభించింది. ప్రపంచంలోని ఐదు పెద్ద పిల్లులు అంటే పెద్ద పులులు పులి, సింహం, చిరుత, మంచుచిరుత, పూమా, జాగ్వార్, చీతాలు వంటి వాటిని సంరక్షించడానికి ఈ అలయన్స్ కృషిచేస్తోంది. 1973లో ప్రాజెక్టు టైగర్‌ను భారత్‌ప్రారంభించింది. పులుల సంరోణకోసం ఈ కార్యాచరణ అమలుకు వచ్చింది. 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వుల్లో ఈ ప్రాజెక్టు టైగర్ కొనసాగుతోంది. 75వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53 టైగర్ రిజర్వులు కొనసాగుతున్నాయి.

ఇందులో భాగంగానే ప్రధానమంత్రి బండిపూర్ టైగర్‌రిజర్వులో కొంతసేపు గడిపారు. జీపుసఫారీలో వన్యప్రాణుల జీవనశైలిని, జీవన వైవిధ్యం, ప్రకృతి సౌం దర్యాలను ఆస్వాదించారు.

# తమిళనాట చౌకడిపోల్లో ఇకపై ఇ-సేవలు

**చెన్నై, ఏప్రిల్ 9:** రాష్ట్రంలోని రేషన్‌షాపులు ఇపుడు ఇసేవలకు వన్‌స్టాప్ సొల్యూషన్‌గా మారబోతున్నాయి. అధికారులు గ్రామీణ,పట్టణ, నగరప్రాంతా ల్లోని ప్రజాపంపిణీ వ్యవస్థ చౌకడిపోల్లో డిజిటల్ మాధ్యమాల ద్వారా ఇసేవలను అందించేందుకు ప్రణాళికలు రూపకల్పనచేస్తున్నారు. త్వరలోనే ఈ షాపులు పాస్‌పోర్టుల దరఖాస్తులు సమర్పించడం, యుఇటిలిటీ బిల్లుల చెల్లింపులు, ఆధార్ డేటాలో మార్పులు, సవరణలు వంటివికూడా చేపట్టే విధంగా మారుస్తున్నారు. ప్రాథమికంగా గ్రామీణప్రాంతాల్లోని రేషన్‌డిపోలపై ఫోకస్‌పెడుతున్నారు. మాతృకగా సహకార శాఖ, పౌరసరఫరాలశాఖలు వ్యవహరిస్తాయి. అయితే వీటికోసం భూమి సేకరణ కొంత సమస్యగా మారుతోంది. చౌకబియ్యం ఇతర నిత్యావసర వస్తువులతోపాటు ఇతరత్రా ఈసేవలను అందించేందుకు విశాలప్రాంగణం అవసరం అవుతుంది. పైలట్‌ప్రాతిపదికన కాంచీపురం, తిరువల్లూరుజిల్లాల్లో ఈవీటిని ప్రారంభించారు. రానున్న ఆరునెలల్లో మొత్తం రాష్ట్రం వీటిని అమలుచేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఇతర ప్రైవేటు సేవల కల్పనదారులను కూడా ప్రభుత్వ శాఖలు సంప్రదిస్తున్నాయి. పోస్టల్‌వ్యవస్థతో సమిష్టికృషితో ముందుకువెళ్లే సాధ్యాసాధ్యాలనుపరిశీలిస్తోంది. పోస్టల్‌శాఖ వార్షిక నివేదికనుపరిశీలిస్తే తమిళనాడులో 11,867 పోస్టాఫీసులు ఉన్నాయి. వాటిలో 10,259 గ్రామీణప్రాంతాల్లోనే ఉన్నాయి. వీటితోపాటు సుమారు 26వేలకుపైగా రేషన్‌షాపులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. మొత్తం గ్రామాలు 12,525 వరకూ ఉన్నాయి. ఈరెండింటి సమిష్టికృషితో అన్ని గ్రామాలను కవర్‌చేయడం కష్టమేమీ కాదని అధికారులు భావిస్తున్నారు. వీటితోపాటే కామన్ సర్వీస్ సెంటర్లను కూడా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపాదిస్తోంది. దీనివల్ల చెల్లింపులకు సులువవుతుంది. తదుపరి దశలో ఎవరికివారు వ్యక్తిగతంగా వెబ్‌సైట్లు లేదా పోర్టళ్లు ఏర్పాటు చేసుకుని చెల్లింపులు స్వీకరించే ప్రతిపాదనలు ఈశాఖలు చేపడతాయి. ఆ తర్వాత కామన్‌లేదా ఏకీకృత పోర్టల్‌ను ఏర్పాటుచేసి మరిన్ని లావాదేవీలు జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తారు. సహకార సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో 4480 కామన్‌సర్వీస్ సెంటర్లను నిర్వహిస్తున్నాయి.

గత ఏడాది 48.15 లక్షల లావాదేవీలు జరిగాయి. 15.9 కోట్ల రాబడులు కూడా వచ్చాయని అధికారులు చెపుతున్నారు. ఎక్కడ అవసరం ఉందో అక్కడ ఈ ఎఫ్‌పిషాపులు ఈసేవలు అందిస్తాయని జాప్యం నివారణకోసం తక్షణసేవలుప్రజలకు చేరువ చేసేందుకు ఈ విధానం అమలుచేయాలని చూస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సహకార శాఖపరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగాలకు కేంద్రం ఎలాంటి రుణపరపతి నిధులు ఇవ్వకపోయినా నాబార్డు వీటికి నాలుగుశాతం వడ్డీపై రుణాలను ఇస్తోంది. వ్యవసాయాధారిత ప్రాజెక్టులకు వడ్డీరాయితీ మూడుశాతంగా కూడా ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న కామన్‌సర్వీస్ సెంటర్లు ఈపరిధిలోనికి రావు. అదేవిధంగా సహకారశాఖ కూడా 40 వరకూ జిల్లా వినియోగ సహకార హోల్‌సేల్ స్టోర్సు ఏర్పాటుకు నిర్ణయించింది. గత ఏడాది ఈస్టోర్లు 1200 కోట్ల టర్నోవర్‌ను సాధించాయి. రానురాను 1800 కోట్లనుంచి రెండువేల కోట్లవరకూ టర్నోవర్ సాధించే అవకాశం ఉన్నందున సహకారశాఖ పరిధిలో ఇపుడు ఈ స్టోర్లను కూడా వృద్ధి చేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది.





# ఆర్జేడి తేజ్‌ప్రతాప్‌కు వారణాసిలో అవమానం

**వారణాసి, ఏప్రిల్ 9:** బీహార్‌మాజీ ముఖ్యమంత్రి ఆర్జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ తనయుడు బీహార్‌మంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్‌కు వారణాసిలో ఘోర పరాభవం ఎదురయింది. శుక్రవారం వారణాసికి వచ్చిన తేజ్‌ప్రతాప్ ఒక హోటల్‌లో బసచేసారు. ఆయన బయటకు వెళ్లిన సమయంలో మంత్రి లగేజితోపాటు సెక్యూరిటీ సిబ్బంది బ్యాగులను హోటల్‌నిర్వాహకులు బయటపడేసారు. రాత్రి హోటల్‌కు తిరిగి వచ్చిన బీహార్‌మంత్రి తమ లగేజి రిసెప్షన్‌వద్ద ఉండటంచూసి షాక్ అయ్యారు. తమకు కేటాయించిన గదిని తాములేనిసమయంలో తెరవడమే కాకుండా వస్తువులను బయటపడేశారని తేజ్‌ప్రతాప్ యాదవ్ పిఎ పోలీసులకు ఫిర్యాదుచేసారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించారు. ఎసిపి సంతోష్‌సింగ్‌మాట్లాడుతూ సిగ్రాపోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఒక హోటల్‌లో బీహార్ మంత్రి తేజ్‌ప్రతాప్ పేరిట ఏప్రిల్ ఆరు గురువారం రాత్రి ఒక్కరోజుకు మాత్రమే గదిని బుక్‌చేసారని హోటల్‌మేనేజ్‌మెంట్ చెప్పిందని,శుక్రవారం ఆగదిని మరొకిరికికేటాయించడంతో బయటకువెళ్లిన మంత్రికోసం చూసి చివరకు లగేజిని రిసెప్షన్‌వద్దకు చేర్చినట్లు తెలిపారు లగేజి తేజ్‌ప్రతాప్ యాదవ్‌దని వారికి తెలియదన్నారు. మరొక పోలీస్ అధికారి మాట్లాడుతూ బీహార్‌మంత్రి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. లగేజి బయటకు తెచ్చినవారిలో హోటల్‌జనరల్‌మేనేజర్‌కూడా ఉన్నట్లు అక్కడ సిసిటివి ఫుటేజి రికార్డయింది. మంత్రి భద్రతకు సంబంధించినది కావడంతో ఎఫ్‌ఐఆర్‌నమోదుచేసామని ఆయన అన్నారు. దర్శనం తర్వాత తిరిగొచ్చిన తేజ్‌ప్రతాప్‌యాదవ్ ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు.



# అయోధ్య రామాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

**అయోధ్య, ఏప్రిల్9:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయాన్ని సందర్శించారు. ఆదివారం వారు రామ్‌లల్లా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, వందలాదిమంది శివసేనకార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించాలన్న శివసేన వ్యవస్థాపకుడు బాల్‌థాక్రే కలను ప్రధాని మోడీ పూర్తి చేస్తున్నారన్నారు. అనంతరం సరయునది వద్ద మహా హారతిలో పాల్గొన్నారు. మహారాష్ట్ర తరఫున మందిరానికి టేకును విరాళంగా ఇవ్వనున్నారు. ఏక్‌నాథ్‌షిండే అయోధ్యను గతంలోనూ సందర్శించారు. 2020 మార్చిలో మరోసారి అక్కడికి వెళ్లారు. గతేడాది జూన్‌లో కూడా షిండే అయోధ్యను సందర్శించారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 5356, మృతులు 10

## దేశంలో బాధితులు 4,47,56,616

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5356 కేసులు నమోదయ్యాయి.మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,56,616కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,92,837మంది కోలుకోగా 32,814 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,49,141కి చేరగా,79,96,323 మంది వరకు కోలుకున్నారు.1,48,458మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,48,060కి చేరింది.అందులో 67,64,839మంది కోలుకున్నారు.71,647మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,79,579కి చేరింది. అందులో 40,37,506 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,98,649కి చేరింది.అందులో 35,58,896 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 68.49 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.37 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు



**జెనీవా, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కొత్తకేసుల నమోదు చిన్నదేశాల్లోనే ఎక్కువ ఉంటున్నట్లు సమాచారం. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,704 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.77 కోట్లవరకూ ఉంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం24.81 కోట్లమందికి కరోనాసోకి 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగానమోదుకాగా మరో 22.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లవరకూ ఉన్నాయి. మరో 27.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.03 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌సమస్యలతో ఇబ్బం దులు పడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,171 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లవరకూ ఉంటే మరో 6.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉంటే మరో 4,73,734 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ఆదేశాలు పేర్కొంటున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో కరోనా కేసులు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26,792 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా క్రియా శీలకేసులు 1,50,279వరకూ ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేది కలు అందించాయి.

# గర్భస్రావ మందులపై అమెరికా కోర్టుల్లో భిన్నమైన తీర్పులు

**వాషింగ్టన్,ఏప్రిల్ 9:** అమెరికాలో రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలు మహిళల గర్భస్రావ హక్కుపై వివాదం రాజేస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో టెక్సాస్ రాష్ట్రం అమరిల్లో జిల్లా జడ్జిగా నియమితుడైన మాథ్యూ జె కాక్స్ మారిక్..గర్భస్రావ మాత్ర మైఫ్‌ప్రిస్టోన్ వాడకంపై స్టే విధించారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డిఎ)కు ఈమే రకు ఉత్తర్వు జారీ చేశారు. తన తీర్పుపై ఫెడరల్ ప్రభుత్వం 7 రోజుల్లోగా అప్పీల్ చేసుకోవచ్చన్నారు.



దాంతో,మైఫ్‌ప్రిస్టోన్‌పై నిషేధం వెంటనే అమలులోకి రాదు. మారిక్ నిషేధం విధించిన కొద్దిసేపటికే వాషింగ్టన్ జిల్లా జడ్జి థామస్ ఓ రైస్ భిన్నమైన తీర్పు ఇచ్చారు. మైఫ్‌ప్రిస్టోన్‌ను అందుబాటులో ఉంచాల్సిందే అని తీర్పు చెప్పారు. ఈ జడ్జిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన బరాక్ ఒబామా అధ్య క్షుడిగా ఉన్నపుడు నియమించారు. థామస్ ఉత్తర్వులు మైఫ్‌ప్రిస్టోన్ కోసం డెమో క్రటిక్ పార్టీ అనుయాయులు దావాలు వేసిన 17 రాష్ట్రాల్లో అమలు కానున్నాయి. అమెరికాలో గర్భస్రావ సౌకర్యాలు, మందుల లభ్యతపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన యేడాదికి ఈ పరస్పర విరుద్ధ తీర్పులు రావడం విశేషం. మైఫ్‌ప్రిస్టోన్‌ను 23 యేళ్ల నుంచి అమెరికన్ మహిళలు వాడుతున్నారు. దీనితో పాటు మైసోప్రోస్టోల్‌ను కలిపి గర్భస్రావ మాత్రలుగా వినియోగిస్తున్నారు. మైసోప్రోస్టోల్‌ను గర్భస్రావానికే కాకుండా ఇతర వ్యాధులకూ వినియోగిస్తారు. మైఫ్‌ప్రిస్టోన్‌ను ఒవేళ మార్కెట్ నుంచి ఉపసంహరిస్తే వైద్యులు కేవలం మైసోప్రోస్టోల్‌ను సిఫారసు చేయాల్సి ఉంటుంది. రెండు మందులను కలిపి వాడటం వల్ల కలిగే ఫలితాలు కేవ లం మైఫ్‌ప్రిస్టోన్‌ను వాడటం వల్ల సిద్ధించవు.

# అవినీతి చిట్టాకు ఆధారాలతో వచ్చా : ఎమ్మెల్యే శంకరరావు



బహిరంగ చర్చకు వచ్చిన పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అమరావతి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** తనపై అవినీతి ఆరోపణలు చేసిన వాళ్ళు అమరావతిలో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. చెప్పినట్టుగానే ఆదివారం ఉదయం అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అవినీతి చిట్టా తీసుకువచ్చానని, దమ్ముంటే చర్చకు రావాలని పిలుపునిచ్చారు. కొమ్మాలపాటికి దమ్ముంటే చర్చకు ఒక్కరే రావాలని..తాను కూడా కార్యకర్తలను పంపించి వేస్తానని స్పష్టం చేశారు. ఒక దశలో కార్యకర్తలు ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలని కోరారు. టిడిపి పాలనలో ఉచిత ఇసుక పేరుతో వందల కోట్లు దోచుకున్నారని ఆ కోట్లన్నీ కొమ్మాలపాటి ఖాతాలోకి వెళ్ళాయన్నారు. సదావర్తి భూముల స్కామ్ కూడా టిడిపి పాలనలోనే జరిగిందని గుర్తు చేశారు. పేకాట క్లబ్‌లు, క్రికెట్ బెట్టింగులు వంటి మాఫియా కార్యకలాపాలన్నీ కొమ్మాలపాటి హయాంలోనే జరిగాయని తన వద్ద అన్ని ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. టిడిపి హయాంలో తీసిన అక్రమ ఇసుక గుంతల్లో పడి 28 మంది మరణించారన్నారు. అప్పుడు వారు తీసిన గుంతల్లోనే ఇటీవల ఇద్దరు యువకులు కూడా మరణించారన్నారు. ఇసుకకు తనకు ఎలాంటి సంబంధం లేదని..ఇసుక ద్వారా సొమ్ము నేరుగా ప్రభుత్వానికే వెళ్తోందని దాంట్లో తాను అవినీతి ఎలా చేస్తానని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల రూపంలో పెదకూరపాడు నియోజకవర్గంలో 1370 కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. 650 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎప్పుడో కన్నా లక్ష్మీనారాయణ హయాంలో అనుమతి వచ్చినా కనీసం పాలిటెక్నిక్ కాలేజ్ కట్టలేకపోయారని విమర్శించారు. తాను ఏడాదిలోనే కాలేజీ నిర్మించానని మాదిపాడు వద్ద కృష్ణానది వద్ద బ్రిడ్జి పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. స్వయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. ఆరా ్భటంగా రాజధాని ప్రకటించారని కానీ కనీసం అమరావతి నుంచి తుళ్ళూరు ప్రాంతానికి రోడ్డు కూడా వేయలేకపోయారని విమర్శించారు. తాను పెద్దమద్దూరు వద్ద బ్రిడ్జితో పాటు అమరావతి - తుళ్ళూరు రోడ్డు వేయిస్తున్నానని చెప్పారు. వైకాపా వారు రౌడీయిజం చేస్తున్నారంటున్న కొమ్మాలపాటికి ఆధారాలతో సమాధానం ఇచ్చారు. టిడిపి హయాంలో కేవలం 21 రౌడీషీట్లు వేశామన్నారు. టిడిపి హయాంలో 31 హత్యలు జరిగాయని. అన్ని అక్రమాలు చేసి ఇప్పుడు బహిరంగ చర్చకు రాలేక పారిపోయారని విమర్శించారు.

# మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అరెస్ట్ అక్రమం: టిడిపి నేతల ధ్వజం



మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**క్రోసూరు (పల్నాడుజిల్లా) ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైకాపా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేస్తున్న ఇసుక అక్రమ దందాని ప్రశ్నించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు కోట నాగసుధీర్, నరసరావుపేట నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావులు అన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇసుక అక్రమ దందాను నిర్వహిస్తూ పిల్లల జీవితాలతో శంకరరావు ఆటలాడుతున్నారని ఆరోపించారు. వైకాపా నేతలు చెప్పిందే పోలీసులకు వేదం లా మారిందన్నారు. ఎమ్మెల్యే శంకరరావు అవినీతితో ఆ పార్టీ నేతలే తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. అమరలింగేశ్వరస్వామి సాక్షిగా శంకరరావు అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. స్వామివారి సన్నిధిలో చర్చకు వస్తున్న మాజీ



ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్‌ను, పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని కూడా ఖండిస్తున్నా మన్నారు. శ్రీధర్‌ను వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామ న్నారు.

**శ్రీధర్ అరెస్ట్ దుర్మార్గం:** వైకాపా అక్రమాలను వెలికితీసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి వెన్నా వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని వైకాపా నేతలు దోచుకుంటుంటే అందరూ చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఇసుక దొంగలను వదిలి టిడిపి నేతలను అరెస్ట్ చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి చూస్తే పోలీసులే ఇసుకమాఫియాను ప్రోత్స హిస్తున్నట్లుగా అర్ధమవుతుందన్నారు. వెంటనే శ్రీధర్‌ను పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అమరావతిలో అక్రమ తవ్వకాలను నిరూపిస్తాం : మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి'



**క్రోసూరు (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 9. ప్రభాతవార్త :** అమరావతిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అక్రమంగా చేస్తున్న ఇసుక తవ్వకాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నాటి టిడిపి పాలనపై మేము చర్చకు సిద్దంగా ఉన్నామన్నారు. ఇసుక దోపిడి, మట్టి మాఫియా, ఇళ్ళ నిర్మాణంపై కూడా అవినీతిని నిరూపిస్తామన్నారు. నాకు నీతి నిజాయితీ ఉంది..మా నాయకుడికి పారదర్శకత ఉంది. మేం ఎక్కడా అవినీతికి పాల్పడలేదు. అవినీతిపై ఆధారాలతో చర్చకు వస్తున్నా..దమ్ముంటే మాపై ఎమ్మెల్యే శంకరరావు చేస్తున్న ఆరోపణలపై ఆధారాలు చూపించాలని కొమ్మాలపాటి శ్రీధర్ సవాల్ విసిరారు.

# వెలుగొండకు నీరు అందించడమే టిడిపి కర్తవ్యం

## మాజీ ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కరువు కాటకాలలతో అలమటించిపోతున్న పశ్చిమ ప్రకాశానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా మంచినీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు



సాగునీరు అందించి సస్యశ్యామలం చేయడమే టీడీపీ ధ్యేయమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మార్కాపురం మండలం బిరుదుల నరవ, ఎల్‌బీఎస్ నగర్, కొత్తపల్లి, కోలభీములపాడు, జమ్మలపల్లి గ్రామాల మీదుగా సాగింది. ఈ యాత్రలో ప్రజలు పెద్దఎత్తున హారతులు ఇచ్చి స్వాగతం పలి కారు. ప్రజలను ఉద్దేశించి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాముఅధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ద్వారా నీరు అందిస్తామన్న వైకాపా ప్రభుత్వం హామీలకే పరిమితం అయిందని విమర్శించారు. గుక్కెడు మంచి నీటికి నోచుకోలేని పశ్చిమ ప్రాంత ప్రజలను వైకాపాప్రభుత్వం వంచిందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకుండా పూర్తి చేశామంటూ చెప్పే బూటకపు మాటలను నమ్మవద్దని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమతున్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. కందుల నారాయణరెడ్డి ప్రజా చైతన్య యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

ప్రజలు కందులకు ఎదురేగి హారతులు ఇస్తూ డప్పు వాయిద్యాలతో గ్రామాల్లోకి స్వాగతిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళినా పూల వర్షంతో స్వాగతిస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజనేయులరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ దూదేకుల మస్తాన్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కుప్పల శ్రీనివాసులు, పట్టణ రైతు సంఘ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివా సులరెడ్డి, మాజీ కౌన్సిలర్‌వలి, మట్టం వెం కటరెడ్డి, గజ్జల కొండ నాసర్‌రెడ్డి, ఆవుల శ్రీను, సాంబయ్య, శ్రీనివాసులు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, పోలిరెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు టిడిపి నేతల సంఘీభావం

## రానున్న ఎన్నికల్లో ప్రకాశంలో అన్ని స్థానాలు గెలుస్తామని యువనేతకు స్పష్టీకరణ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు ఆదివారం సంఘీభావం తెలిపారు. సింగమల నియోజకవర్గంలో సాగుతున్న పాదయాత్రలో లోకేష్‌ను కలిసి అడుగులో అడుగేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమస్యలను, కార్యక్రమాలను యువనేత దృష్టికి తీసుకెళ్ళారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని, అన్ని జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున పోరాటం సాగిస్తున్నామని యువనేత దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తి టీడీపీని అధికారంరలోకి తీసుకొచ్చేందుకు సిద్దంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. యువనేతతో జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు అడుగులో అడుగేసి కొంత దూరం నడిచారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దుశ్శాలువా కప్పి శ్రీవారి ప్రసాదాన్ని అంద జేశారు. పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగాలని ఆ భగవం తుడిని ప్రార్ధించానని దామచర్ల యువనేతకు స్పష్టం చేశారు. ఈ సందర్బంగా యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ తాను చేపట్టిన పాదయాత్రకు రాష్ట్రంలో అనూహ్య స్పందన లభిస్తుందని, వేలాది మంది ప్రజలు తరలివచ్చి స్వాగతిస్తున్నారని అనడానికి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతే అర్ధమవుతుందని అన్నారు. అన్ని వర్గాలప్రజలను వంచించిన వైకాపా ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయిందని ఎద్దేవ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి రెండు దశాబ్దాలు వెనక్కి తీసుకెళ్ళారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని యువనేత స్పష్టం చేశారు. జిల్లా



ఎమ్మెల్యేలు, ఇంఛార్జీలు, నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

అధికార పార్టీకి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలని యువనేత జిల్లా నాయకులను కోరారు. కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయులు, పర్చూరు ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి మాజీ ఎమ్మె ల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు నియో జకవర్గ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూ రు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జి బీఎన్ విజయ్‌కుమార్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంలో పద్మశాలీలకు అన్యాయం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ జనాభా, ఓటర్లలో గణనీయ సంఖ్యలోవున్న పద్మశాలీలకు (చేనేత కార్మికులు) రాజ్యాధికారం కల్పించటంలో అన్యాయం జరుగుతోందని, పద్మశాలీల హక్కులను కాపాడేందుకు, రాజకీయాల్లో అవకాశాలు విస్తృతం చేసేందుకు మాలను విస్తృతం చేసి అన్ని రంగాల్లో పద్మశాలీలకు భాగస్వామ్యం కల్పించేదిశగా సంఘటితంగా కృషిచెయ్యాలని సమావేశంలో తీర్మానించారు. కాగా సంఘ కార్యదర్శిగా భారత జగన్, కోశాధికారిగా చెరుపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గుడ్ల శిరీష, అల్లి రవిచందు, గాలి శ్రీను,



జగ్గయ్యపేట పద్మశాలీ సంఘ ప్రతినిధులు.

చైతన్యవంతులు కావాల్సి వుందని పలువురు సంఘ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన శ్రీరంగనాయకస్వామి వారి దేవస్థానంలోగల సమావేశ మందిరంలో ఆదివారం కార్యనిర్వాహకులు సంగెపు రాజశేఖర్, పొట్టాబత్తిన రఘునాధ్, కుక్కడపు సురేష్‌ల ఆధ్వర్యంలో పాత్రికేయుడు, సంఘ నేత మెటికల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి కార్యవర్గాన్ని విస్తరించారు. ఈసందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో 20, 23 వార్డులు ఉన్నప్పుడు కనీసం నలుగురికి తక్కువ కాకుండా కౌన్సిలర్లుగా పద్మశాలీలకు అవకాశాలు కల్పించారన్నారు. ప్రస్తుతం వార్డుల సంఖ్య 31కి పెరిగినప్పటికీ మున్సిపల్ కౌన్సిల్‌లో ఒకేఒక్క పద్మశాలీ కౌన్సిలర్ ఉండటం విచారకరమన్నారు. అలాగే నిరుపేద పద్మశాలీ కుటుంబాలను ఓటుబ్యాంక్‌గా రాజకీయ పార్టీలు ఉపయోగించుకుంటున్నాయే గాని వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ, సహకారాలు అందించటంలేదని విమర్శించారు. రాబోవు రోజుల్లో సంఘ పరమైన కార్యక్ర గంజి కొండ, సహాయ కార్యదర్శులుగా కర్నాటి రాజేశ్వరి, గోసిక శ్రీనివాసరావు, ముసిని హరి కృష్ణ, యలగందుల రాంకిరణ్, ఇరువై మంది సభ్యులను ఎన్నుకున్నారు. కమిటి గౌరవాధ్యక్షులుగా యేశాల సీతరామమూర్తి, కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, భారత లక్ష్మీనారా యణ, రచ్చా రామారావు, సంగెపు వెంకన్న, గౌరవ సలహాదారులుగా యలదండి శ్రీనివాస రావు, అల్లి లక్ష్మికిషోర్, వినీల, వల్లకాటి రాంబాబు, మెటికల శ్రీనివాసులను నియామకం చేసినట్లు అధ్యక్షులు చంద్రమౌళి వివరించారు.

# నా కట్టె కాలేంత వరకు నిజాయితీగానే బతుకుతా..

## పేరూరు డ్యాంలో నీళ్లు ఉండడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు : ఆసరా కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో:** అధికారం ఉన్నంతకాలమూ పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది తప్పా నియోజకవర్గం అభివృద్ధి కాలేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రామగిరి, కనగానపల్లి మండలాల ఆసరా కార్యక్రమం పేరూరులో జరిగింది. ఎమ్మెల్యేతోపాటు ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్‌ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి వేల ఎకరాలకు ఎదిగారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. వారు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి 26వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకునేందుకు గత నాలుగేళ్లుగా ప్రతి నిమిషం కష్టపడుతున్నా మీ అందరి ఆశీర్వాదం, భగవంతుడి దయ వల్ల అనేక కార్యక్రమాలు తీసుకొచ్చామన్నారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్న 25 ఏళ్ల రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో అనేక దౌర్జన్యాలు, ఎన్నో హత్యలు, దోపిడీలు, మానభంగాలు జరిగాయి. నేను ఎమ్మెల్యే అయిన నాలుగేళ్లలో



మహిళలకు ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

జగనన్న ఆశీర్వాదంతో ఎక్కడా దౌర్జన్యం, దుర్మార్గం, దోపిడి, అరాచకాలు లేకుండా శాంతి భద్రలను నిర్వహించగలిగామన్నారు. గత ప్రభుత్వంలో అనేక హామీలు ఇచ్చి చంద్రబాబు మోసం చేశారన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను గెలుసుకుని తీసుకొచ్చిన మేనిఫెస్టోలో అన్ని హామీలను జగనన్న అమలు చేశారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత స్వయంగా అసెంబ్లీలోనే డ్వాక్రా రుణాలు మాఫీ చేయలేదని, చేసే ఆలోచన కూడా లేదని చెప్పారు. ఎన్నికల ముందు మాత్రం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్నారు. బంగారు రుణాలు మాఫీ చేస్తామన్నారు. రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పారన్నారు. దివంగత ఎన్టీఆర్ నుంచి పార్టీని లాక్కున్న చంద్రబాబు వ్యాపార సంస్థగా మార్చేశారన్నారు. గత ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు కానీ, పరిటాల రవీంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కానీ నియోజకవర్గానికి తాగునీటి పథకం తీసుకొద్దామని ఆలోచించలేదన్నారు. ఈ రోజు జగనన్న ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వ నిధులతో జల జీవన్‌మిషన్ ద్వారా రూ.110 కోట్లతో ఆరు మండలాల్లోనూ ప్రతి ఇంటికి తాగునీరు అందించే పథకాన్ని మంజూరు చేయించామన్నారు. పరిటాల సునీత మంత్రిగా ఉండి 1200 ఇళ్లు తీసుకొస్తే నేను 25వేల ఇళ్ల మంజూరు చేయించానన్నారు. లోకీ అదో పిల్లకాకి, పెద్దగా మాట్లాడుకోవాల్సిన పనిలేదు. ఆ రోజు మంత్రిగా ఉండి కూడా చేతకాలేదు. లోకీ నువ్వు మొగాడివైతే ఆ భూములు మీ వద్దే ఉన్నాయి. ఈ రోజైనా ఆ జాకీ కంపెనీ తీసుకురా, ఆ రోజు నువ్వు పరిశ్రమల మంత్రిగా ఉన్నావు, ఇక్కడ మహానటి మంత్రిగా ఉంది, నీ తండ్రిముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు 2015లో అనుమతులు ఇచ్చి జాకీ కంపెనీ ఎందుకు ఏర్పాటు కాలేదు. రూ.150 కోట్ల విలువైన భూములను కేవలం 3 కోట్లకే అప్పగించి, మూడేళ్లలో ఆ భూములు అమ్ముకునేలా జీవో ఇచ్చిన మీరు దొంగలా.. మేము దొంగలా..? లోకేష్.. నువ్వుజిల్లా దాటిపోయేలోపు ఓ ప్రకటన చేయి, జాకీకి కేటాయించిన 25 ఎకరాల భూమిని మాకు అప్పగించమని చెప్పు, 6వేల మంది అక్క చెల్లెమ్మలకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటు చేసి చూపిస్తా.. నువ్వు నిజాయితీ పరుడైతే పరిశ్రమను తీసుకురా.. ఈ కార్యక్రమంలో మహిళలు మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీమాంధ్ర నుంచి బయల్దేరిన తొలి వందేభారత్ రైలు

## రైలును నడిపిన లోకో పైలెట్‌గా మస్తానయ్య సహాయ లోకో పైలెట్‌గా వెంకటేశ్వర్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఆదివారం నుంచి నూతన శకం ప్రారంభమైంది. భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న స్వదేశీ అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ 12 రైలు సర్వీసు ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి సికింద్రాబాద్ పరుగులు తీసింది. రాయలసీమ నుంచి బయల్దేరిన తొలి వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట డిపోకు చెందిన రన్నింగ్ సిబ్బంది మస్తానయ్య, సీనియర్ సహాయలోకో పైలట్ వెంకటేశ్వర్లు, సిఎల్ఐ రాజ్‌కుమార్‌లతోపాటు, ట్రైన్ మేనేజర్ జివిపి రావు, టికెట్టు చెకింగ్ సిబ ంది అని, సెల్వీ, భారతీయ రమణమ్మలు విధులు నిర్వర్తించిన తొలి సిబ్బందిగా రైల్వే రికార్డు పుటల్లోకి ఎక్కారు, ఎనిమిది బోగీలుగల వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 560 సీట్ల సామర్థ్యం గల ఈ రైలులో తొలి రోజు ఇంజిన్ వైపు నుంచి ప్రారంభమైన సి-7, 6బోగీల్లో 78 మంది చొప్పున, ఇ-1 బోగీలో 52 మ ంది, సి-5, 4, 3, 2 బోగీల్లో ఒక్కో బోగీలో 78 మందితోపాటు సి-1 బోగీలో-44 మంది చొప్పున మొత్తం ఎనిమిది బోగీలు గల తిరుపతి-సికింద్రాబాద్ వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం తొలి రోజు తిరుపతి నుంచి వారి వారి గమ్యస్థానాలకు బయల్దేరి మొత్తం ప్రయాణికులు 530 (94, 64) శాతం మంది వారివారి గమ్యస్థానాలకు వెళ్లారని రైల్వే వర్గాలు తెలిపాయి. తొలి రోజే రాష్ట్ర ప్రభుత్వం ప్రదాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి సహా వాణిజ్య, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, ఉన్నత శ్రేణికి చెందిన వారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డిని, డిఆర్ఎం రమణారెడ్డి, వందేభారత్ రైలు విశిష్టతలను వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన రైల్వే డివిజనల్ ఉన్నతాధికారులు ప్రశాంత్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈడిగలకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలి: బిసి రమేష్‌గౌడ్

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఈడిగ, గౌడలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ కోరారు. నగరంలోని ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో రాయలసీమ ఈడిగ మేధావుల ఫరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాలయసీమ జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటినా ఈడిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈడిగలకు అవకాశం కల్పించిన వారికే తమ మద్దతు ఇస్తామన్నారు. అదే విధంగా 45 ఏళ్లు నిండిన గీత కార్మికులకు పించన్లు ఇవ్వాలని, బార్ అండ్ రెస్టారెంట్లలో 30 శాతం వాటా కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో నీరా కేఫ్ ఏర్పాటుకు ప్రభుత్వం చేయూతనందించాలని, ప్రతి జిల్లాలో క మ్యునిటీ భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పలు అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ నాగేంద్ర ప్రసాద్ గౌడ్, నాగభూషణం గౌడ్, ప్రభాకర్ గౌడ్‌లతోపాటు వైసీపీ నేతలు కెజె. కుమార్, బిజెపి నాయకులు కిరణ్ గౌడ్‌తోపాటు పలువురు నేతలు హాజరయ్యారు.



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిసి రమేష్‌గౌడ్

# లోకేష్ దృష్టికి పలువర్గాల నాయకుల సమస్యల వెల్లువ

## సానుకూలంగా స్పందిస్తూ.. ముందుకు సాగిన పాదయాత్ర: టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం

**శింగనమల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం జమ్మలదిన్నె కొట్టాల నుంచి ప్రారంభించారు. ఉదయం పాదయాత్ర ప్రారంభానికి ముందు లోకేష్ సెల్ఫీ కార్యక్రమం నిర్వహించిన అనంతరం తన పాదయాత్రను నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి తరలి వచ్చిన టీడీపీ శ్రేణులతో కలిసి అడుగులు ముందుకు వేశారు. మొదటగా నాగలగుడ్డం తాండా క్రాస్ వద్ద తాండా వాసులతో ఆయన కాసేపు ముఖాముఃి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.

**యువనేతను కలిసిన విశ్వబ్రాహ్మణులు :** యువనేత నారా లోకేష్‌ను శింగనమల విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గప్రతినిధులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ.. మా సామాజిక వర్గం చాలా వెనుకబడి ఉందని, కార్పోరేషన్ ద్వారా మాకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు చేస్తున్న బ్రాహ్మణులకు నెలకు కొంత డబ్బు ఇప్పించాలని, అనేక మంది విశ్వబ్రాహ్మణులు శింగనమలలో వడ్రంగి పనులు చేస్తున్నారని, వీరికి పనిముట్లు అందించాలన్నారు. యువనేత నారా లోకేష్ స్పందిస్తూ విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలా ఆదుకుంటాం. వడ్రంగి పనులు చేస్తున్న విశ్వబ్రాహ్మణులకు సబ్సిడిలపై పని ముట్లు ఇచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం. వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను కార్పొరేషన్ ద్వారా ఆదుకుంటాం.



నారా లోకేష్‌కు చెక్కెరను ఇస్తున్న ముస్లింలు

**యువ నేతను కలిసిన కురుబ సామాజిక వర్గీయులు :** వెస్ట్ నర్సాపురం గ్రామంలో కురుబ సామాజిక వర్గీయులు యువనేత నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యను విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మందికురుబ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని, వారి ప్రధాన వృత్తి గొర్రెల పెంపకం, కంబళ్లు నేయడం అన్నారు. వారికి కురుబ కార్పొరేషన్ నిధులు కేటాయించాలన్నారు. గొ ర్రెల కొనుగోలుకు సబ్సిడి లోన్లు అందించాలని, పెంపకం దారులకు ప్రమాధ భీమా కల్పించాలి, వంద శాతం సబ్సిడితో గొర్రెల పెంపకానికి షెడ్లను నిర్మించి ఇవ్వాలి, గొర్రెల పెంపకానికి ప్రతి గ్రామంలో 10 ఎకరాల భూమి కేటాయించాలి, యువతను విద్య, వాణిజ్య రంగాల్లో సబ్సిడి రుణాలు ఇచ్చి సహకరించాలి, అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కురుబ సంక్షేమం గురించి పలు పథకాలు అమలు చేశాం, గొర్రెల కొనుగోలుకు 4 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు అందజేశాం, కుర్చీలు కూడా లేని కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి కురుబలను కూడా మోసగించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కురుబలను జనాభాదామాష ప్రకారం అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్న యువతను ప్రోత్సహిస్తాం, గొర్రెల కాపర్లకు చంద్రన్న భీమా పథకాన్ని వర్తింప చేస్తామన్నారు.

**నారాలోకేష్‌ను కలిసిన ప్రైవేట్ డాక్టర్ల అసోషియేషన్ ప్రతినిధులు :** జంబుల దిన్నె క్యాంపు సైట్‌లో ప్రైవేట్ డాక్టర్ల అసోషియేషన్ ప్రతినిధులు యువనేత నారా లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి గతంలో మాదిరిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు కొనసాగించాలి. 20, 30 బెడ్లు ఆసుపత్రులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తింప జేయాలన్నారు. దంత వైద్య శాలలను కూడా ఆరోగ్య శ్రీ పరిధిలోకి చేర్చాలన్నారు. యువనేత స్పందిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం దూది, గాజుగుడ్డ దొరకని పరిస్థితి ఏర్పడింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వైద్య రంగాన్ని బలోపేతం చేస్తాం. మెరుగైన వైద్య సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాం. ఆరోగ్య శ్రీని విస్తరింపజేసి మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం. హెల్త్ యూనివర్సిటీ పేరును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా మారుస్తాం.

**నారా లోకేష్‌కు వినతిపత్రం అందించిన వాల్మీకులు :** వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలని, బోయ వాల్మీకి పిల్లలకు ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందించాలని, జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో అవకాశం కల్పించాలన్నారు. భూమిలేని నిరుపేదబోయ వాల్మీకులకు భూమిని ప్రభుత్వం ద్వారా మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. శింగనమల మండల కేంద్రంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి దేగల కృష్ణమూర్తి భారీ గజమాలతో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, పెనుకొండ టీడీపీ నాయకురాలు సవిత, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల సింగరేణి సమ్మె అట్టర్‌ఫ్లాప్

## సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత కెసిఆర్‌దే

### సిఎంపై నిప్పులు చెరిగిన బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతల సింగరేణి సమ్మె అట్టర్ ఫ్లాప్ అయిందని బిజెపి ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్ వ్యాఖ్యానించారు. సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. కెసిఆర్ పాలనలోనే సింగరేణి విభాగాలన్నింటిని ప్రైవేటీకరించిన మాట వాస్తవం కాదా అన్నారు. తాడిచర్ల బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది నిజం కాదా అన్నారు. 68వేల ఉద్యోగాలను 42 వేలకు కుదించి సింగరేణి ప్రజల పొట్టకొడుతుంది మీరు కాదా అన్నారు. బొగ్గు గనుల వేలంపై పార్లమెంటులో చేసిన చట్టానికి మద్దతుగా ఓటేసింది మీ ఎంపిలే కదా? అన్నారు. ఉద్యోగాల కుదింపు, ప్రైవేటు సంస్థలకు బొగ్గు గనుల అప్పగింతపై ఏనాడైనా కేంద్రాన్ని సంప్రదించారా అంటూ ప్రశ్నించారు.

ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కోశాధికారులు బండారి శాంతికుమార్, డా.ప్రకాశ్‌రెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సింగరేణి విషయంలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ నేతలు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. 2014లో అధికారంలోకి రాగానే కెసిఆర్ మొట్టమొదటి ముంచి సింగరేణి ప్రజలనే ఆరు జిల్లాల్లో విస్తరించిన సింగరేణిని అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. 2006లో ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దత్తాత్రేయ ఒక అధ్యయన కమిటీ వేశారని, తాను చైర్మన్‌గా ఉన్నానన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పర్యటించినప్పుడు భూ నిర్వాసితులు బాధలను, అక్కడి ప్రజల సమస్యలపై వివరిస్తూ నివేదిక ఇచ్చామన్నారు. ఆ నివేదిక ఆ నివేదిక ఆధారంగానే తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడుతూ ఇకపై ఓపెన్ కాస్టులు తవ్వుతానని, వస్తే అడ్డుకుంటా, కుర్చీ వేసుకుని కూర్చుంటానన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత 10 అండర్‌గ్రౌండ్ గనులు ప్రారంభిస్తా, 30వేల మందికి ఉపాధి కల్పిస్తానన్నారు. రూ.27 కోట్ల రూపాయలు సింగరేణిని బకాయిలు ఉందన్నారు.

ఆర్థికంగా సింగరేణి దివాళ తీసి జీతాలు కూడా దక్కించలేని స్థితిలో ఉందన్నారు. రూ.1650కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను విత్ డ్రా చేసి జీతాలకు సర్దుబాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీనికంతటికి సిఎం కెసిఆర్ వైఫల్యం అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడి సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తే ప్రసక్తే లేదని చెప్పి తరువాత కేంద్రంపై విషయం ప్రచారం చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇకనైనా బిఆర్ఎస్ నేతలు బిజెపిపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. తక్షణమే సింగరేణిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, సింగరేణిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందని, చేతనైతే చర్చకు పిలవాలని బిఆర్ఎస్ నేతలను కోరారు.

# ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ తొలివిజయం

## 8 వికెట్ల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శిఖర్‌ధావన్

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయం నమోదుచేసింది. రెండు సార్లు ఓటమి పాలయిన తర్వాత నైతి కస్థైర్యం కోల్పోకుండా జట్టు మొత్తం పట్టుదలతో ఆడి విజయం సాధించింది. తొలిసారి ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ఉప్పల్‌స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్‌కింగ్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. 144 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ 17.1 ఓవర్లలో రెండు వికెట్లుమాత్రమే నష్టపోయి లక్ష్యం ఛేదించింది. రాహుల్‌త్రిపాఠి 48 బంతుల్లో 74 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ 21 బంతుల్లో 37 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు బ్యాటింగ చేసిన పంజాబ్‌కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 143 పరుగులుచేసింది. శిఖర్‌ధావన్ 99 పరుగులతో ఒంటరిపోరు చేసాడు. శిఖర్‌ధావన్ తన కెరీర్‌లో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. ధావన్ కెప్టెన్‌గా 99 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, ఐదు సిక్స్‌లతో అసాధారణ బ్యాటింగ్‌చేసాడు. మొత్తంగా 143 పరుగుల స్కోరుతో ఇన్నింగ్స్ ముగించాడు. హైదరాబాద్ బౌలర్ల దెబ్బకు 15 ఓవర్లలో 88/9గా నిలిచిన పంజాబ్‌టీమ్ చివరికి 143/9తో నిలిచిందంటే అది కేవలం గబ్బర్ చలవేనని చెప్పాలి. చివరి వికెట్‌కు మోహిత్‌రాథీ ఒకే పరుగుతో నాటౌట్‌గా నిలిచాడు. శిఖర్ ధావన్ 30 బంతుల్లోనే 55పరుగులతో అజేయభాగస్వామ్యం సాధించాడు. టాస్‌గెలిచిన హైదరాబాద్ కెప్టెన్ మార్‌క్రమ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ టీమ్ ఆరంభంలోనే ఓపెనర్ ప్రభ సిమ్రాన్ మాత్యూషార్ట్, జితేశ్‌శర్మ వికెట్లను నష్టపోయింది. ఒక ఎండ్‌లో వికెట్లు పడినా శామ్‌కరన్ 22పరుగులుచేసాడు. కరన్ ఔట్ తర్వాత పంజాబ్‌లో తడబాటు మొదలయింది. ఇంపాక్ట్ ప్లేయర్ సికిందర్‌రజా, ఐదు, షారూక్ ఖాన్‌నాలుగు, హర్‌ప్రీత్‌బరార్ ఒకటి పరుగులతో పెవిలియన్‌కువెళ్లారు. వీరిలో రాహుల్‌చాహర్, నాథన్ ఎలిస్‌లు కూడా పరుగుల్లేకుండానే క్రీజును వీడారు. కానీ చివరి ఐదు ఓవర్లలో శిఖర్‌ధావన్ చెలరేగిపోయాడు. హైదరాబాద్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈక్రమంలో ఉమ్రాన్ మాలిక్, నటరాజన్ భువనేశ్వర్‌కుమార్ బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడాడు. ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో మయాంక్ మార్కండే నాలుగు వికెట్లు తీసాడు. మార్కోజాన్సెన్, ఉమ్రాన్ మాలిక్ రెండేసి వికెట్లు, భువీకి ఒక వికెట్ దక్కాయి.



వరుసగా రెండు విజయాలతో పంజాబ్‌కింగ్స్‌కు ఆరెంజ్ ఆర్మీ రూపంలో తొలి ఓటమి ఎదురయింది. సన్‌రైజర్స్‌లో హ్యారీబ్రూక్ 13పరుగులతోమరోసారి నిరాశపరిచాడు. మయాంక్ అగర్వాల్ 21కు మంచి ఆరంభం వచ్చినా భారీస్కోరు దిశగా వెళ్లలేదు. గత మ్యాచ్‌లో జపిట్టు ఆటతో విమర్శలుపాలయిన త్రిపాఠి ఈ మ్యాచ్‌లో రెచ్చిపోయాడు. 154 స్ట్రైకేరేట్‌తో పరుగులుసాధించాడు. ముందు నిదానంగా ఆడిన వీరిద్దరూ తర్వాత క్రమేపీ బ్యాట్లకు పని ఎట్టారు. త్రిపాఠి ఫోర్లతో విరుచుకుపడ్డాడు. కట్ షాట్లతోపాటు స్వీప్‌షాట్లతో బౌండరీలు రాబట్టాడు. కవర్స్‌మీదుగా ఆతడు కొట్టిన కొన్ని ఫోర్లు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాయి. మార్‌క్రమ్ కూడా చూడచక్కని షాట్లతో సన్‌రైజర్స్ విజయంలో తనవంతు పాత్రపోషించాడు. కాగా ఈ మ్యాచ్‌లో ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్ నిలిచాడు.

# హెచ్‌సిఎస్‌సి ఆధ్వర్యంలో హెచ్‌ఎసికె వార్షిక సదస్సు

## తెలంగాణ మంత్రులు కెటిఆర్, మహమూద్‌అలీ సహా పలు రంగాల ప్రముఖులు హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో నడుస్తున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) ఈ నెల 12న తాజ్ డెక్కన్‌లో హైదరాబాద్ వార్షిక సెక్యూరిటీ నాలెడ్జ్ (హెచ్‌ఎసికె) సదస్సు జరగనుంది. రాష్ట్ర ఐటి, మున్సిపల్ పరిపాలన మంత్రి కెటిఆర్, హోంమంత్రి మహమూద్‌అలీతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్న ఈ సదస్సు రోజంతా జరగనుంది. మంత్రి కెటిఆర్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ సదస్సు ముఖ్యఉద్దేశం సైబర్ సెక్యూ రిటీపై ప్రజలతోపాటు ఆయా రంగాల ప్రముఖులకు మరింత అవగాహన కలిగించడమని సిటీ పోలీసు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అన్నిరంగాల వారిని సవాల్ చేస్తుండడంతో వీటిని నివారించడం, సైబర్ నేరాలకు పాల్పడే వారి నుంచి రక్షణ కలిగించడంపై సదస్సులో వక్తలు ప్రసంగిస్తారు. సైబర్ నేరాల నివారణలో అనుభవం గడించిన నిపుణు లతోపాటు విశ్రాంత పోలీసు, ఐటి రంగాలకు చెందిన నిపుణులు ఈ సదస్సు లో తమ అనుభవాలను వెల్లడించ డంతోపాటు సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సూచనలు సలహాలు ఇస్తారు. ఇదే సమయంలో ఈ సదస్సులో పలు అంశాలపై కూలంకశంగా వక్తలు ప్రసంగిస్తారు. జంట నగరాల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల విషయంలో ప్రజల్లో అవగాహన కలిగించ డంలో హెచ్‌సిఎస్‌సి తనవంతుగా కృషి చేస్తుండడం తెలిసిందే. ఇప్పుడు కొత్తగా సైబర్ నేరాల నివారణకు హెచ్‌ఎసికె వార్షిక సదస్సును వినూత్నంగా నిర్వహించనుంది.

# త్వరగా కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇవ్వాలి

## ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద అధ్యాపకుల నిరసనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరిస్తూ త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాం కన కేంద్రాల దగ్గర గత మూడు రోజులుగా మౌనఆవేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటంతో కాంట్రాక్ట్ లెక్చరర్లు మూల్యాంకన కేంద్రాల దగ్గర మౌన ఆవేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎంఏఎం జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రం దగ్గర మౌన ఆవేదన కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్ట్ లెక్చరర్లు అనంతరం ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వరరావుకు వినపతిపత్రం సమర్పించినట్టు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్య దర్శి శైలజారెడ్డి తెలిపారు. ఏప్రిల్ నుంచి కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ అమలు జరుగుతుందని మంత్రులు సైతం చెప్పారని కాబట్టి ఏప్రిల్ ప్రారంభమై ఇప్పటికే 10 రోజులు కావస్తుందని.. ఇప్పటి వరకు కూడా క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కలగజే సుకుని రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులను త్వరంగా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# హోమియో వైద్యరంగ అభివృద్ధికి పరిశోధనలు జరగాలి

## తెలంగాణ గవర్నర్ తమిళిసైసౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** హోమియో వైద్యరంగ అభివృద్ధి, ప్రాచుర్యం కోసం మరింత పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌందరాజన్ పేర్కొన్నారు. తార్నాకలోని ఐఐసీటీ ఆడిటోరియంలో ఆదివారం హోమియోపతి విజ్ఞాన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై గవర్నర్ సౌందరాజన్ మాట్లాడుతూ వివిధ వైద్య పద్దతుల్లో మేలైన అంశాలతో కూడిన సమీకృత వైద్య విధానమే రోగాల నివారణ చికిత్సలో అత్యంత కీలకమన్నారు. ఏ ఒక్క వైద్య విధానం కూడా మరో వైద్య విధానానికి తక్కువ కాదని అన్నింటిలోనూ మంచిని తీసుకొని చికిత్స అందించడమే ముఖ్యమన్నారు.




జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఐఐసీటీ మాజీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్

ప్రధాన మంత్రి నరేంద్రమోది నేతృత్వంలో ఆయుష్ విభాగానికి అత్యంత ప్రాధాన్యత దక్కుతుందన్నారు. ఆయుష్ విధానాలకు ఇది ఒక స్వర్ణయుగమని ఆమె పేర్కొన్నారు. హోమియో విజ్ఞాన సమ్మేళనం జాతీయ స్థాయిలో నిర్వహించడానికి హైదార బాద్‌ను వేదికగా ఎన్ను కోవడాన్ని ఆమె అభినందించారు.

ఈ సందర్భంగా హోమిమోపతి రంగంలో విశేషంగా కృషి చేసిన పలువురి ప్రముఖులను గవర్నర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఐసీటీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డా. ఎస్. చంద్రశేఖర్, గ్లోబల్ హోమియో ఫౌండేషన్ ప్రతినిధులు, విజ్ఞాన భారతి ప్రతినిధులులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు పిల్లల్లో 70 శాతం మందికి రక్తహీనత

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న ఐదేళ్ల లోపు పిల్లల్లో ఎక్కువ మందికి రక్తహీనత ఉన్నట్లు వెల్లడైంది. 70 శాతం మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ మేరకు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం గతంలో రక్తహీనత 60.7 శాతం ఉండగా, అది 70 శాతానికి పెరిగింది. అలాగే తెలంగాణలోని మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, 15 నుండి 49 ఏళ్ల లోపు మహిళల్లో 57.6 శాతం ఉందని, అదే 15 నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతుల్లో 64.7 శాతం, గర్భిణీ మహిళల్లో 53,2 శాతం ఉన్నట్లు తేలింది.

కాగా రక్తహీనతతో బాధపడుతున్న రాష్ట్రాల్లో గుజరాత్‌లో 79.7 శాతం, పంజాబ్‌లో 71 శాతం, రాజస్థాన్‌లో 71 శాతం నమోదైంది.

# తెలంగాణలో కొత్తగా 19 పాజిటివ్ కేసులు నమోదు

## 8,42,704కి చేరిన కొవిడ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 19పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,704పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3511 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,86,74,087మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,428 మంది కోలుకోగా (99.49 శాతం) ఆదివారం 17 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 165కు చేరింది. ఆదివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 6 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# తెలంగాణలో ఎస్ఐ పరీక్షలు ప్రశాంతం.. 95.47 శాతం హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీలో భాగంగా ఎస్ఐ తత్సమాన పోస్టులతో పాటు ఏఎస్ఐ పోస్టులకు శని, ఆదివారాల్లో రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లోని ఎంపిక చేసిన కేంద్రాలలో జరిగిన తుది రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలో మొదటి రోజున 95.50, రెండవ రోజున 95.47 మంది అభ్యర్థులు హాజరైనట్లు పోలీసు నియామక మండలి ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్‌లోని 42 కేంద్రాలలో మొదటి రోజు 34,400 అభ్యర్థులకుగానూ 32.945 మంది హాజరుకాగా రెండవ రోజు 33,386 మంది అభ్యర్థులకుగానూ 31,966 మంది హాజ రయ్యారు. కాగా కరీంనగర్‌లోని 18 కేంద్రాలలో మొదటి రోజు 13,555 అభ్యర్థులకుగానూ 12833 మంది హాజరుకాగా రెండవ రోజు 13,310 మంది అభ్యర్థుల కుగానూ 12,597 మంది హాజరయ్యారు. వరంగల్‌లోని 21 కేంద్రాలలో మొదటి రోజు 14,387 మంది అభ్యర్థులకుగానూ 13,786 మంది హాజరుకాగా రెండవ రోజు 14,076 మంది అభ్యర్థులకుగానూ 13,456 మంది హాజరయ్యారు. మొత్తం మీద మొదటి రోజున ఈ పరీక్షలకు అన్ని కేంద్రాలలో 62,342 మంది అభ్యర్థు లకుగానూ 59,534 మంది హాజరుకాగా రెండవ రోజు 60, 772 మంది అభ్యర్థులకుగానూ 58019 మంది హాజరయ్యారు. కాగా ఈ పరీక్షలకు సంబంధించిన కీ నిర్ణీత గడువులోగానే విడుదల చేస్తామని నియామన మండలి తెలిపింది.

# పిఎఫ్‌ఆర్‌డిఎ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలి

**పాత పెన్షన్ విధానాన్నే అమలు పరచాలి**

**వెంటనే పే రివిజన్ కమిషన్‌ను నియమించాలి**

**టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం**

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన నూతన పెన్షన్ విధానానికి కారణమైన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి వంచించే ప్రయత్నంలో భాగంగా కంటితుడుపు చర్యగా కమిటీ వేసే ప్రయత్నాన్ని రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఆదివారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగిందని, సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా.. రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ తేది ఆసన్నమవుతున్నందున పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. జూలై 2023 నుంచే కొత్త పిఆర్‌సి అమలుకావల్సి ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులు గత పీఆర్‌సీలాగా నష్టపోతామని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో తక్షణమే పీఆర్‌సీని ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళనను నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పదోన్నతులు, బదలీలకు సంబంధించి కోర్టులో ఉన్న స్టేను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. పదోన్నతులు, బదలీలు వేసవి సెలవుల్లోనే జరపాలని, అన్ని గురుకుల సొసైటీలను ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తెచ్చి ఒకే టైంటేబుల్ అమలుచేయాలని పారిటీ స్కేల్ అమలు చేయా లన్నారు. అలాగే గురుకుల ఉపాధ్యాయులకు 70 నిష్పత్తి 30 ప్రకారం దామాషా పద్ధతిలో పదోన్నతులు, బదలీలను జీవో నంబర్ 317ను అమలు చేపట్టాలని కోరారు.

# పాల ధర పెంచే ఆలోచన లేదు

## అమూల్ సంస్థ

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పాల ధరను ప్రస్తుతం పెంచే ఆలోచన ఏదీ లేదని అమూల్ సంస్థ స్పష్టం చేసింది. ఈ మేరకు అమూల్ బ్రాండ్‌ను మార్కెటింగ్ చేస్తున్న గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఒక ప్రకటనలో ఇన్‌పుట్ ఖర్చులు 15 శాతం పెరిగాయని, అందువల్లే గత ఏడాది కొంత వరకూ రిటైల్ ధరలు పెంచినట్లు కంపెనీ ఎండీ జయేన్ మెహతా వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో పాల సేకరణ పెరిగిందని, ప్రస్తుత ఏప్రిల్ నెలలో మరింత సేకరిస్తామన్నారు. రైతులకు మంచి ధరను అందిస్తున్నామని, అందుల్లే పాల సేకరణ మెరుగుపడుతోందని చెప్పారు. రానున్న నెలల్లో దక్షిణాదిన పాల సేకరణ ఇంకా పెరుగుతుంద పేర్కొన్నారు. కాగా తమ ఉత్పత్తుల్లో ఎక్కువగా ఐస్‌క్రీమ్ అమ్మకాలు 41 శాతం పెరిగిందన్నారు. వెన్న, నెయ్యి, ఐస్‌క్రీమ్, ఫ్లేవర్డ్ పాలు, పనీర్, ఫ్రెష్ క్రీమ్ విభాగాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని వివరించారు. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అమూల్ ఆదాయం 20 శాతం పెరిగి 66 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

ఆట



# గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కతా
# సూపర్ విక్టరీ

## ఐదు వికెట్ల తేడాతో టైటాన్స్ ఓటమి
## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రింకూసింగ్

**అహ్మదాబాద్:** ఇండియన్‌ప్రీమియర్ లీగ్ 2023లో పెనుసంచలనాలు నమోదవుతున్నాయి. ఎవరూ ఊహించని ఫలితాలు వస్తున్నాయి. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ విజయం సాధించాలంటే చివరి ఓవర్‌లో 29 పరుగులుకావాలి. ఈ క్రమంలో రింకూసింగ్ సంచలన తీరుతో చెలరేగాడు. యశ్‌దయాల్‌వేసిన చివరి ఓవర్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. తొలి బంతికి ఉమేష్‌యాదవ్ సింగిల్ తీసి రింకూ సింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. తర్వాత ఐదు బంతులను వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. అంతేకాకుండా ఓడిపోయే మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయాన్ని అందుకుంది. అప్పటివరకూ విజయంపై ధీమాతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఒక్కసారిగా బిక్కమొహం వేసింది. రింకూసింగ్ 21 బంతుల్లో 48 పరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. కెకెఆర్‌కు సూపర్ విక్టరీని అందించాడు. 205 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ జట్టుకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న గుర్బాజ్ 15, తొలిమ్యాచ్ ఆడుతున్న జగదీశన్ ఆరు పరుగులతో వెంట వెంటనే ఔట్ అయ్యారు. ఈ దవలో ఇంపాక్ట్‌ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లో 83 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు ఐదు సిక్స్‌లతో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ నితీష్‌రాణా 29 బంతుల్లో 45పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతోకలిపి మూడో వికెట్‌కు 100 పరుగులుజోడించాడు. అక్కడినుంచి కెకెఆర్ వరుస వికెట్లు నష్టపోయింది. రస్సెల్ ఒకే ఒక్కపరుగుతో మరోసారి నిరాశపరిచాడు. 17వ ఓవర్‌వేయడానికి వచ్చిన రషీద్‌ఖాన్ ఐపిఎల్ 2023లో తొలి హ్యాట్రిక్‌నమోదుచేసాడు. వరుసబంతుల్లో రస్సెల్, సునీల్‌నరైన్, శార్దూల్ ఠాకూర్‌లను పరుగులులేకుండానే పెవిలియన్‌కుపంపించాడు. దాంతో కెకెఆర్ ఆశలు ఆవిరయ్యాయి. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్లమోత మోగించి ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు ఐదు సిక్సర్లతో రెచ్చిపోయి ఆడాడు. మరో బ్యాటర్ సాయిసుదర్శన్ కూడా తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. మరోసారి అర్ధసెంచరీతోమెరిసాడు. 38 బంతుల్లో 53 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెకెఆర్‌బౌలర్ సునీల్‌నరైన్ మూడు వికెట్లతో రాణించాడు. అనారోగ్యంతో ఉన్న హార్ధిక్ పాండ్యాకు గుజరాత్ టైటాన్స్ రెస్ట్ ఇచ్చింది. తాత్కాలిక కెప్టెన్‌గా టాస్‌కు రషీద్‌ఖాన్ వచ్చాడు. ముందుజాగ్రత్తగానే పాండ్యాకు రెస్ట్ ఇచ్చినట్లు తర్వాత మ్యాచ్‌కు హార్ధిక్ తిరిగిజట్టుతోకలుస్తాడని రసీద్‌ఖాన్ స్పష్టంచేసాడు.

## రింకూసింగ్ విధ్వంసంతో కెకెఆర్‌కు రికార్డ్

**అహ్మదాబాద్:** టి20 మ్యాచ్‌లో ఉండే మజా ఎలా ఉంటుందో కెకెఆర్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రుచిచూపించింది. ఊహకందని మలుపులతో ఎవరి ఊహకందని విధంగా సాగిన మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయం నమోదుచేసింది. అసాధ్యాన్ని సుసాధ్యంచేసి రియల్ హీరోగా నిలిచాడు రింకూసింగ్. ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి ఐపిఎల్ చరిత్రలో కెకెఆర్‌కు మరిచిపోలేని విజయం తెచ్చాడు. 18 ఓవర్లు ముగిసేసరికి కెకెఆర్‌స్కోరు ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులుగా ఉంది. కెకెఆర్



గెలవాలంటే 12 బంతుల్లో 43పరుగులు కావాలి. జోషువా లిటిల్‌వేసిన 19వ ఓవర్‌లో ఒక సిక్స్, ఫోర్‌సాయంతో 12 పరుగులు వచ్చాయి. దీనితో కెకెఆర్‌కు చివరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం అయ్యాయి. యష్‌దయాల్‌వేసిన చివరి ఓవర్ తొలి బంతిని ఉమేస్‌యాదవ్ సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. అక్కడినుంచే రింకూ విధ్వంసం చేసాడు. ఎదుర్కొన్న రెండు బంతులు సిక్సర్లుగా మలిచాడు. అయినా కెకెఆర్‌కు గెలుపు కష్టమే. కానీ చివరి మూడు బంతులను కూడా ఐదు సిక్సర్లుగా మలిచి కెకెఆర్‌కు చరిత్రలో గుర్తుండే విజయం అందించాడు. ఈ క్రమంలో రింకూ సింగ్ 21 బంతుల్లోనే 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయితే 17వ ఓవర్‌లో రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌నమోదుచేసి గుజరాత్‌వైపు మ్యాచ్‌ను టర్న్‌చేసాడు. యశ్‌దయాల్ చివరి ఓవర్‌లో చెత్తగాబౌలింగ్‌చేసి ఓటమికి కారణం అయ్యాడు. అంతకుముందు ఇంపాక్ట్ ప్లేయర్గఆ వచ్చిన వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లోనే 83 పరుగులుచేసి కెకెఆర్ విజయానికి బాటలువేసాడు.



స్టేడియంలో బాక్సర్ నిఖత్ తదితరులు



ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న అభిమానులు

# ఇలా ఐతే ఐపిఎల్‌లో ఆడొద్దు!

## వార్నర్‌కు సెహ్వాగ్ వార్నింగ్



**ముంబయి:** ఐపిఎల్‌లో సన్‌రైజర్స్‌ను ఛాంపియన్లుగా నిలిపిన ఆసీస్ టాప్ బ్యాటర్ డేవిడ్ వార్నర్‌ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కి ఇప్పటివరకూ ఒక్క విజయం కూడా సాధించలేకపోయాడు. రెగ్యులర్ సారథి రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానిక ఇగురై ఈసీజన్‌కు దూరం కావడంతో వర్నార్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. బ్యాటింగ్‌లోనూ మునుపటి దూకుడు కనిపించడంలేదనే విమర్శలువచ్చాయి. తాజాగా రాజస్థాన్‌చేతిలోను 57 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి చవిచూసింది. వార్నర్‌రాజస్థాన్‌మీద 55 బంతు ల్లో 65 పరుగులుచేసాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్ ఆటతీరు నాయకత్వంపై టీమిండియా మాజీ వీరేంద్రసెహ్వాగ్ తీవ్ర విమర్శలుచేసాడు. వేగంగాపరుగులు చేయకపోతే మాత్రం ఐపిఎల్‌లో ఆడొద్దని సూచించాడు. డేవిడ్ వార్నర్‌కు చెప్పాల్సిన సమయం ఇదేనని భావిస్తున్నట్లు చెప్పిన సెహ్వాగ్ మరింతగా హెచ్చరిస్తూ ఉత్తమ ఆటతీరు చూపించాలని, 25 బంతుల్లో 50 పరుగులుచేయాలేకానీ మరి నిదానంగా ఆడకూడదన్నాడు. యువబ్యాటర్ యశస్విజైస్వాల్‌ను చూసి నేర్చుకోమని సలహా ఇచ్చాడు. కేవలం పాతికబంతుల్లోనే అర్ధసెంచరీచేసాడు. అలా ఆడలేకపోతే వార్నర్ నువ్వు ఇక్కడికి రావొద్దని,ఐపిఎల్‌లో ఆడొద్దని చెపుతానన్నాడు. డేవిడ్ వార్నర్ 55 బొంతుల్లో 65 పరుగులుచేసేకన్నా 30ల్లోనే ఔట్ అయితే జట్టుకు మేలు కలుగుతుందని అన్నాడు. వెనుక ఉన్న రోవ్‌మన్ పావెల్, ఇషాన్‌పోరెల్‌లు కొంతముందొచ్చి ఆడే ఛాన్స్ ఉంటుందని, అపుడు పలితాలు మారే ఛాన్స్‌కూడా ఉంటుందని అన్నాడు. భారీ హిట్టింగ్‌చేయల బ్యాటర్లకు తగినన్ని బంతులు వదిలేస్తే జట్టును గెలిపిస్తారని అన్నారు. అనుభవం ఉండి కూడా డేవిడ్ వార్నర్ నిదానంగా ఆడటాన్ని భారత మాజీ ఆటగాడు రోహన్ గవాస్కర్ కూడా అభ్యంతరం తెలిపాడు. ఆరువేలకుపైగా పరుగులుచేసిన సీనియరేనా ఇలా ఆడుతున్నాడని అనిపించేలా ఉందని తీవ్రస్వరంతో హెచ్చరించాడు.

## ధోనీ పాదాలను తాకిన వాంఖడే ఉద్యోగి!

**ముంబయి:** ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో అరుదైన సంఘటనలు చాలా జరిగాయి. ధోనీని చూడగానే ఆనాడు ప్రముఖ బాలివుడ్ సింగర్ ఆరిజిత్‌సింగ్ ఆతని పాదాలు తాకాడు. ధోనీ ఆతడిని లేపి కౌగలించుకున్నాడు. ఇందుకు సంబంధించిన విడియో,ఫోటోలు వైరల్ అయ్యాయి. ధోనీ ఆడుతున్నరోజుల్లో కూడా చాలా మంది ఫ్యాన్స్ మైదానంలోకి దూసుకొచ్చిమరీ ధోనీ పాదాలు తాకిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఐపిఎల్ 16వ సీజన్ ఆటగాడిగా ధోనీకి చివరి ఐపిఎల్ అని వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాదినుంచి ఐపిఎల్ ఆడటంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నై ఏజట్టుతో మ్యాచ్ ఆడుతున్నా ఫ్యాన్స్ ధోనీ ఆటచూసేందుకు ఇష్టపడతారు. ఆతడు మైదానంలోకిరావాలని డిమాండ్‌చేస్తారు. తాజాగా వాంఖడేలో కూడా అదేజరిగింది. దోనీ మ్యాచ్‌లో ఉన్నపుడే వాంఖడే స్టేడియంలోకి వచ్చి గ్రౌండ్ సిబ్బంది ఒకరు ఆయన కాళ్లపై పడ్డాడు. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పవద్దని, మళ్లీమళ్లీ స్టేడియంలోకిరావాలని పదేపదే కోరాడు. వియ్‌వాంట్ ధోనీ అంటూ గ్రౌండ్ సిబ్బందికూడా ఫ్యాన్స్‌తోకలిసి నినాదాలుచేసారు. దీనితో ఆతని అభిమానానికి ఫిదా అయిన ధోనీ ఆతడిని ఆలింగనంచేసుకున్నాడు.



## సిఎస్కే జట్టుకు గాయాల షాకులు!

**చెన్నై:** నాలుగుసార్లు ఐపిఎల్ ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసీజన్‌లో గాయాల బెడద వెంటాడుతోంది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా హ్యాంస్ట్రింగ్ ఇంజూరీ తిరగబెట్టడంతోరూ.14 కోట్లతో కొనుగోలుచేసిన ఆటగాడు దీపక్ చాహర్ లీగ్‌లో తర్వాత మ్యాచ్‌ల్లో కొనసాగడం అనుమానంగా మారుతోంది. తాజాగా మరో ఆటగాడు రూ.16.25 కోట్ల ప్లేయర్ బెన్‌స్టోక్స్ బొటనవేలి గాయంకారణంగా వారంరోజులు లీగ్‌కు దూరంగా ఉంటాడని తెలుస్తోంది. సిఎస్కే మేనేజ్‌మెంట్ చాహర్ నాలుగైదు మ్యాచ్‌లకే దూరంగాఉంటాడని చెపుతున్నప్పటికీ ఆతని గాయం తీవ్రత అధికంగా ఉందని సమాచారం. చాహర్ ఇదే గాయం కారణంగా గతసీజన్‌మొత్తానికి దూరమైన నేపథ్యంలో ఈసీజన్‌పరిస్థితి ఏమోనని సిఎస్కె యాజమాన్యం ఆందోళన చెందుతోంది. చాహర్ గురించే తలలుపట్టుకుంటున్న సిఎస్కేకు బెన్‌స్టోక్స్ మరో స్ట్రోక్ ఇచ్చాడు. అంతేకాకుండా కోట్లుపోసి కొనుగోలుచేసి నమరో ఆటగాడు మొయిన్ ఆలీకూడా ఆనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆతడుతదుపరి మ్యాచ్‌లకు దూరమైతే సిఎస్కె విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ టెన్షన్స్‌మధ్య ముంబైతో మ్యాచ్‌లో రహానె రాణించడం ఒక్కటే సిస్కేకు ఊరటనిచ్చింది.

# రూ.1.25 లక్షల కోట్లకు దమానీ టర్నోవర్!

**ముంబై, ఏప్రిల్ 9:** రాధాకిషన్ దమానీ అంటే దేశీయ స్టాక్ మార్కెట్లలో తెలియని వారు ఉండరు. ఎందుకంటే ఆయన దివంగత బిగ్‌బుల్ గురువు. విజయవంతమైన స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్. పైగా ప్రస్తుతం ఆయన స్థాపించిన



డీమార్ట్ సూపర్ మార్కెట్లు దేశంలో విపరీతంగా పాపులర్ అయ్యాయి. వీటిని ఆయన అవెన్యూ సూపర్ మార్కెట్ పేరుతో నిర్వహిస్తున్నారు. తాజాగా ఇండియాకు చెందిన ఫోర్బ్స్ జాబితాలో సంపన్నుడిగా 8వ స్థానంలో నిలిచారు. అతను ఒక గది ఇంటి నుంచి, గ్రాడ్యుయేషన్‌ను సగంలోనే నిలిపేసిన స్థాయి నుంచి రోజు కోట్లు సంపాదించే స్థాయికి ఆయన చేరుకున్నారు. దీనికి కారణం ఆయన సొంత పెట్టుబడి సంస్థ బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా సంపాదిస్తున్న లాభం. ఆయన మొత్తంఆస్తులవిలువ రూ.1.25 లక్షల కోట్లుగా ఉంది. ముంబై విశ్వవిద్యాలయం నుంచి తన బికామ్ చదువు మధ్యలోనే ముగించి, తండ్రికి వ్యాపారంలో సాయం చేయడం ప్రారంభించారు. తండ్రి మరణం తర్వాత స్టాక్‌బ్రోకర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఇన్వెస్టర్‌గా మారారు. ట్రేడింగ్‌లో గొప్ప లాభాలను సంపాదించారు. 1990 చివర్లో మార్కెట్ నుంచి రిటైల్ రంగానికి మారారు. మొదట నవీ ముంబైలోని అప్నా బజార్ ఫ్రాంచైజీని తీసుకోవడం ద్వారా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలోనే విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు. దమానీ సెంచరీ సిల్క్స్, ఇండియన్ సిమెంట్, విఎస్‌టి ఇండస్ట్రీస్, టివి టుడే నెట్‌వర్క్, బ్లూడార్ట్, సుందరం ఫైనాన్స్ 3ఎం ఇండియా వంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టారు. ఇప్పటికీ ఆయన పోర్ట్‌ఫోలియోను చాలా మంది ఇన్వెస్టర్లు గమనిస్తూ అనుకరిస్తూనే ఉంటారు. తొలి డీమార్ట్ స్టోర్ 15 మే 2002న ముంబైలోని పోవైలో ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమైన ఆయన ప్రయాణం ఇప్పుడు ఈ సూపర్ మార్కెట్స్ దేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లకు విస్తరించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 306 స్టోర్లను డీమార్ట్ కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరం రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని నమోదు చేసిన మొత్తంగా రూ.589 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

## ఆర్‌బిఐ నిర్ణయంతో కొన్ని స్టాక్స్‌కు లాభాలే

**ముంబై, ఏప్రిల్ 9:** మే 2022 నుంచి ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ద్రవ్య పరపతి విధానంలో రెపోరేటును పెంచుతూనే వచ్చింది. ఈ క్రమంలో వడ్డీరేట్లను 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ విధానాన్ని ఇప్పటివరకు ఆర్‌బిఐ అవలంబిస్తూ వచ్చింది. అయితే కొత్త ఆర్థిక సంవత్సరంలో జరిగిన తొలి సమావేశంలో మాత్రం రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. వడ్డీరేట్లను మరింతగా పెంచితే ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ సరఫరా ఇబ్బందులు ఏర్పడతాయని అవి పరోక్షంగా డిమాండ్, ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన వేళ శక్తికాంతదాస్ కూడా అందుకు అనుగుణంగా చర్యలుతీసుకున్నారు. ఈ క్రమంలో కొందరు స్వల్పంగా రేట్ల పెంపు చేయడం జరగవచ్చని భావించారు. వడ్డీరేట్ల పెంపుపై రిజర్వ్ బ్యాంకు తాజాగా తీసుకున్న బ్రేక్ కొన్ని కంపెనీలకు మాత్రం భారీగా కలిసొచ్చే అంశంగా ఉంది. ద్రవ్యోల్బణం క్రమంగా చల్లబడుతుందని సెంట్రల్ బ్యాంకు గట్టి సంకేతాలను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇది కొన్ని రంగాలకు సానుకూలంగా మారనుంది. ఆర్‌బిఐ రేట్లను పెంచకూడదని తీసుకున్న నిర్ణయం, ప్రధానంగా పెద్ద డెట్ కంపెనీలు, గ్రోత్ స్టాక్స్, స్మాల్ అండ్ మిడ్ క్యాప్ స్పేస్ కంపెనీలు మధ్యస్థ కాలంలో కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్‌ఎస్టేట్ వంటి రంగాలకు కొంత ఉపశమనం లభించనుంది. ఈ కారణంగా మార్కెట్లోని కొన్ని కంపెనీల షేర్లు స్వల్ప కాలంలో తమ ఇన్వెస్టర్లకు దాదాపు 15 శాతం లాభాన్ని అందించనున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, పిఎఫ్‌సి, ఆదిత్య బిర్లా కేపిటల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ కంపెనీల షేర్లు లాభాలను అందిస్తాయని బ్రోకరేజ్ సంస్థలు అభిప్రాయ పడుతున్నాయి.



## రెడ్‌క్రాస్‌లో 1500 మందిపై వేటు!

**ముంబై, ఏప్రిల్ 9:** ఆర్థిక మాంద్యం వస్తుందన్న అంచనాతో చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కొంత మందిని తొలగించాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాల్లో కూడా తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అత్యవసర పరిస్థితుల్లో సాయం చేసే రెడ్‌క్రాస్ సంస్థ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరం నాటికి మొత్తం 1500 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. నిధుల కొరత కారణంగా సంస్థ ఈ చర్య తీసుకున్నట్లు తెలిసింది. గత కొద్ది కాలంగా రెడ్‌క్రాస్ లేఆఫ్స్ నిధులు కొరత ఎదుర్కొంటుంది. అందుకే ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇనిస్టిట్యూట్ తన ఖర్చులో కోట్లను తగ్గించుకోవడానికి వచ్చే యేడాది నాటికి 1500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 30న జరిగిన బోర్డు సమావేశంలోనే ఈ రిట్రెంచ్‌మెంట్ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు రెడ్‌క్రాస్ వివరించింది. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా 20 ప్రదేశాలలో నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ అన్ని నిర్ణయాల ద్వారా రెడ్‌క్రాస్ తన నిధులను ఆదా చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ మాంద్యం కారణంగా రెడ్‌క్రాస్ వంటి సంస్థలకు ఈ సారి తక్కువ నిధులు అందుతున్నాయి. అందుకే ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటున్నారు. రెడ్‌క్రాస్ సంస్థ యుద్ధం లేదా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మానవతా సహాయం అందించే అంతర్జాతీయ సంస్థగా గుర్తింపు పొందింది.




## వేతనాల్లో కోతకు మెక్ డొనాల్డ్స్ సిద్ధం!

**చికాగో, ఏప్రిల్ 9:** ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ కంపెనీ మెక్ డొనాల్డ్స్ ఇటీవల ఉద్యోగుల తొలగింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందే. అయితే ఇప్పుడు అదనంగా కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల వేతనాలను తగ్గించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. ఉద్యోగాల కోతలతో పాటు, జీతాల తగ్గింపు ద్వారా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవచ్చని కంపెనీ భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే అమెరికాలోని అన్ని కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేసింది. ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తారో కంపెనీ ప్రకటించనప్పటికీ, నివేదికల ప్రకారం ఈ తొలగింపుల సంఖ్య వందల్లో ఉంటుందని తెలుస్తోంది. కార్పొరేట్, ఇతర కార్యాలయాలు అలాగే కంపెనీ యాజమాన్యంలో నిర్వహించబడే రెస్టారెంట్లలో 1,50,000 మంది ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. చికాగో ప్రధాన కార్యాలయంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఫీల్డ్ ఆఫీసులలో, మార్కెటింగ్ సహా అన్ని విభాగాలలో ఉద్యోగుల తొలగింపులు ఉండనున్నట్లు సమాచారం.




# వాణిజ్యం

## టెక్ స్టార్టప్‌లకు తగ్గిన నిధులు

**ముంబై, ఏప్రిల్ 9:** భారత టెక్ స్టార్టప్ కంపెనీలు నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నియంత్రణ మార్పులు, నిధుల లభ్యత తగ్గడం, పెరుగుతున్న వడ్డీరేట్లు, పశ్చిమ దేశాల్లో నెలకొన్న మాంద్యం, సరఫరా ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు భారత వ్యాపారాలలో పెట్టుబడులకు దూరంగా ఉన్నారు. మార్కెట్ పరిశోధనా సంస్థ ట్రాక్షన్ తాజా గణాంకాల ప్రకారం, 2023 మొదటి త్రైమాసికంలో టెక్ విభాగంలో మొత్తం రూ.23 వేల కోట్ల విలువైన నిధులు వచ్చి చేరాయి. ఇది 2022 నాటితో పోలిస్తే 75శాతానికిపైగా క్షీణించాయి. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల మధ్య ఖర్చు నియంత్రణ కలిగిన బలమైన వ్యాపారవ్యూహం, లాభదాయకతపై దృష్టిసారించిన కంపెనీలకు మాత్రమే నిధులు వచ్చే వీలుందని ప్రముఖ వెంచర్ కేపిటల్ సంస్థ 35 నార్త్ వెంచర్స్ వ్యవస్థాపకుడు మిలన్ శర్మ తెలిపారు. కంపెనీలు వ్యయాన్ని నియంత్రిస్తూ, సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించే విధంగా వినియోగదారు సంతృప్త వాతావరణాన్ని కలిగి ఉండాలని కూడా పేర్కొన్నారు.




## రికార్డుస్థాయికి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**బెంగళూరు, ఏప్రిల్ 9:** మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో రూ.85 వేల కోట్లకుపైగా విలువైన స్మార్ట్ ఫోన్‌లను ఎగుమతి చేసినట్లు పరిశ్రమ గణాంకాలు శనివారం వెల్లడించాయి. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) నివేదిక ప్రకారం, స్థానికంగా తయారీకి లభిస్తున్న ప్రోత్సాహం, ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ల ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులను అధిగమించినట్లు ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్స రంతో పోలిస్తే భారత దేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. ప్రధానంగా భారత్ నుంచి మొబైల్ ఫోన్‌లు ఎగుమతి అవుతున్న దేశాల్లో యుఎఇ, ఎస్, నెదర్లాండ్స్, యుకె, ఇటలీ మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో 97శాతానికిపైగా స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే ఉన్నాయి. ఇప్పుడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ యేడాది దేశీయ మొబైల్‌ఫోన్ ఎగుమతులు రూ.లక్ష కోట్లు దాటుతుందని 2023 సంవత్సరం ఒక మైలురాయిగా ఉంటుందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.



## ఆతిథ్య రంగంలో పెరుగుతున్న కొలువులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** గత కొన్ని నెలలుగా వివిధ రంగాల్లో తొలగింపుల కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో దేశీయ ఆతిథ్య రంగం వేలాది మందిని నియమించుకుంటోంది. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోవడం, వ్యాపార కార్యకలాపాలు మెరుగుపడిన నేపథ్యంలో సంస్థలు కొత్త వారిని తీసుకుంటున్నాయి. ఇటీవల కొత్తహోటళ్ల ప్రారంభం ద్వారా కొవిడ్ సమయంలో తొలగించిన వారి స్థానాలను తిరిగి భర్తీ చేస్తున్నాయి. కొత్త నియామకాల్లో అత్యధికంగా మహిళా ఉద్యోగులను తీసుకుంటున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. ప్రముఖ లెమన్ ట్రీ హోటల్స్ హెచ్‌ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ యేడాది తాము కొత్తగా 2వేల మందిని నియమించనున్నట్లు చెప్పారు. అలాగే 2024 నాటికి మొత్తం ఉద్యోగుల్లో 15శాతం, 2026 సమయానికి 30శాతం మహిళలే ఉండేలా ప్రణాళిక కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. విస్తరణలో భాగంగా 800-900 మంది కొత్త ఉద్యోగులను తీసుకుంటామని లీలా ప్యాలెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14